TELUGU VOLUME TWENTY SIX

# The Voice of Truth

# సత్యవాణి

# International

దేవుడెట్లుంటారు?
పేజి.14
ఒక గ్రద్ద వలె
పేజి.24
యేసుకి ఆరు మైళ్ళ దూరములో
పేజి.28
నీరు ప్రాముఖ్యము
పేజి.44
క్రీస్తు విభజింపబడి యున్నాడా?
పేజి.55
వారు నిర్లక్ష్యము చేసిరి
పేజి.75

వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్
పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

ఒక్క మాట :

“యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను”


## STAFF :

***Editor*** : Byron Nichols
***Associate Editors*** : Jerry Bates, Louis Rushmore
***Layout Editors*** : Betty Burton Choate, Bonnie Rushmore
***Typesetting*** : Akash Printers
***Computer Consultant*** : Joshua Gootam
***Promotion*** : Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
***Associate Editors for Foreign Editions*** :
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation, U.S.A.

వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader'srequests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
Woodson
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam


**THE CHURCHES OF CHRIST SALUTE YOU (Romans 16:16).**

# VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 26

## విషయ సూచిక


దేవుని గ్రంథము:

బైబిలు 10

దేవుని వాక్యము 11

దేవుడు - దైవ లక్షణములు

నిన్ను నీవే యోగ్యునిగా కనబరుచుకొనుటకు చదువుము 13

దేవుడు ఎట్లుంటారు? 14

అమిత జ్ఞాని యైన దేవుడు 17

యేసు దేవుడై యున్నారు 20

పరలోకమందున్న మా తండ్రి 22

ఒక గ్రద్ద వలె 24

యేసు క్రీస్తు

యేసు నామము 26

యేసుకు ఆరుమైళ్ల దూరములో 28

యేసు క్రీస్తు యొక్క పరిచర్య 31

యేసు ప్రభువు చేయని అద్భుతములు 33

యేసు యొక్క బలియాగము 35

రక్షణ


సంగ్రహముగా రక్షణ 37

రోమా పత్రికలో సువార్త 40

సువార్తకు లోబడుటయనగా 43

నీరు ప్రాముఖ్యము 44

| | |
|---|---|
| క్రైస్తవారాధనలో వాద్యముల సంగతి? | 45 |
| నేనెందుకు ఇయ్యవలెను? | 48 |
| క్రైస్తవ యుగములో పస్కా సూత్రము | 50 |
| బిడ్డలను యేసు నొద్దకు తీసుకొనిరండి | 53 |
| **క్రైస్తవ జీవితము** | |
| క్రీస్తు విభజింపబడియున్నాడా? | 55 |
| దేవుని వలన పుట్టినవాడు | 58 |
| లోబడియుండుడి | 61 |
| సత్యము యెడల మన బాధ్యతలు | 63 |
| **క్రీస్తు సంఘము** | |
| క్రొత్త నిబంధన లేని రోజులలో క్రీస్తు సంఘము...? | 66 |
| క్రీస్తు లేపబడి యుండకపోతే? | 70 |
| పులిపిండి వ్యాపించును | 74 |
| వారు నిర్లక్ష్యము చేసిరి | 75 |
| అందరినీ దీవించాలని దేవుని కోరిక | 77 |
| **ప్రత్యేకాంశములు:** | |
| యేసు ప్రేమించిన శిష్యుడు | 79 |
| దేవుని హస్తము | 81 |
| బేతనీయ సోదరీమణులు | 83 |
| గొప్ప ప్రాయశ్చిత్తదినము | 87 |
| నిద్రించుచున్న క్రైస్తవులు | 93 |
| **Editorials:** | |
| The Judgement | 3 |
| Is Pride Preventing you from Repenting? | 5 |
| No One has to Live That Way | 7 |



# The Judgment

**Byron Nichols**

It appears that many people's concept of Judgement Day is different from what is revealed to us in the Scriptures. Let's give some attention to at least part of what God's word tells us about that day of final Judgment.

**Who Will Be the Judge?**

Most people who belive there will be a Judgment Day think and speak in terms of God the Father being the one before whom all mankind will appear on that last great day. It is not difficult to see why that is a somewhat natural assumption. Romans 2:16 clearly refers to God as that one who will do the judging, but it is important that we read the entire verse--"*...in the day when GOD WILL JUDGE the secrets of men* ***by Jesus Christ,*** *according to my gospel."* Paul stated, in Acts 17:30,31, *"Truly, these times of ingnorance God overlooked, but now commands all men everywhere to repent, because He has appointed a day on which HE WILL JUDGE the world in righteousness* ***by the Man whom He has ordained.*** *He has given assurance of this to all* ***by raising Him from the dead."*** Notice in both of these references that the actual judging will be done by Jesus the Son, but in correlation with God the Father. In Acts 10 we read about Peter's encounter with Cornelius, a Gentile. In verse 42 the apostle speaks of Jesus and says, *"And He commanded us to preach to the people, and to testify that* ***it is He who was ordained by God to be Judge of the living and the dead."***

All of the above serves to explain why Paul said what he did in 2 Corinthians 5:10: *"For we must all appear before* ***the judgement seat of Christ,*** *that each one may receive the things done in the body, according to what he has done, whether good or bad."*

The Bible does not tell us everything that we might like to know ahead of time about the Judgement, but we do know some things that are of the utmost importance.

(1) Every person who has ever lived or ever will live before the return of Jesus will be present before the Judgement Seat of Christ. No one will be absent. This is made clear in 2 Corinthi ans 5:10 (*"we must all appear..."*), Hebrews 9:27 tells us, *"It is appointed into men once to die, but after this the judgement."*


(2) Along with numerous other references, 2 Corinthians 5:10 also teaches that the basis for our judgement will be ***"the things done in the body, according to what he has done, whethern good or bad."*** Paul also warned, "Do not be deceived, God is not mocked; ***for whatever a man sows, that he will also reap, For he who sows to his flesh will of flesh reap corruption, but he who saws to the Spirit will of the Spirit reap everlasting life"***(Galatians 6:7,8). We read in Romans 2:6 that each one will be judged ***"according to his deeds."***

(3) In the majestic Book of Revelation the apostle John was given some glimpses of what the Judgement will be like and what will follow. His observation recorded in Revelation 20:12-15 should make an indelible impression on every person who reads it: "*And I saw the dead, small and great, standing before God and books were opened, And another book was opened, which is the Book of Life.* ***And the dead were judged according to their works, by the things which were written in the books.*** *The sea gave up the dead who were in it, and Death and Hades delivered up the dead who were in them.* ***And they were judged, each one according to his works.*** *Then Death and Hades were cast into the lake of fire. This is the second death.* ***And anyone not found written in the Books of Life was cast into the lake of fire."***

(4) Judgement will be strictly on an individial basis. Hopefully we have already been impressed by the words of the Scriptures quoted thus far that we *"will all appear before be no judgement seat of Christ "* **individually,** and **not as part of a group.** There will be no judging on the basis of membership in a nationality, a social/economic class, a parti cular race, a family, or even membership in a specific congregation of Lord's church -none of these will have any relevance whatsoever.

(5) There will not be "one last sermon" preached in an effort to convert the lost; there will not be "one last invitation song" sung in hopes of persuading the lost to obey the Gospel. We will have already had our lifetime in which to make our eternal choices.

What if the end would come RIGHT NOW? Are you really ready to hear your everlasting fate declared by Christ?



# Is Pride Preventing you from Repenting?

**_Jerry Bates_**

God has always demanded repentance. The command to repent was at the heart of the message of every prophlet. For example, in Ezekiel 14:6, Ezekiel commanded the people of Israel to *"Repent, turn away from your idols, and turn your faces away from all your abominations."* we find no written command for Nineveh to repent; nevertheless, the city repented at the preaching of Jonah, which implies Jonah preached repentance.

The message of Jesus as well as John the Baptist was *"repent for the kingdom of heaven is at hand"* (Matthew 4:17). Jesus emphasized the importance of every person repenting when he said, *"I tell you no; but unless you repent you will all likewise perish"* (Luke 13:3). In other words, Christ placed a choice before the people, repent or perish. The apostles also preached repentance. For instnace, Peter wrote, *"The Lord is not slack concerning His promise, as some count slackness, but is longsuffering toward us, not willing that any should perish but that all should come to repentance (2 Peter 3:9).* That is not a true commitment at all, certainly not a total commitment.

Repentance is hard because it calls for a complete change immediately. Repentance is not a gradual process in which a person progressively stops one sin, then another, etc. Repentance from sin demands a complete cessation immediately. That doesn't mean that one will never sin or have a relapse into former sins. Certainly he will; however, his attitude towards sin has completely changed. No longer is he satisfied to be involved in a particular sin. Often people will say they accept Christ but

continue to cling to one or more particular sins to which they are especially attached. That is not repentance, nor is it being pleasing to Christ. When the people in Ephesus who were involved in witchcraft and sorcery heard and accepted the Gospel, they immediately burned their books (Acts 19:19). Paul wrote in 2 Corinthians 5:17, "Therfore if anyone is in Christ, he is a new creation; old things have passed away, behold, all things have become new."

Related to repentance is a confession of sins, as public a confession as the sin is. We read in James 5:16, *"Confess your trespasses to one another, and pray for one another, that you may be healed..."* Notice we are encouraged to confess our sins to one another, not just to elders, preachers, or priests, and all are told to pray for each other. How can anyone know that we have repented of our public sins unless we confess them?


Confession is a very challenging task to most people. Possibly the greatest hindrance to true repentance is pride, because pride prevents us from admitting that we have sinned. Even if we are willing to admit we were wrong, we often utter excuses at the same time. While not totally excusing the sin, the excuses are an effort to justify in some way why we did what we did. In other words, we want others to think that if they were in the same situation, they would do the same thing.

A public confession of sins is seldom done in the church in especially some cultures. The reason is that a person would "lose face" if he publicly confessed some sin in his life. Pride frequently prevents man from doing what God desires. In other words, what other people think is more important than God's opinion. In actuality, confession of sins will not cause one to "lose face" to true Christians; rather, the reverse is true. Others are moved at the courage of one to confess wrong, and they are often encouraged to do the same because all of us struggle with sin, whether we admit it or not. We need the help and encouragement of other Christians.

Since all Christians have sinned and continue to struggle with sin, we should not be afraid or ashamed of confessing sin in our lives. Not only will this bring to our aid the support of other Christians, it also is pleasing to God, who can and will provide the greatest aid. Don't let pride hinder you from doing what God demands.

# No One has to Live That Way

***Louis Rushmore***



A person cannot always materially change his living conditions when it comes to economic circumstances that are beyond one's capacity to alter them. Yet, there are a number of opportunities to make positive changes in one's lifestyle, in most cases, irrespective of economic limitations. Certainly, a person can leave behind morally bad behavior with its attendant maladies, and anyone can opt to become and to remain an obedient child of God (Mark 16:16), regardless of inconveniences or even personal peril (2 Timothy 3:12; Revelation 2:10).

Popular music lyrics typify broken homes and the sin-sick world that appears in every direction to which we might cast our view. Shootings are epidemic; murders are widespread from urban metroplexes to small towns and rural areas. The world is awash in alcohol and drugs. The whole planet is crazy about sex; sexy commercials sell cookies and burgers to everything else imaginable. Such a list could be lengthened indefinitely, but you get the idea. It would be difficult to conceive of Noah's pre-flood world being anymore depraved than what we experience in the 21st century (Genesis 6:5). However, **mankind**

**does not have to live that way!**

More specifically, neither men nor women, for instance, have to troll bars, streets and the Internet for lovers and one-night stands, over which they experience regret- if any part of one's conscience remains unseared (1Timothy 4:2) - just to

do it again and again, night after night, week after week, month after month and year after year. **No one has to live that way!**

No one has to wake in the morning, wondering where he or she is and pondering what he or she did or allowed to be done to him or her while in a drunken or drug induced stupor the night before (Galatians 5:19-21; 1 Thessalonians 5:5-8). No one has to accept this sort of thing as "normal" and the predictable, near daily scenario throughout the balance of one's life. **No one has to live that way!**


No one has to be ravaged by the guilt of an illegitimate pregnancy or for bringing a baby into this world that is unwanted, fatherless and for which one cannot provide even the necessities of life. Abortion would only compound a bad decision already made - for the fleshly passion of a fleeting moment (Hebrews 11:25; John 2:16). **No one has to live that way!**

No one has to live his or her life in the shadows of ill-fated counterculture derivations from what in any century has been universally revered as virtuous (Romans 13:3;1 Peter 2:13-14; 3:13). No one has to live in such a paranoid way as to fear from whom, where and when will come the inevitable, violent reprisal from those we have wronged-"did unto them before they did unto me" (Matthew 7:12). **No one has to live that way!**

No one has to live a solely, self-serving life tied directly and only to one's physical existence on this big mud bal of woe. **No one has live that way!** Instead, our destinies are larger than the saga of daily survival sprinkled with a little amusement along life's pothole highway to nowhere, because within each of us is a soul (Romans 7:22; Ephesians 3:16) in a temporary fleshly, bodily home, which soul will ultimately return to God (Ecclesiastes 12:7), who then will make an eternal disposition of it (Matthew 25:46). Spiritually speaking, none of us are homesteaders, but each of us is a pilgrim (Hebrews 11:13; 1 Peter 2:11) - either travelling heaven's interstate or the Devil's detour to hell (Matthew 7:13-14). Regrettably, most of this world's population is travelling heaven's bypass - a thoroughfare constructed by Satan himself, which will speedily and certainly

bring its wayfarers to him forever in the fiery furnace (Matthew 13:41-42). **No one has to live that way!**


Anyone can choose (Joshua 24:15) for himself or herself to set aside the carnality of this world, and rather to willfully (Revelation 22:17) opt for righteousness, which has the promise of blessings in this life and in the eternal life to come (Act 14:17; 2 Peter 1:3). Furthermore, even "morally good people" need to abide in Jesus Christ with all that means, beginning with becoming true Christians (Romans 10:17; John 8:24; Luke 13;3; Matthew 10:32-33; Mark 16;16) - not denominationalists - but christians only (Acts 11:26; 26:28; 1 Peter 4:16). Even Christians need encouragement to do better. *"Do all things without complaining and disputing, that you may become blameless and harmless, children of God without fault in the midst of a crooked and perverse generation, among whom you shine as lights in the world, holding fast the word of life..."* (Philippians 2:14-16 NKJV). The sin-sick and dying world is all around every one of us, but **no one has to live that way!**



# బైబిలు

# (The Bible)

*-Tommy Hagewood*



బైబిలును గూర్చి మనందరము తెలిసికొనవలసిన నాలుగు ప్రాముఖ్య సంగతులు దిగువ యున్నవి.

**దేవుని మనస్సునుండి కలిగిన ఏకైక గ్రంథము బైబిలు:** మిగతా గ్రంథము లన్నియు మానవులచే కలిగినవి. బైబిలు గ్రంథము దేవుని మేధస్సు నుండి ఉద్భవించి మానవ సాధనము ద్వారా బయలు పరచబడినది. అపొస్తలులు, ప్రవక్తలు, లేఖకులు పరిశుద్ధాత్మ ప్రేరణ వలన దానిని వ్రాసియుండిరి (I కొరింథీ 2:6-13; గలతీ 1:11,12; ఎఫెసీ 3:1-5).


**దేవుని హృదయము నుండి మనకు వచ్చిన ఏకైక గ్రంథము బైబిలు:** పౌలు దేవుని ప్రజలను గూర్చి చెబుతు వారు దేవుని మహిమను ప్రచుర పరచుటకు ఏర్పరచబడినటువంటి ఘటములని తెలియజేసాడు (రోమా 9:23-26). ఈ వాస్తవము ఈ లేఖన భాగములో మనకు తెలియజేయబడినది గాని అది ముందుగనే ప్రవచింపబడినదని పౌలు చెప్పుచున్నాడు. (హోషేయ 1:10). ఈ గొప్ప ప్రేమ యోహాను 3:16లో సంక్షిప్త పరచబడినది.

**మనము పరలోకమునకు చేరుకొనుటకు తెలిసికోవలసిన వన్నియు బైబిలు గ్రంథములో మాత్రమే కనబడును:** (2 పేతురు 1:3). అది ఒకనిని దేవుని బిడ్డగా చేయును మరియు అతడు సత్కార్యములు చేయుటకు సంపూర్ణునిగా తయారు చేయును (2 తిమో 3:16-13). మరింకేమీ అవుసరం లేదు. మన ఆత్మీయావుసరముల కొరకు ఇంకొకటి యేమీ అక్కరలేదు.

బైబిలు ఒక్కటి మాత్రమే మానవు లందరికినీ తీర్పు తీర్చును: నీవు నేను క్రొత్త నిబంధన వలన తీర్పు తీర్చబడుదుము (యోహాను 12:48; రోమా 2:16). మనం ఈ లోకంలో యుండగా దేహముతో జరిగించిన క్రియలన్నింటిని బట్టి బైబిలు గ్రంథము తీర్పు తీర్చును (2 కొరింథీ 5:10). **బైబిలును గాక వేరొక గ్రంథమును దేనినీ మనము అనుసరించ కూడదు.** **- టామీ హేజ్‌వుడ్**

# దేవుని వాక్యము
## (The Word of God)

*-Charles Box*



హెబ్రీ 4:12 దేవుని వాక్యములోని 5 గుణములను విశదీకరిస్తూ దేవుని వాక్యము యొక్క శక్తిని మనకు వర్ణించు చున్నది. మన విశ్వాసమునకు ఆధారము దేవుని వాక్యము. అది దేవుని యెడల మన భయభక్తులను ప్రేరేపించును. "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై, బలము గలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను, కీళ్లను, మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది" (హెబ్రీ 4:12).

**దేవుని వాక్యము సజీవమై యున్నది:** దేవుని వాక్యములో జీవమున్నది. అది పాపి యొక్క హృదయమును పగుల గొట్టును. పరిశుద్ధుల హృదయమునకు ఆదరణ నిచ్చును. పరిశుద్ధులు, పాపులు కూడా మరణింతురు గాని దేవుని వాక్యము సజీవముగా యుండును. "సర్వశరీరులు గడ్డిని పోలిన వారు. వారి అందమంతయు గడ్డి పువ్వువలె ఉన్నది; గడ్డి ఎండును; దాని పువ్వును రాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును" (I పేతురు 1:24).

**దేవుని వాక్యము బలముగలది:** ఆత్మలను మార్చునంత శక్తి గలది దేవుని వాక్యము. "యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది. అది ప్రాణమును తెప్పరిల్లజేయును. యెహోవా శాసనము నమ్మదగినది. అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును'' (కీర్తన 19:7). దేవుని వాక్యము అపవాది యొక్క

దుర్గములను పడద్రోయును. "మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవై యున్నవి" (2 కొరింథీ 10:4). సాతానును జయించుటకు దేవుని వాక్యము గొప్ప బలమైన ఆయుధము.

**దేవుని వాక్యము వాడియైనది:** రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను దేవుని వాక్యము పదునైనది. దేవుని వాక్యము ఆత్మయొక్క ఖడ్గమై యున్నది (ఎఫెసీ 6:17). భౌతిక ఖడ్గము కోయలేనిచోట అది కోయును. దేవుని వాక్యము హృదయమును కోయును. భౌతిక ఖడ్గము భౌతిక హృదయమును కోయును గాని అది మానవ "హృదయమును" కోయజాలదు. దేవుని పదునైన ఖడ్గమగు వాక్యము ఆత్మీయ హృదయమును కోయును (అపో.కా 2:33).

**దేవుని వాక్యము ప్రాణాత్మలను, కీళ్లను మూలుగను విభజించును:** దీర్ఘకాలము నుండి అనుసరించుట వలన పాపపు క్రియలు మానవుని తత్వములో భాగమై పోవుట వలన దేవుని వాక్యము అట్టి వాటిని విభజించును. అత్యంత ఘోరమైన పాప సమస్యను సయితము దేవుని వాక్యము విభజించును. శరీరాశ, హృదయ దురాశలను అది ఛేదించును. దాని కోతవలన మానవులు పాపమును విసర్జింతురు.

**దేవుని వాక్యము హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది:** రహస్యపాపములను సయితము దేవుని వాక్యము ఛేదించును. పాప క్రియలు పాప తలంపుల నుండి ఉద్భవించును. "దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు, వేశ్యాగమనములు, దొంగతనములు, అబద్ధ సాక్ష్యములు, దేవ దూషణలు హృదయములోనుండి వచ్చును. ఇవే మనుష్యుని అపవిత్ర పరుచును గాని చేతులు కడుగుకొనక భోజనము చేయుట మనుష్యుని అపవిత్ర పరచదు" (మత్తయి 15:9-20). దేవుని వాక్యము మనుష్యుని ఆంతర్యమును శుద్ధిచేయు శక్తి గలది. ఎంత గొప్ప శక్తియో!

దేవుని వాక్యము నీ జీవితమును మార్చగలదు. నీ ద్వారా యితరులను మార్చగలదు. నీవు దేవుని వాక్యమును నమ్మి దానికి లోబడుటకు యిష్టపడుదువా?

– చార్ల్స్ బాక్స్



# నిన్ను నీవే యోగ్యునిగా కనబరుచుకొనుటకు చదువుము

## (Study to Show Thyself Approved of God)

*- Darrell Powell*

ప్రతి క్రైస్తవుడు దేవుని యెదుట యోగ్యునిగా యుండాలి. దేవుడతని యోగ్యుడని ఎంచాలి. ఆయన మనలను మన ప్రార్థనలను, ఆరాధనను విధేయతను అంగీకరించి రక్షించాలని కోరుదుము. "ఆయన దైవశక్తి జీవనమునకును భక్తికిని కావలసిన వాటినన్నింటిని మనకు దయ చేయుచున్నది" (2 పేతురు 1:3). మనం జీవించడానికి రక్షింపబడడానికి కావలసినవన్నియు దేవుని వాక్యములో యున్నవి. దేవుని వాక్యమును పఠించుట ద్వారా ఆయన యెదుట యోగ్యునిగా కనబడగలనని ఈ లేఖనము తెలియజేయుచున్నది.

సత్యమును గ్రహించుకోవాలని ప్రయత్నించు ప్రతి వానికి అది సాధ్యమే యని బైబిలు బోధించుచున్నది. "మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని" యేసు చెప్పెను (యోహాను 8:32). అయితే బైబిలును తెరచు ప్రతివాడు దానిని నమ్మడని కూడ బైబిలు బోధించుచున్నది. కొందరు నిజానికి నశించిపోవుచున్నను, వాక్యమునకు విధేయుల మయ్యామని తలంతురు. "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నాతండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి– ప్రభువా ప్రభువా మేము నీ నామమును ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయువారలారా నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును" అని యేసు చెప్పెను (మత్తయి 7:21–23). దేవుని వాక్యమును సరిగ విభజించుట ద్వారా, దేవుని చిత్తమును ఎవడైనను తెలిసికొనవచ్చును. దేవుని వాక్యమును మాత్రమే నీ జీవితమును నడిపింపనిమ్ము!

– డేరెల్ పావెల్

# దేవుడు ఎట్లుంటారు?

## (What is God Like?)

*-Samuel A. Mathews*

**దేవుడు నిత్యుడు:** దేవుడెల్లప్పుడు యున్నవాడు. ఆయన ఎల్లప్పుడు ఉండును. "పర్వతములు పుట్టక మునుపు, భూమిని, లోకమును నీవు పుట్టింపక మునుపు యుగయుగములు నీవే దేవుడవు" అని బైబిలు చెప్పుచున్నది (కీర్తన 90:2). భూమి మీద నివసించు మనుష్యులందరు వృద్ధులగుదురు. అందరు మరణింతురు. అయితే దేవు డెన్నడు వృద్ధుడవడు, ఎన్నడు మృతి జెందడు. బైబిలు మరల ఇట్లు చెప్పు చున్నది: "ప్రభువా నీవు ఆది యందు భూమికి పునాది వేసితివి. ఆకాశములు కూడ నీ చేతి పనులే. అవి నశించును గాని నీవు నిలిచి యుందువు. అవన్నియు వస్త్రము వలె పాతగిలును. ఉత్తరీయము వలె వాటిని మడిచి వేతువు. అవి వస్త్రము వలె మార్చబడును. నీవు ఏకరీతిగానే యున్నావు. నీసంవత్సరములు తరుగవు" (హెబ్రీ 1:10-12).

**దేవుడు సర్వశక్తిమంతుడు:** "దేవునికి అసాధ్యమైనది యేమైనా కలదా? (ఆది కా 18:14). మానవ మాత్రులమైన మనము బలహీనులము. అనేక సంగతులు చేయడానికి మనకు శక్తి చాలదు. గాని దేవుడైతే సర్వశక్తిమంతుడు. ఆయన భూమ్యాకాశములను సృజించారు (యిర్మియా 10:12). ఆయన గొప్ప శక్తి చేత మానవుని సృజించారు. తాను చేసిన వాగ్దానములు నెరవేర్చడానికి దేవునికి శక్తియున్నది గనుక మనమాయనను నమ్మ వచ్చును.

**దేవుడు సమస్తమును ఎరిగినవాడు:** దేవునికి అంతా ఎరుకే. ఆయన అంతా చూచుచున్నారు. మానవులకు కనబడ కుండా మనము దాగుకొనగలము గాని దేవునికి కనబడకుండా యేదీ లేదు. "నరుని మార్గములను యెహోవా యెరుగును. వాని నడతలన్నిటిని ఆయన గుర్తించును" (సామె 5:21). మరల "దేవుడు మన హృదయము కంటె అధికుడై సమస్తము ఎరిగి యున్నాడు" (I యోహాను 3:20).

**దేవుడు మార్పులేనివాడు:** ఈ లోక ములో యున్న ప్రతి సంగతి మార్పు నొందును. ప్రభుత్వములు మారును. పాత నాయకులు, పాలకులు పోయి క్రొత్త వారు వచ్చును. జీవన విధానము మారును. ప్రజల అలవాట్లు, అభిరుచులు

మార్పునొందును, వాతావరణములు మారుచుయుండును. ఫేషన్లు మార్పునొందును, యంత్రములు మారును, గాని దేవుడెన్నడు మార్పునొందదు. ఆయన నిన్న నేడు నిరంతరము ఒకేలాగుండును (హెబ్రీ 13:8). "యెహోవానైన నేను మార్పులేనివాడను'' అని దేవుడు సెలవిచ్చుచున్నారు (మలాకీ 3:6).

**దేవుడు ఆత్మయైయున్నారు:** నీవలె నావలె దేవుడు మానవుడు కాదు. ఆయన మానవుడని కొందరనుకొంటారు గాని ఆయన మానవుడు కాదు, కాజాలడు (సంఖ్యా 23:19; 33:12; హోషేయ 11:9 చదువుము). "దేవుడు ఆత్మయై యున్నాడు, గనుక ఆయన నారాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆయన నారాధింపవలెను" (యోహాను 4:24). నీవలె నావలె దేవునికి శరీర సంబంధమైన బలహీనతలు, రోగములు లేవు. "ఏలయనగా ఆత్మకు రక్త మాంసములు లేవు" (లూకా 24:39).

**దేవుడు వెలుగై యున్నారు:** "మే మాయన వలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా - దేవుడు వెలుగై యున్నాడు; ఆయన యందు చీకటి (పాపము) ఎంత మాత్రము లేదు. అందువలన ఆయన యందు మనము విశ్వాస ముంచగలము. ఏలయనగా ఆయన మనలను ఎన్నడు మోసగించరు.

**దేవుడు ప్రేమయైయున్నాడు:** "దేవుడు ప్రేమా స్వరూపి. ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు" (I యోహాను 4:8). దేవుడు మనలను ప్రేమించును. ఆయన తన ఏకైక కుమారుని మన నిమిత్తము బలియిచ్చుట ద్వారా తన ప్రేమను నిరూపించియున్నారు. "మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను. ఇందులో ప్రేమ యున్నది" (I యోహాను 4:10).

**దేవుడు పరిశుద్ధుడు:** "నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి" (లేవీ 19:2; కీర్తన 111:9). ఆయన పరిశుద్ధుడనే నామకరణము గలవాడు. పేతురు యూదులకిట్లు చెప్పాడు: "మీరు పరిశుద్ధుడును నీతిమంతుడైన వానిని నిరాకరించి నరహంతకుడైన మనుష్యుని మీకు అప్పగింపుమని అడిగితిరి'' (అపో.కా 3:14; మార్కు 1:23,24; I యోహాను 2:20). తాను పరిశుద్ధదేవుని మాటలను కాదనలేదని యోబు ఒప్పుకున్నాడు (యోబు 6:10). "ఇశ్రాయేలు పరిశుద్ధదేవుడు" అను మాటలు పాతనిబంధనలో సాధారణముగా కనబడును (కీర్తన 89:18; యెషయా 1:4; యిర్మియా 50:29).

**దేవుడు యదార్థవంతుడు:** "యెహోవా యే నిజమైన దేవుడు. ఆయనే జీవము గల దేవుడు. సదాకాలము ఆయనే రాజు"

(యిర్మియా 10:10). ఆయన నమ్మకమైనవాడు, సత్యవంతుడు అను నామము గలవాడు(ప్రకటన 19:11). ఆయన సత్య స్వరూపి, పరిశుద్ధుడు (ప్రక 6:10). సత్యస్వరూపియందుండుట యనగా దేవునిలోను క్రీస్తులోను యుండుటయే. "మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేక మనుగ్రహించి యున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తు నందున్న వారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును, నిత్య జీవమునై యున్నాడు" (I యోహాను 5:20).

**దేవుడు నమ్మకమైనవాడు:** "మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మ తగినవాడు" (I కొరింథీ 1:9), "వాగ్దానము చేసిన వాడు నమ్మతగినవాడు" (హెబ్రీ 10:23). అపవాది నుండి దేవుడు తన ప్రజలను కాపాడవలెనంటే ఆయన నమ్మదగినవాడై యుండాలి (2 థెస్స 3:3; I కొరింథీ 10:13), "మిమ్మును పిలుచు వాడు నమ్మకమైన వాడు గనుక ఆలాగు చేయును" (I థెస్స 5:23-24).

**దేవుడు నీతిమంతుడు:** "యోహోవా నీతిమంతుడు, ఆయన నీతిని ప్రేమించు వాడు, యథార్థవంతులు ఆయన ముఖ దర్శనము చేసెదరు" (కీర్తన 11:7). ఆయన ఆజ్ఞలన్నియు న్యాయములు (కీర్తన 119:172).


**దేవుడు కృపగలవాడు:** ఆయన పాపమును ద్వేషించినను, మనలను ప్రేమించును. ఆయన కృపగలవాడు. "యెహోవా దయా దాక్షిణ్య పూర్ణుడు, దీర్ఘశాంతుడు, కృపాసమృద్ధి గలవాడు" (కీర్తన 103:8). పాపులైన వారందరు ఆయన యందు విశ్వాసముంచి తమ పాపముల విషయమై మారు మనస్సు పొంది ఆయనకులోబడినప్పుడు వారి పాపములన్నింటిని ఆయన క్షమించును, వారు తమ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందితే తన కుమారుడైన క్రీస్తు రక్తములో వాటిని ఆయన కడిగి వేసి వారిని క్షమించును (అపొ.కా. 2:38;మత్తయి 26:28).

– సామ్యూల్ మేత్యూస్



# అమిత జ్ఞానియైన దేవుడు
# (A God of Infinite Knowledge)

*-Wayne Jackson*



"మన ప్రభువు గొప్పవాడు, ఆయన అధిక శక్తి గలవాడు, ఆయన జ్ఞానమునకు మితి లేదు'' అని కీర్తనాకారుడు తెలియజేసాడు (కీర్తన 147:5). సర్వ జ్ఞాని యైన దేవుని గూర్చిన ఈ సత్యము ఎంత గొప్పదో! యెహోవా దేవుని జ్ఞానము మితి లేనిది. అది వర్త మాన భూత భవిష్యత్కాల మంతటిని ఎరిగి యున్నట్టిది.

**గతంలో చరిత్రలో జరిగిన దాని నంతటిని దేవుడు ఎరిగి యున్నారు:** ఈ విశ్వము యొక్క ఆరంభమును గూర్చి కొన్ని సార్లు ఇతరులతో మాట్లాడుచు సృష్టి క్రమ సిద్ధాంతము లేదా పరిణామ సిద్ధాంతమును వాటిని గూర్చి సంభాషిస్తు యుంటాము. దీనిని బట్టి మన

యభిప్రాయం యేమంటే విజ్ఞాన శాస్త్ర దృక్పథమును బట్టి ఈ విశ్వము గాని, మానవ జాతి గాని యెట్లు ఆరంభ మాయెనో మనము నిరూపించలేము. విజ్ఞాన శాస్త్రము పరిశోధింప తగిన వస్తువులు, సంగతులను గూర్చియే చెప్పెను. గనుక శాస్త్రయుక్తమైన డేటాను బట్టి, పరిణామము వలన గాక సృష్టి క్రమము వలన సమస్తము కలిగినట్లు లాజికల్‌గా మనం చెప్పుకొనవచ్చును. దీనిని పరిశోధనశాలలో మనం ప్రయో గము చేయలేము. సరిగదా ఈ విశ్వము యొక్కయు, భూమి యొక్కయు ఆరంభ చరిత్ర మనకున్నది. బైబిలులో దానిని గూర్చి దేవుడిట్లు చెప్పారు: ''ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి యేడవదినమున విశ్రమించెను" (నిర్గమ 20:11).

మోషేను వ్యతిరేకించిన మాంత్రికుల పేరులు పౌలుకు ఎట్లు తెలియును? (2 తిమోతి 3:8). ఈ సమాచారము బైబిలులో మరెక్కడా లేదు. అయితే చరిత్ర నంతటిని ఎరిగిన దేవుడు పౌలు తిమోతికి పత్రిక వ్రాయు చుండగా ఆత్మ ప్రేరణ ద్వారా అతనికి తెలియ జేసెను.

**మన సృష్టికర్త నేడును దేవుడై యున్నారు:** "యెహోవా కన్నులు ప్రతి స్థలము మీద నుండును. చెడ్డ వారిని మంచి వారిని అవి చూచు చుండును" (సామెతలు 15:3). మన దుష్కార్యము లను ఆయన ఎరుగును (2 సమూ 11:27; అపో. కా 5:3). ఆయన మన బాధలను ఎరుగును (2 రాజులు 20:5). మన అవుసరములను ఎరుగును (మత్తయి 6:8). నిజానికి "ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియులేదు. మన మెవనికి లెక్క యొప్పజెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా యున్నది" (హెబ్రీ 4:13).

**భవిష్యత్తులో జరుగు సంగతులు సంభవించక ముందే దేవుడు వాటి నెరుగును:** పూర్వకాల ఇశ్రాయేలీయుల దినములలో వారు విగ్రహారాధనలో ఊగిసలాడుచుండగా అబద్ధప్రవక్తలకు ఈ హెచ్చరిక ఈయబడెను: "వ్యాజ్యెమాడు డని యెహోవా అనుచున్నాడు. మీ రుజువు చూపించుడని యాకోబురాజు చెప్పుచున్నాడు. జరుగబోవు వాటిని విశదపరచి మా యెదుట తెలియ జెప్పుడి. పూర్వమైన వాటిని విశద పరచుడి. మేమాలోచించి వాటి ఫలమును తెలిసికొనునట్లు వాటిని మాకు తెలియజెప్పుడి. లేని యెడల రాగల వాటిని మాకు తెలియజెప్పండి. ఇక మీదట రాబోవు సంగతులను తెలియ జెప్పండి. అప్పుడు మీరు దేవతలని మేము ఒప్పుకొందుము. మేము ఒకరినొకరము సాటి చేసికొని కనుగొనునట్లు మేలైనను కీడైనను చేయుడి'' (యెషయా 41:21-23). నిజదేవుడొక్కడు మాత్రమే

చరిత్రను ముందుగా బయలుపరచ గలరు. పాత నిబంధనలో వెయ్యిని మించిన ప్రవచనములున్నాయి. భవిష్యత్తులో జరుగబోవు వాటిని గూర్చిన ఖచ్చితమైన మాటలలో అవి వివరించబడెను. జననాంగములను గూర్చియు (దానియేలు 8; యెషయా 13), వ్యక్తులను గూర్చియు (I రాజులు 13:2; యెషయా 44:28) సవిస్తరముగా భవిష్యత్తు వివరించబడెను, రాబోవు మెస్సీయను గూర్చి మూడు వందలకు పైగా ప్రవచనములు బహుజాగ్రత్తగా క్రోడీకరించబడెను. నిజముగా మన దేవుడు ''మృతులను సజీవులుగా చేయువాడును, లేని వాటిని ఉన్నట్టుగానే పిలుచు వాడైయున్నాడు" (రోమా 4:17). యెహోవా దేవునికి భవిష్యత్తు అంతా ఎరుకే. అందువలన తన ప్రవక్తల ద్వారా అవి సంపూర్తియైనట్లే ప్రకటించారు (యెషయా 9:6; 53:4-6).

**సర్వజ్ఞానియైన దేవుడు ఆయా సందర్భాలలో యేమి జరుగునో బాగుగా ఎరిగియున్నారు:** I సమూయేలు 23వ అధ్యాయములో ఆసక్తికరమైన సంఘటన ఒకటియున్నది. రాజైన సౌలు దావీదును గూర్చి అనసూయ కలిగి అతని చంపవలెనని తరుముచుండెను. దావీదు కెయిలా పట్టణమును ఫిలిష్తీయుల చేతి నుండి విడిపించి అక్కడ యుండెను. సౌలుకు ఆ సంగతి వినబడినప్పుడు కెయిలాకు పోయి దావీదును అతని జనులను ముట్టడింపబలెనని జనులందరిని యుద్ధమునకు పిలువ నంపించెను, సౌలు తనకు కీడుచేయ నుద్దేశించుచున్నాడని దావీదు గ్రహించి, కెయిలా జనులు నన్ను సౌలుకు అప్పగించుదురా? సౌలు నామీదికి దిగి వచ్చునా? అని దేవుని యొద్ద విచారణ చేసెను. అవును అట్లు జరుగునని యెహోవా సెలవియ్యగా దావీదును అతని జనులును అక్కడనుంచి లేచి ఎక్కడికి పోగలరో అక్కడకు వెళ్లి వేరొక చోట తలదాల్చుకొనిరి.

కెయిలా నుండి దావీదు తప్పించుకొనిన సంగతి సౌలు వినినప్పుడు అతడు అక్కడికి వెళ్లకమానుకొనెను. గాని దావీదును తరుముటకు మానుకొనలేదు. అయితే దేవుడు మాత్రము దావీదుతో యుండెను. అందువలన సౌలు యొక్క సంకల్పము నెరవేరలేదు. సౌలు రాజు యొక్క తలంపులను గూర్చి యెహోవా పొరబడెనని మాత్రము తలంచరాదు. గాని సౌలు యొక్క దుష్టత్వమును, కెయిలా ప్రజల యొక్క బలహీనతను ఆయన ఎరిగి యుండెను. అందువలన దావీదు కెయిలాలోనే యుంటే యేమి జరుగునో ఆయన ఖచ్చితముగా ఎరిగి యుండెను. మన సృష్టికర్తయు, సర్వ జ్ఞానియు అయిన దేవుని వర్తమాన భూత భవిష్యత్కాల జ్ఞానమునకు యిది ఒక మచ్చు తునకయై యున్నది.

**- వేయిన్ జేక్సన్**

# యేసు దేవుడై యున్నారు!
# (Jesus is God)

*Garry C. Hampton*



నేడు అనేకులకు కుమారులున్నా, యేసు క్రీస్తు దేవుని కుమారుడు అని పిలువబడ్డారు. అయితే ఆయన అట్లు పిలువబడిన కారణము ఒకటున్నది. నిస్సందేహముగా జన్మవలన ఆయన దేవుని యొక్క కుమారుడు (లూకా 1:34-35). అయితే యేసు దేవుని కుమారుడని పిలువ బడినప్పుడు తత్వరీత్యా ఆయన దేవుడైయున్నారు, లేక దేవుని తత్వము గలవాడై యున్నారని యర్థము. దేవుడు తన తండ్రి యని యేసు పిలిచినప్పుడు, తాను కూడ దేవుడననే ఆయన యొక్క ఉద్దేశ్యము (యోహాను 5:17-24). అవును అది నిజమే, యేసు దేవుడై యున్నారు!!

### యేసు ఆదిలో యుండెను


యేసు ప్రేమించిన అపోస్తలుడగు యోహాను, యేసు భూలోకమునకు దిగి వచ్చిన దేవుడని చెప్పెను. "ఆది యందు

వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు" (యోహాను 1:1-3). ఆది యందు వాక్యము దేవుని యొద్ద వుండెను, దేవుడై యుండెను అని యోహాను చెప్పు చున్నాడు.

దేవుడు సృష్టికర్త గనుక సమస్తమును యేసు ద్వారా చేయబడినందున ఆయన దేవుడై యున్నారు! "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను". (ఆదికా 1:1; కొలస్స 1:16-17). వాక్య మైయున్న దేవుడే యేసు క్రీస్తని యోహాను విశదీకరించున్నాడు. "ఆ వాక్యము శరీరధారియై కృపా సత్యసంపూర్ణుడుగా మన మధ్య నివసించెను, తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనమాయన మహిమను కను గొంటిమి" (యోహాను 1:14).

**యేసు దేవుని మహిమ యొక్క మూర్తియై యున్నారు**

"ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యుండి తన మహత్తుగల మాట చేత సమస్తమును నిర్వహించుచు పాపముల విషయమై తానే శుద్ధీకరణ చేసి... దేవుని కుడి పార్శ్వమున కూర్చుండెను" అని హెబ్రీ పత్రిక లేఖకుడు



తెలియజేయుచున్నాడు (హెబ్రీ 1:3-4). యేసు ప్రభువు దేవుని మహిమ యొక్క తేజస్సును ప్రకాశించుచు ఆయన తత్వమును, మూర్తిమంతమునై యున్నారు.

హెబ్రీ 1:8 లో లేఖకుడు కీర్తన 45:6-7ను ఎత్తి వ్రాసాడు. తండ్రియైన దేవుడు యేసుతో మాట్లాడుచు "దేవా నీ సింహాసనము నిరంతరము నిలుచునది, నీ రాజదండము న్యాయార్థమైనది. నీవు నీతిని ప్రేమించితివి దుర్నీతిని ద్వేషించితివి. అందుచేత దేవుడు నీతోడి వారి కంటే నిన్ను హెచ్చించునట్లుగా ఆనంద తైలముతో అభిషేకించెను" అని చెప్పెను (హెబ్రీ 1:8-10). ఇంకొక మాటలో తండ్రియైన దేవుడు క్రీస్తును దేవుడని సంబోధించారు! యేసు దేవుడై యున్నారు!

– గేరీ హేంప్టన్

# పరలోకమందున్న మా తండ్రి

## (Our Father in Heaven)

***- Charles Box***

యేసు, ప్రార్థన విధానాన్ని ఇచ్చి ఈలాగు చెప్పెను: కాబట్టి, మీరీలాగు ప్రార్థన చేయుడి, "పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచ బడునుగాక"; 160 సార్లుకు తక్కువ కాకుండ యేసు దేవుని "తండ్రీ" అని (మత్తయి 6:9,10) పిలిచెను - "పరలోక మందున్న మా తండ్రీ".

### ఒక తండ్రి హృదయం కలిగినవాడు దేవుడు


"తండ్రి తన కుమారుల యెడల జాలిపడునట్లు యెహోవా తన యందు భయభక్తులు గలవారి యెడల జాలి పడును" (కీర్తన 103:13). తండ్రి యైన దేవుడు తన పిల్లలమైన మన మీద జాలి కలిగి, భూ సంబంధమైన తండ్రి తన పిల్లలకు చూపు వాత్సల్యత కంటె మరి యెక్కువగా దేవుడు మన యెడల జాలి చూపును. పరలోకమందుండు తండ్రి, తన కుమారుల యెడల జాలిపడు వారి మీద ఆయన కృపను ప్రకాశింపచేయును.

### ఒక తండ్రి తన బిడ్డలకు ఇచ్చే సురక్షిత నివాసం కలిగినవాడు దేవుడు

"నా తండ్రి యింట అనేక నివాస ములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను" (యోహాను 14:2). క్రైస్తవులకు ఒక స్థిరమైన స్థలము దేవుని యొుక్క గృహంలో ఉన్నది. మన సామర్థ్యానికి మించిన, మన ఆలోచనలకు గోచరము కాని ఎన్నో దీవెనలు / ఆశీర్వాదములు దేవుని యొక్క గృహంలో మన కొరకు ఎదురుచూచుచున్నవి. అవి కేవలము విశ్వాస దృష్టితో మాత్రమే చూడగలము!

### ఒక తండ్రి ప్రేమ ఎలాంటిదో అలాంటి ప్రేమగలవాడు దేవుడు

"దేవుడు లోకమును ఎంతో ప్రేమిం చెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"(యోహాను 3:16). పాపుల యెడల దేవునికి ఉన్న ప్రేమ, వారికి బహు గొప్పదైన బహుమానము ఇచ్చుటకు కారణమాయెను. ఆయనే దేవుని కుమారుడైన యేసు క్రీస్తు, మన పాపములకు బలియాయెను. దేవుని ప్రేమ మన జీవితములోని ప్రతీ క్షణమును తాకును (నిలుచును), ప్రేమ



పరలోకమందున్న మన తండ్రియైన దేవుని నుండి మనకు లభించును.

**ఒక తండ్రికి ఉండే సున్నితమనస్సు కలిగిన వాడు దేవుడు**

"సహించిన వారిని ధన్యులను కొనుచున్నాము గదా? మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరము గలవాడని మీరు తెలిసికొని యున్నారు"(యాకోబు 5:11). దేవుడు జాలి, దయ, కరణాసంపన్నుడిగా మనకు అరుణోదయందర్శనము అనుగ్రహించెను''(లూకా 1:79). ఎందుకనగా, దేవుడు మనకు తండ్రి, ఆయనకు (మనపట్ల) మానవాళి పట్ల అపారమైన ప్రేమ కలదు; క్రీస్తు మరణము వలన మన పాపములకు క్షమాపణ అనుగ్రహించెను. "దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది"(ఎఫెసీ 1:7).

దేవుని కుమారులుగా మనము అణుకువ, విధేయతను నేర్చుకొనవలెను మరియు ఆయన సంపూర్ణ సిద్ధి పొందినవాడై, మెల్కీసెదకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను"(హెబ్రీ 5:8-9).


మన తండ్రియైన దేవుడు, ఒక తండ్రికి ఉండు హృదయము, ఒక తండ్రికి ఉండు నివాసము, ఒక తండ్రికి ఉండు ప్రేమ, ఒక తండ్రికి ఉండు కనికరము గలవాడై యున్నారు. "పరలోకమందున్న మా తండ్రీ" అని మనము యధార్ధముగా పలుకగలమా?

– చార్ల్స్ బాక్స్

# ఒక గద్ద వలె

## (Like an Eagle)

***-Tom Kelton***



ప్రకృతి శాస్త్రజ్ఞులు గద్దలను గూర్చి ఈ మధ్య చాల చెప్పుచున్నారు. అవి నాశనము కాకుండా చూడాలని వారు హెచ్చరించు చున్నారు. గద్దలను గూర్చి బైబిలు చెప్పుదాని నుండి క్రైస్తవులు నేడు ఎంతో నేర్చుకొనవచ్చును.

"అరణ్య ప్రదేశములోను భీకర ధ్వని గల పాడైన యెడారిలోను వానిని కనుగొని ఆవరించి పరామర్శించి తన కనుపాపనువలె వాని కాపాడెను. పక్షిరాజు తన గూడు రేపి తన పిల్లలపైని అల్లాడుచూ రెక్కలు చాపుకొని వాటిని పట్టుకొని తన రెక్కల మీద వాటిని మోయునట్లు యెహోవా వానిని విడిపించెను" (ద్వితీ 32:10-11).

"నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో మిమ్మును గద్ద రెక్కల మీద మోసి నా యొద్దకు మిమ్మును ఎట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి" (నిర్గమ 19:4).

"యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు, వారు పక్షిరాజుల వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు, అలయక పరుగెత్తుదురు, సొమ్మ సిల్లక నడిచిపోవుదురు"



(యెషయా 40:31).

ఈ లోకములో గద్ద చాల బలమైన, పెద్దదైన పక్షియైయున్నది. కొన్ని గద్దలు 12 లేక 13 కిలోల బరువుండును, వీటిరెక్కలు 7 అడుగుల మట్టుకు వ్యాపించియుండును.

గద్ద గూడు చాల మట్టుకు పుల్ల ముక్కలతో కట్టబడియుండును. సంవత్సరమునకొకసారి ఆడ గద్ద రెండు, లేక మూడు గుడ్లు పెట్టును. వాటిపై అది చాల జాగ్రత్తగా పొదుగును. కొన్నిసార్లు మగ గద్ద కూడ వాటిపై పొదుగును. నలువది దినములలో వాటి నుండి పిల్లలు బయటికి వచ్చును. తదుపరి తల్లిదండ్రులు ఆ గూడును కాపాడుచూ పిల్ల గద్దలకు ఆహారము సమకూర్చును.

12 లేక 13 వారములలో ఒక వింత సంగతి జరుగును. అప్పటికి పిల్ల గద్దలు వాటికవే బయటికి పోవడానికి సాహసించని యెడల తల్లి గద్ద ఆ గూడును అటు ఇటు కదల్చి పిల్లలు బయటికి పడునట్లు చేయును! పిల్ల గద్దలు ఎగరడం రాకపోయినను తమ రెక్కలు ఆడించుచు ఎగరడం మొదలుపెట్టును. తల్లి గద్ద వాటిని జాగ్రత్తగా పర్యవేక్షించును. ఏమైన ప్రమాదము సంభవించునేమోయని కాచుకొని యుండును. పిల్ల గద్ద పడిపోవుచు న్నట్లయితే తల్లి / తండ్రి గద్ద తన రెక్కలు చాచి పడిపోవుచున్న పిల్ల క్రిందకు వచ్చి దానిని మరల గూడులో చేర్చును.


మన దేవుడు శక్తివంతుడైన కనికరము గలవాడు, మన దేవుడు సకాలములో స్పందించును. పెద్ద గద్ద వలె మన అవుసరములను ఆయన ఎరిగిన వాడై యున్నారు. మన గూడు సుఖవంతమైపోయిన యెడల దానిని అల్లాడించును. ఆయన జాగ్రత్తగా గమనిస్తూ మనం పడిపోవుచున్నట్లయితే తక్షణమే స్పందించి తగిన సహాయము చేయును. అయితే మనకు మనమే నేర్చుకొని నిలబడాలని ఆయన కోరును. మన ఆందోళనలను, చింతలను వెనుక విడిచి, ఆయన కొరకు, ఆయనపై ఆధారపడాలని ఆయన కోరును. తదుపరి మన దృష్టి అంతా ఆయనపైనే యుంచుచు పక్షిరాజు రెక్కలపై ఎగురుట యేమిటో తెలిసికొనగలము.

– టామ్ కెల్టాన్

# యేసు నామము

# (The Name of Jesus)

*- Kim Ronnel*



యేసు నామమును మనము విని నప్పుడు అపొ. పేతురు అపొ. కా. 3:6లో చెప్పిన మాటలు మనకు జ్ఞాపకము వస్తాయి. దేవాలయపు ద్వారమునొద్ద కూర్చొని భిక్షమడుగు కొనుచున్న ఒక కుంటి వానిని పేతురు బాగుచేసాడు. ఆ మరునాడు పేతురు యోహానులు చెరసాలలో వేయబడ్డారు, వారు ప్రధాన యాజకుని యొద్దకును, పెద్దల యొద్దకును తేబడినప్పుడు, "మీరు ఏ బలముచేత, ఏనామమును బట్టి దీనిని చేసితిరని అడుగగా, పేతురు పరిశు ద్ధాత్మతో నిండినవాడై మీరు సిలువ వేసినట్టియు, మృతులలో నుండి దేవుడు లేపినట్టియు నజరేయుడైన యేసు నామముననే వాడు స్వస్థత పొంది మీ యెదుట నిలుచున్నాడని చెప్పెను" (అపొ.కా. 4:5-10).

ఈ లేఖన భాగాన్ని చదువునప్పుడు యేసు నామము ఎంత ఆశ్చర్యకరమైనదో, ఎంత అందమైనదో, ఎంత శక్తివంతమై నదోయని ఊహించకుండ ఉండలేక పోవుచున్నాను. కొందరు యేసు నామమును, లేక ఆయన అధికారమును ఎందుకు కించపరుచుదురో నేను ఊహించ లేకున్నాను. పేరులో ప్రాము ఖ్యత యేమి లేదని కొందరు వాదిస్తారు.

మనము యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యోహాను తన సువార్తను వ్రాసెను (యోహాను 20:30-31). గనుక యేసు నామము ద్వారానే మనకు జీవము కలుగును. దీనిలో ప్రాముఖ్యత యేమి లేదని చెప్పే నామము కాదిది. ఆ నామములోనే మారు మనస్సును, పాపక్షమాపణయు ప్రకటింపబడాలని లూకా చెప్పుచున్నాడు (లూకా 24:47). యేసు నామమే మనలను నీతిమంతులనుగా తీర్చునామమని అపొ. పౌలు చెప్పుచున్నాడు. (1 కొరింథీ 6:11). మానవజాతికి అంతకంటే ప్రాముఖ్యమైనది యేమున్నది?

యేసు నామము హింసలు పాలయ్యే నామమని కూడా మనము తెలిసికోవాలి. యూదుల పెద్దలు అపొస్తలులను కొట్టి విడుదలచేస్తే, "ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహాసభ యెదుటనుండి వెళ్ళిపోయిరి" (అపొ.కా. 5:41). "మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషించ బడుదురు" అని ఆయన ముందుగనే వారిని హెచ్చరించెను (మత్తయి 10:22). అంతిప అను సహోదరుడు క్రీస్తు నామమును హత్తుకొని ఆయనను నిరాకరించనందున హతసాక్షి అయినట్లు కూడ మనము చదువగలము. మన విశ్వాసముబట్టి మనకేమి సంభవించినను, మనము పొందబోయే బహుమానము యెదుట ప్రస్తుత కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని అపొ. పౌలు చెప్పుచున్నాడు (రోమా 8:18).

మనము కూడుకొంటే యేసు నామముననే కూడుకొనాలి (మత్త 18:20). ఆయన నామమును మనము దూషించరాదు (యాకోబు 2:7). సరిగదా ఆయన నామమును మహిమ పర్చాలి (కొలస్స 3:17). యేసు నామము అన్ని నామముల కంటే పై నామము. ఆయన నామమును ప్రతి నాలుక ఒప్పుకొనును, ప్రతి మోకాలును వంగును (ఫిలిప్పీ 2:9-11).

ఆ నామముననే మనకు రక్షణ కలదని అపొ.కా. 4:12 చెప్పుచున్నది. యేసు నామము ప్రాముఖ్యమైనదే కాకుండా మరియే నామమున మనము రక్షణ పొందలేము. ఆయన నామమును స్తుతించుట ఎంత మంచిదో! ఆయన నామమును ధరించుట ఎంత ఘనతయో! ఆయన నామమందు భద్రము చేయబడుట ఎంత దీవెనకరమో! ఆయన నామమునకు లోబడుకుండా యున్న వారికి కలుగు అవమానము ఎంత ఘోరమో! మనము ఆయన నామమును ప్రచురించి, ఘనపరచడానికి దేవుడు సహాయము చేయును గాక.

\- కిమ్ రోనెల్

# యేసుకు ఆరుమైళ్ళ దూరములో

## (Six miles from Jesus)

*-Jerry Bates*

యేసు క్రీస్తు జన్మించగా ఆయనను దర్శించుటకు తూర్పు దేశపు జ్ఞానులు వచ్చిన సంగతిని గూర్చి మనందరం ఎరిగియే యున్నాము (మత్తయి 2). ఈ జ్ఞానులను గూర్చి మనం పెద్దగా ఎరుగము. వారెవరో, ఎక్కడి నుండి వచ్చిరో మనం ఎరుగము. ఒక రాజు యొుక్క జననమును గూర్చిన సమాచారము వారికి ఏలాగు వచ్చినదో మనకు తెలియదు. మరియు ఆకాశమున ఉద్భవించిన నక్షత్రము యొక్క విశిష్టత వారి కేలాగు తెలియునో మనము ఎరుగము. అయినను సరే వారు యేసును ఆరాధించుటకు వచ్చిరని లేఖనముల నుండి మనం ఎరుగుదుము (మత్తయి 2:2). యూదులకు రాజుగా పుట్టిన వానిని వెదుకుచు వారు యెరూషలేముకు వచ్చిరి. వారడిగిన సమాచారమును బట్టి రాజైన హేరోదు బహుగా కలవరపడెను. అతడు భక్తి పరుడుకాదు, గాని ఆయనను గూర్చిన సమాచారము ఎక్కడ దొరుకునో అతడెరుగును. అతడు ప్రధాన యాజకులను, శాస్త్రులను సంప్రదించి క్రీస్తు ఎక్కడ పుట్టునో తెలిసికొనగోరాడు. "అందుకు వారు - యూదయ బేత్లెహేములోనే; ఏలయనగా యూదయ దేశపు బేత్లేహేమా. నీవు యూదా ప్రధానులలో ఎంత మాత్రమును అల్పమైన దానవు కావు; ఇశ్రాయేలను నా ప్రజలను పరిపాలించు అధిపతి నీలోనుండి వచ్చును అని ప్రవక్త ద్వారా వ్రాయబడి యున్నదని" తెలియ జేసిరి (మత్తయి 2:4-6). ఈ సంగతి తెలిసికొనగానే హేరోదు మిక్కిలి కలత జెంది బాలుడైన యేసును చంప యోచించాడు. యిది ఆశ్చర్యము కాదు.

అయితే ప్రధాన యాజకులు, శాస్త్రులు కూడ ఈ సమాచారమును బట్టి చలించినట్లు మనకు యేమీ కనబడదు. అది ఆశ్చర్యము. ఒకరాజు పుట్టునని వారెరిగి యుండిరి. ఆయన జన్మించు కాలమునకు సమీపములో వారున్నారని వారెరిగి యుండిరి. ఆయన ఎక్కడ జన్మించునో వారెరిగి యుండిరి. అయినను యూదులకు రాజైనవాడు జన్మించి యుండెనని తెలిసికొనియు వారేమియు చేయక యుండిరి. బేత్లేహేము యెరూషలేముకు ఆరు మైళ్ళ దూరములోనే యుండెను. రెండు మూడు గంటల వ్యవధిలో వారు కాలినడకను

అక్కడకు చేరుకొనవచ్చును.

బేత్లెహేము ఒక చిన్న పట్టణము మాత్రమే. గనుక వారు వినిన ఈ వదంతి అవునో కాదో తెలిసికొనుట చాల సులభమే. అయినను వారు యేమీ చేయలేదు. ఈ రెండు రకాల ప్రజల మధ్య యున్న వ్యత్యాసము చాల గొప్పది. రాబోవు చున్న రాజును గూర్చి జ్ఞానులకు ముందుగా తెలిసియున్నది యేమీ లేదు, గాని వారాయనను వెదికారు, జ్ఞాను లందరివలె ఆయన నారాధించారు, గాని యూదా మతగురువులైతే రాబోవుచున్న రాజును గూర్చి బాగుగా ఎరుగుదురు. గాని వారు యేమీ చలించలేదు, పుట్టిన ఆ రాజునొద్దకు జ్ఞానులను నడిపించుటకు వారిలో ఎవరు సహకరించలేదు, వారు తమ రాజుకు ఆరుమైళ్ళ దూరములోనే యుండిరి, గాని దానిని తెలిసికొనలేక పోయిరి. అంత దగ్గరిలో యున్నా, వారు చాల దూరమైపోయారు. జ్ఞానులయితే వందలాది మైళ్ళ దూరము ప్రయాణించి వచ్చి యేసును చూడగోరారు, గాని యూదుల మత గురువులు ఆరు మైళ్ళదూరము కూడ ప్రయాణించలేక పోయారు. ఎంత దగ్గిరో అంత దూరమై పోయారు!

యేసు యొక్క జ్ఞానమును గూర్చి మనం మూడు రకాల స్పందనను గమనించగలము, హేరోదు ఈర్ష్యతోను ఆగ్రహముతోను నిండుకొనియున్నాడు. యేసు యొక్క జననము అతని సింహాసనమునకు స్థానమునకు ప్రమాదము, అతని అధికారమునకు ఒక సవాలే. యేసు వారి జీవితంలో జోక్యము కలుగ జేసికొనకూడదని తలంచుచు హేరోదువలె ఆయనను చంపజూచు చున్నారు. యూదులవిషయానికొస్తే వారు యేసును గూర్చి పూర్తిగా ఉదాసీనులై యున్నారు. వారు తమ మతమును గూర్చిన వివరములలో మునిగిపోయి మెస్సీయను గూర్చి ఏ మాత్రము లెక్క చేయలేకపోయారు. క్రీస్తు వారికి యేమీ లెక్కలేదు. అది అట్లుంటే, జ్ఞానులైతే ఆయననారాధింపగోరారు. ఆయనకు బహుమతులు కూడా తెచ్చారు. రాజుగా ఘనపరచారు.

ఈ రెండు రకాల ప్రజల మధ్య యన్న తేడా యేమిటి? అది జ్ఞానము కాదు. ఎందువలననగా అందరి యొద్ద ప్రాథమిక సమాచారమున్నది. ఎవ్వరకీ ప్రత్యేకంగా గాక అందరికీ సమాన తరుణం ఇయ్యబడి యున్నది, గాని అదొక హృదయ సమస్య. అన్నింటిలోను హృదయమే సమస్య; ఏలయనగా మనం ఏలాగు స్పందిస్తామోయనునది నిర్ణయిం చేది హృదయమే. మార్గమధ్యలో ఎన్ని అవాంతరములున్నను మన హృదయం సరియైనదయితే యేసును గూర్చి మనం స్పందిస్తాము. యూదుల బోధకుడును, పరిసయ్యుడునగు నీకోదేము అనునతడు రాత్రివేళ యేసునొద్దకు వచ్చాడు. అప్పటికి అతడు యేసును గూర్చి పూర్తి

నిర్ధారణ బహుశ కలిగి యుండలేదు, గాని అతడింకా ఆయనను గూర్చి తెలిసికొనగోరాడు. యేసును చూచుటకు రాత్రివేళ పయనించుటకు అతడు వెనుకాడలేదు, గాని ఈ శాస్త్రులయితే యేసును చూచుటకు పగటి వేళ ఆరు మైళ్ళ దూరము వెళ్లుటకిష్టపడలేదు, వారి రాజు నిజముగా జన్మించాడో లేదో తెలిసికొనుటకు ఆసక్తిని వారు చూపలేదు.


మనలో ప్రతి వానికి వచ్చే ప్రశ్న; నేనేమి చేతును? అనేకులు యేసును ద్వేషిస్తారు, అసంఖ్యాకులు ఆయనను ఆయన బోధలను నిర్లక్ష్యము చేస్తారు. అయితే చివరకు వీరిద్దరు ఒకే స్థానములో యుంటారు. వీరిద్దరు సిద్ధపడకుండా ఒకానొక దినమందు యేసును కలిసి కొంటారు. అయితే ఎవడును యేసును నిత్యము నిర్లక్ష్యము చేయుజాలడు. ఏలయనగా ఒకానొక దినమందు, "నాతోడు ప్రతి మోకాలును నా యెదుట వంగును, ప్రతినాలుకయు దేవుని స్తుతించును అని ప్రభువు చెప్పుచున్నారు" (రోమా 14:11-12).

బైబిలు జ్ఞానము కలిగి, భక్తిపరులుగా యుండినను సత్యమును గ్రహించకుండుట సాధ్యమే. "ఆ దినమందు అనేకులు నన్ను చూచి - ప్రభువా ప్రభువా, మేము నీ నామమున ప్రవచింప లేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్ట లేదా? నీ నామమున అనేక అద్భుత ములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయు వారలారా నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును" అని యేసు చెప్పెను (మత్తయి 7:22-23). యిది హృదయ సంబంధమైన విషయం అని మరొకసారి గమనించగలము. ఈ ప్రజలు భక్తిపరులే. అయినను, యేసుకు వ్యక్తిగతంగా సమర్పించుకొనలేదు. గొప్ప పనులు చేయుచున్నట్లు నటించారే గాని యేసును వారెన్నడు ఎరుగలేదు.

శాస్త్రులు నిజానికి దేవుని రాజ్యమునకు దూరముగా లేరు. శాస్త్రులలో ఒకనితో "నీవు దేవుని రాజ్యమునకు దూరముగా లేవని" యేసు చెప్పగా అతడు యేసుతో ఏకీభవించాడు గాని వ్యక్తిగతంగా క్రీస్తుకు అతడు సమర్పించుకోలేదు. అతడెప్పుడైనా సమర్పించుకొన్నాడో లేదో మనకు తెలియదు. అయినను అతనివలెనేడు అనేకులున్నారు. నిజానికి వారు దేవుని రాజ్యమునకు దూరముగా లేరు. సూచన ప్రాయంగా ఆరు మైళ్ళ దూరంలోనే యున్నారు. అయినను మన మెంత దూరములో యున్నను మనస్థితి సమానమే. నశించిన స్థితిలో యున్నాము! హృదయపూర్వకముగా విధేయులైన వారే పరలోకములో ప్రవేశింతురు (మత్తయి 7:21). పరలోకములో ప్రవేశించుటకు ఆరుమైళ్ళదూరము అడ్డు రాకుండా చూచుకొనుము! - జెర్రీ బేట్స్

# యేసు క్రీస్తు యొక్క పరిచర్య
## (Ministry of Jesus)

*- Ronnie Gootam*



'సమస్తము దేవుని వలననైనది; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధాన పరచుకొని ఆ సమాధాన పరచు పరిచర్యను మాకు అను గ్రహించెను" (2 కొరింథీ 5:18).

**పరిచయము:**

1. అపొ. పౌలు తాను క్రీస్తు దాసుడనని పిలుచుకొనెను (ఫిలిప్పీ 1:1)

2. కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలో క్రీస్తు పరిచర్య యొక్క

విశేషలక్షణములను గూర్చి అతడు చెప్పాడు.

A. క్రీస్తు యొక్క పరిచర్య ఘనమైనది

B. క్రీస్తు యొక్క పరిచర్య పరిశోధింపబడిన యధార్థ పరిచర్య.

C. క్రీస్తు పరిచర్య నమ్మకత్వము గలది.

D. క్రీస్తు పరిచర్య శ్రమానుభవము గలది.

**క్రీస్తు యొక్క ఘనమైన పరిచర్య:**

1. ఆయన పరిచర్య పాత నిబంధన కంటె మరింత ఘనమైనది (2 కొరింథీ 3:7-9).

2. పాత నిబంధన తీసివేయబడెను గాని క్రొత్త నిబంధన మరింత మహిమ గలదిగా యుండును (2 కొరింథీ 3:11).

**క్రీస్తు పరిచర్య శోధింపబడిన యదార్థ పరిచర్య :**

1. క్రీస్తు పరిచారకులుగా మనం కుయుక్తిని విసర్జించాలి (2 కొరింథీ4:2).

2. మనం హింసింపబడుదుము, శ్రమలనొందుదుము గాని నాశనము గావించబడము (2 కొరింథీ 4:8-9).

3. మన శరీరములో యేసు యొక్క జీవితం ప్రదర్శింపబడాలి. (2 కొరింథీ 4:10).

**క్రీస్తు పరిచర్య నమ్మకత్వము గల పరిచర్య:**

1. భూమి మీద మన జీవితం చాలించిన తర్వాత పరలోక మందు మనకొక నివాసమున్నదనునది క్రైస్తవుని నిరీక్షణ (2 కొరింథీ 5:1).

2. పరలోక వస్త్రము ధరించుకొను కాంక్షగలవారము.

3. అందువలన పౌలు దేహమందు న్నను లేకపోయినను ప్రభువుతో యుందునని నమ్మకము కలిగియుండెను (2 కొరింథీ 5:8).

**క్రీస్తు పరిచర్య సమాధానపరచునది:**

1. క్రీస్తు పరిచర్యలో అనేక శ్రమలు కలుగవచ్చును (2 కొరింథీ 6:4).

2. కొన్ని సార్లు దుఃఖము సంభవించినను, మనం ఎల్లప్పుడు సంతోషముగా యుండాలి (2 కొరింథీ 6:10).

**ముగింపు:**

క్రీస్తు పరిచర్య మహిమ గలది.

క్రీస్తు పరిచర్య శోధింపబడినది, యధార్థమైనది.

క్రీస్తు పరిచర్య సమాధాన పరచునది

క్రీస్తు పరిచర్య శ్రమలననుభవించునది.

**– రోనీ గూటం**

# యేసు ప్రభువు చేయని అద్భుతములు

## (Miracles Jesus did not perform)

*- Randy Vaughn*



యేసు జీవిత చరిత్రను తెలియ జేయు నాలుగు సువార్తలు ఆయన చేసిన 37 ప్రత్యేక అద్భుతములను గూర్చి తెలియ జేస్తాయి. ఆయన మన మధ్య పరిచర్య చేసిన కాలములో కొన్ని రొట్టె ముక్కలతో వేల కొలది జనులకు ఆహారము పెట్టారు. తుఫానును గద్దించి నిమ్మళింప జేసారు, నీళ్లపై నడిచారు. ఆయన కుంటి వారిని, గ్రుడ్డి వారిని, చెవిటి వారిని బాగు చేసారు. చనిపోయిన వారిని సయితము లేపారు.

యేసు చేసిన అద్భుతములను పఠించి ధ్యానించుట ద్వారా మనం ఎంతో నేర్చుకొనగలము. అయితే యేసు చేయని కొన్ని అద్భుతములను గూర్చి ఇప్పుడు పరీక్షించుదము. ఫలాని అద్భుతము చేయవలెనని కొందరు ఆయనను కోరగా అట్లు చేయుటకు ఆయన నిరాకరించారు.

అరణ్యములో ఆయన ఉపవాస ముండిన తరువాత యేసు సాతానుచే శోధింపబడ్డారు. అపవాది ఆయనతో,

"నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపింపుమని" చెప్పాడు. అట్లు చేస్తే ఆయనశక్తిని దుర్వినియోగం చేసినట్లగును గనుక "మనుష్యుడు రొట్టెవలన మాత్రము జీవింపడుగాని దేవుని నోటినుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును అని వ్రాయబడి యున్నదని" చెప్పి ఆయన వానిని నిరాకరించారు (మత్తయి 4:3-4).

సమరయంలో ఒక గ్రామము ఆయనను చేర్చుకొన లేదు. "ఆయన శిష్యులైన యాకోబును యోహాను అది చూచి, ప్రభువా, ఆకాశమునుండి అగ్ని దిగి వీరిని నాశనము చేయునట్లు మేము ఆజ్ఞాపించుట నీకిష్టమా అని ఆయన నడుగగా ఆయన వారి తట్టు తిరిగి వారిని గద్దించెను" (లూకా 9:51-54). "మరియు మీరు ఎట్టి ఆత్మగలవారో మీరెరుగరు. మనుష్య కుమారుడు మనుష్యుల ఆత్మను రక్షించుటకే గాని నశింపజేయుటకు రాలేదనెను".


గెత్సెమనేలో యేసునుబంధించుటకు జన సమూహములు రాగా యేసు పేతురుతో, "ఈ సమయమున నేను తండ్రిని వేడుకొనలేననియు వేడుకొనిన యెడల ఆయన పండ్రెండు సేనా వ్యూహములకంటె ఎక్కువ మంది దూతలను ఇప్పుడే నాకు పంపడనియు నీవనుకొను చున్నావా?" యని అడిగెను (మత్తయి 26:51-54). యేసు చేయని అద్భుతము ఇదొకటి.

ఆయనకు తీర్పు జరుగుచున్న సమయములో ఆయన అద్భుతములు చేయవలెనని ఆయన శత్రువులు ఆయనను రెచ్చగొట్ట ప్రయత్నించిరి గాని ఆయన వారి కోరికమన్నించలేదు, వారి యొక్క దుష్టకోరికలను సంతృప్తి పరుచుటకాయన శక్తి ఉద్దేశించబడలేదు (మత్తయి 26:67-68; లూకా 23:8-9).

చివరగా ఆయన సిలువ మీద వ్రేలాడుచుండగా, "నీవు దేవుని కుమారుడవైతే సిలువ మీద నుండి దిగుమని" ఆయన శత్రువులు ఆయనను దూషించిరి (మత్తయి 27:40). ఆయన దేవుని కుమారుడే. ఆయనకు అట్టి శక్తి యున్నది. గాని యితరులు జీవించునట్లు ఆయన మరణించుటకు ఎంచుకొన్నారు.

క్రొత్త నిబంధనలో యేసు యొక్క అద్భుతములను స్టడీ చేస్తే ఆయన తన్ను గూర్చి చెప్పుకొన్నవి, అపొస్తలులు చెప్పినవి యథార్థమని రుజువగును (యోహాను 20:30-31). ఆయన దేవుని కుమారుడని ఆయన క్రియలు సాక్ష్యమిచ్చుచున్నవి (హెబ్రీ 2:1-4). ఆయన చేయని అద్భుతములు కూడ ఆయన నిజముగా దయగల దేవుని కుమారుడని రుజువు చేయుచున్నవి!

- రేండీ వాన్



# యేసు యొక్క బలి యాగము

# (The Sacrifice of Jesus)

***- Andrew House***



నీవు ఏదో ఒక టైమ్‌లో యేసు యొక్క బలియాగమును గూర్చి వినియే యుందువు. నేను యేసు యొక్క బలియాగమును గూర్చి ఆలోచించునప్పుడు ఆయన సిలువపై మరణించుటను గూర్చి ఆలోచింతును. ఈ లోకాన్ని రక్షించడానికి ఆ ఘడియలలో ఆయన చేసిన దానినంతటిని ఊహించుటకు నాకు జ్ఞానము చాలదు. ఆయన బలియాగాన్ని పూర్తిగా అర్థం చేసికొనుటలో మనందరం చాలామట్టుకు విఫలమయ్యాము. అందు విషయమై నిందార్హులమే.

యేసును పట్టుకొనడానికి జన సమూహమును నడిపించుచు ఇస్కరియోతుయూదా మత్తయి 26:47లో మనకగుపడ్డాడు. యేసును పట్టుకొనడానికి ఆయుధములతో వచ్చిన జనసమూహము అవుసరమా? కాదని మనకు తెలుసు. యేసు నేరస్థుడు కాదు. ఆయన ఏ పాపము చేయలేదని I పేతురు 2:21-22 చెప్పుచున్నది. నిరపరాధిని అపరాధివలె లాక్కొని వెళ్లడం ఎంత అవమానకరమో! అయినను తన్ను తాను రక్షించుకొనుటకు యేసు ఏమి చేయలేదు. అదంతా దేవుని సంకల్పమే.

ప్రధాన యాజకులు పెద్దలు యేసుపై అబద్ధ సాక్షులను సృష్టించారని మత్తయి 26:59-60 చెప్పుచున్నది. యూదుల సమాజమందిరము యేసును నేరస్థుడని నిర్ధారించుటకు, ఆయనకు మరణ శిక్షవిధించుటకు కూడివచ్చిరి. తీర్పును పునర్విచారణ చేయాలని చాలమంది కోరుకొంటారు, గాని యేసు అట్లు కోరలేదు. అదంతా దేవుని సంకల్పము గనుక ఆయన మౌనము వహించారు.

మత్తయి 27వ అధ్యాయములో ప్రధాన యాజకులు పెద్దలు యేసును పిలాతునొద్దకు తీసుకొని వచ్చారు. రోమా ప్రభుత్వ ఆమోదము లేకుండా వారు మరణ శిక్షను అమలు పరచలేరు. రోమా గవర్నయిున పిలాతు ఆ కేసును సరిచేయడానికి తగిన అధికారము గలవాడు. ఆయన ఏ నేరము చేయలేదని తెలిసికొనిన తరువాత యేసును విడుదల చేసే అధికారము అతడు కలిగి యుండెను. గాని పిలాతు జన సమూహమును సంతోష పెట్ట జూచాడు; జన సమూహముకు ఒక సూచన చేసాడు. వారి ఆచార ప్రకారము అతడు వారికొక ఖైదీని విడుదల చేయుదునని వాగ్దానము చేసాడు (మత్తయి 27:15). యేసునా? బరబ్బానా? వారిలో ఒకిరిని వారు కోరుకోవలెనన్నాడు. బరబ్బాను విడుదల చేయునట్లు ప్రధాన యాజకులు, పెద్దలు జనసమూహమును రెచ్చగొట్టారు. యేసు యొక్క పరిస్థితి ఆలోచించు, ఆయనకు బదులు జన సమూహము ఒక నరహంతకుని విడుదల కోరారు!

మత్తయి 27:26లో యేసను కొరడాలతో కొట్టబడ్డారు. ఈ కొరడా తాడుల అంచుకు ఇనుప ముక్కలతో చేయబడిన కొక్కెలుండేవి. వాటితో నేరస్థుని వీపుపై కొట్టే సరికి వీపు చారలుగా చిట్లి రక్తము ప్రవహించేది. ఈ గాయములు గల వీపు పై యేసు తన సిలువ నెత్తికొని వెళ్లుట గమనించుము.

మత్తయి 27:27-31లో యేసును సిలువ వేసే సైనికులు తమ బాధ్యతను స్వీకరించారు. ఆయనను ఆరాధించు చున్నట్లు వారును నటించారు, హేళన చేసారు. ఆయన ముఖముపై ఉమ్మివేసారు, గుద్దారు. ఇదంతయు ఆయనను కించపరచడానికి చేసారు.

ఇదంతా చేసిన తరువాత వారు బరువైన సిలువను ఆయన వీపుపై మోపి దానిని ఆయనచేత మోయించారు. దానిని మోయలేక ఆయన సొమ్మసిల్లారు. చివరకు గమ్యస్థానము చేరుకొనిన తరువాత వారాయనను సిలువ వేసారు. ఆయన బలియాగ శిఖరము సిలువ వేయబడుట. అయితే ఆయన సిలువ వేయబడుటకు కారణమయిున సంగతులన్నియు మనము గమనించాలి.

పాపములేని దేవుని కుమారుడైన యేసు, మన పాపముల నిమిత్తము సిలువ వేయబడుట మానవ చరిత్రలో జరిగిన గొప్ప బలియాగము. ఆయన మన కొరకు చేసిన త్యాగమును గ్రహించుకొని అత్యంత కృతజ్ఞత కలిగి యుండాలి!


– ఏంద్రూ హవుస్



# సంగ్రహముగా రక్షణ

## (Salvation Summarised)

*-Louis Rushmore*



బైబిలు బోధించు మానవ రక్షణ సంకల్పమును మనము సంక్షిప్తముగా ఒక్క చిన్న లేఖన భాగములో 6 మాటలలో చెప్పుకొనవచ్చును. క్రైస్తవేతరులు రక్షింపబడు రక్షణ సంకల్పమును గూర్చి బోధించు అనేక లేఖన భాగములు మనము చూచుకొనవచ్చును. గాని ఒక చిన్న వాక్యభాగములో కేవలం 6 మాటలలో ఇకడు ఎట్లు రక్షింపబడునో క్రొత్త నిబంధన వివరించుచున్నది.

అంతేకాకుండా ఆ మాటలు చెప్పిన యేసుక్రీస్తుకు ఇహమందును పరమందును సర్వాధికారమీయబడియున్నది (మత్తయి 28:18). మార్కు 16:16 లో మన ప్రభువును రక్షకుడైన యేసు క్రీస్తు ఇట్లు చెప్పారు: “నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును''. ఇంతగొప్ప రక్షణను ఇంత సింపుల్‌గా ప్రభువు బయలుపరచుటలో మనము ఆశ్చర్యపడుదుము. ఆయన సింపుల్‌గా 1+2=3 అని చెప్పినట్లు చెప్పారు. నమ్మిక+బాప్తిస్మము=రక్షణ! రక్షణ సంకల్పము ఇంతకంటే సింపుల్‌గా యుండనేరదు. దీనిని ఎవరైనను అర్థము చేసికొనగలరు.

యేసు చెప్పిన మాటలకును అపొస్తలులు వ్రాసిన లేఖనములకు

వ్యత్యాసమున్నట్లు కొందరు తప్పుగా భావిస్తారు. నిజానికి తండ్రియైన దేవుడు, పరిశుద్ధాత్ముడు కూడ మన ప్రభువు చెప్పిన మాటలకును (యోహాను 12:49-50), క్రొత్త నిబంధన లేఖకుల మాటలకును వెనుక యున్నారు (మత్తయి 10:19-20). "ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగ లేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి"(2 పేతురు 1:21).

అందువలన "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును" అని మార్కు 16:16లో యేసు చెప్పిన మాటలు ప్రాముఖ్యము. యేసు క్రీస్తు మించిన అధికారి మరి యెవడు లేడని ప్రతివారు తెలిసికొనవలసి యున్నది.

**"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడునని"** యేసు చెప్పిన మాటలు నిర్వివాదాంశమైనను, యేసు యొక్క మాటలను కొందరు భిన్నముగా చదువుదురు. "నమ్మి రక్షింపబడినవాడు బాప్తిస్మము పొంద వచ్చునని" వారా మాటలను తారు మారుగ చెప్పుదురు. దేవుని కుమారుడు అట్లు చెప్పనే లేదు ! ఈ వ్యత్యాసమును గూర్చి ఆలోచించుము. మానవుల బోధలు ప్రభువు మాటలకు భిన్నముగా యున్నవి!

ఒక దినమందు ప్రతివాడు యేసు క్రీస్తు సింహాసనము యెదుట నిలబడి తన ప్రతి క్రియకు తీర్పులో జవాబియ్య వలసి వచ్చును. "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరము క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలెను" (2 కొరింథీ 5:10).

మత్తయి 7:21-23లో యేసు క్రీస్తు తీర్పు దృశ్యాన్ని ఇట్లు వర్ణించారు: "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి – ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? యని చెప్పుదురు. అప్పుడు – నేను మిమ్మును ఎన్నడు ఎరుగను. అక్రమము చేయు వారలారా, నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును".

గమనించదగిన విచారమేమంటే, ఈ అక్రమకారులు ప్రభువుతో వాదించు చున్నట్లున్నారు, గాని అది పనిచేయలేదు. వీరు నిష్కపటులే కావచ్చును గాని పరలోకములో ప్రవేశింతుమనే నిరీక్షణతో తీర్పునకు వచ్చుసరికి వారికి నరక ద్వారములు చూపించబడ్డాయి. ఎంత విచారము!

అదే రీతిగ కొందరు మార్కు 16:16ను తారుమారు చేసిబోధించే వారు కూడ అదే పరిస్థితిలో యుందురు. బంధువులు, మిత్రులు, మతనాయకులు ప్రభువుతో బేరమునకు దిగవచ్చును. ప్రభువా, ప్రభువా మేము ఫలాని విషయమై చీట్లు వేసాము. నీ పనిచేసాము అని వారు చెప్పవచ్చును. నమ్మి రక్షణ పొందిన వాడు బాప్తిస్మము పొంద వచ్చునని మెజారిటీ తీర్మానము చేసామని వారు చెప్పవచ్చును. అయితే అది కూడ వారికి పని చేయదు. ప్రభువు "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింప బడును" అను ఆజ్ఞలకు మార్పులేదని వారికి చెప్పును.

**"నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడునని"** మన ప్రభువును, రక్షకుడైన యేసు క్రీస్తు చెప్పెను. ఈ వర్తమానము క్రైస్తవేతరులకు ఇయ్యబడెను. వారు దేవుని బిడ్డగా ఎట్లు కాగలరో వారికది తెలియ జేయును. వారి పాపములు ఎట్లు క్షమింపబడునో అందులో తెలియ జేయబడినది. అయితే క్రైస్తవుల జీవితంలో ప్రవేశించు పాపములు క్షమించబడు విధానమును ఇతర లేఖనభాగములు తెలియ జేయుచున్నవి. క్రొత్తగా క్రైస్తవుడైన గారడీవాడైన సీమోను పాపము చేయగా, అతనితో అపొ. పేతురు, "నీ చెడుతనము మానుకొని మారు మనస్సు నొంది ప్రభువును వేడుకొనుము; ఒకవేళ నీ హృదయాలోచన క్షమించబడవచ్చునని" చెప్పెను (అపొ. కా. 8:22). అపొ. యెహాను కూడ క్రైస్తవుల జీవితములోపాపములు క్షమించబడు విధానము ఇట్లు తెలియ జేసాడు. "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" (I యోహాను 1:9).

క్రైస్తవ యుగములో జీవించు మనకు క్షమాపణ చట్టములు రెండున్నవి. ఒకటి క్రైస్తవులకు, రెండవది క్రైస్తవేతరులకు. క్షమాపణ విషయమై క్రైస్తవులకు వర్తించు చట్టమును క్రైస్తవేతరుడు తనకు వర్తింపజేసికొనకూడదు. అదేరీతిగా క్రైస్తవుడు పాపము చేసినప్పుడు పాప క్షమాపణ కొరకు బాప్తిస్మము పొందనక్కర్లేదు. లేఖనములను సరిగ వర్తింపజేసుకొనుట ద్వారా క్రైస్తవేతరులు, క్రైస్తవులు కూడ రక్షింపబడవచ్చును. "దేవుని యెదుట యోగ్యుని గాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను సత్యవాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరుచుకొనుటకు జాగ్రత్తపడుము" ( 2 తిమో 2:15).

**– లూయిస్ రష్మోర్**

# రోమా పత్రికలో సువార్త
## (The Gospel in Romans)

రోమీయులకు వ్రాయబడిన పత్రిక దేవుని సువార్త పుస్తకము. ఈ పత్రిక ప్రారంభములో పౌలు తన్ను తాను పరిచయం చేసుకొనుచు దేవునిచే అతడెందుకు ప్రత్యేకింపబడ్డాడో తెలియ జేసాడు (రోమా 1:1-2). సువార్తను గూర్చి అతడనేక సంగతులను వక్కాణించాడు. ఆ సువార్తను ప్రకటించుటకతడు పిలువబడ్డాడు.

1. మొదటిగా ఆ సువార్త దేవునిది (రోమా 1:1;I కొరింథీ1:18-25; గలతీ 1:11-12).
2 రెండవదిగా అది ముందుగనే ప్రవచింపబడినది గనుక ఊహించలేనట్టిది కాదు. ప్రవక్తలచే ముందుగనే ప్రవచింపబడినది (రోమా 1:2)
3. సువార్తను గూర్చిన వాగ్దానములు, ప్రవచనములు లేఖనములలో అగుపడును (రోమా 1:2; 3:21; (I పేతురు 1:10-12).
4. ఇప్పుడది పరిపూర్ణముగా బయలుపరచబడినది (రోమా 10:25-26).
5. అది క్రీస్తును గూర్చినట్టిది (రోమా 1:3).
6. అది ధృడపరచబడినది (గలతీ 1:11-12; హెబ్రీ 2:3-4)
7. అది రక్షించుటకు దేవుని శక్తియైయున్నది (రోమా 1:16).
8. ప్రజలు విశ్వసించునట్లు అది ప్రకటింపబడవలెను (రోమా 1:16; 10:14-17).
9. దానిని తప్పక విశ్వసించాలి (రోమా 1:16)
10. విశ్వాసము విధేయతకు నడిపించబడాలి (రోమా 1:5; 15:18; 16:19, 26)
11. ఆ సువార్త అందరికీ (రోమా 1:5;16:26).
12. ఆ సువార్త ద్వారా దేవుడు ప్రజలను పిలుచుచున్నారు, లోకము నుండి వారిని వేరు పరుచుచున్నారు (2 థెస్స 2:14; రోమా 1:7; యోహాను 17:17).
13. మనుష్యులను నీతిమంతులనుగా చేయు దేవుని మార్గము దానిలో బయలు పరచబడి యున్నది (రోమా 1:16-17;3:21-26; 10:1-4).

14. ఆ సువార్తనే మనము గట్టిగా చేపట్టుకొని యుండవలెను (I కొరింథీ 15:1-5).

సువార్తలోని వాస్తవములను ఇప్పుడు పరిశీలింతుము:

**నమ్ముటకు వాస్తవములు**

సువార్తలో మనము నమ్మవలసిన వాస్తవములు క్రీస్తుపై కేంద్రీకృతమై యున్నవి. ఆయన దేవుని కుమారుడు (రోమా 1:3-4; అపొ.కా 9:19, 22; గలతీ 1:3-5, 22-24). ఈ వాస్తవములన్నీ క్రీస్తును గూర్చి యున్నవి. క్రీస్తే మన పాపముల విషయమై చనిపోయెను, సమాధిచేయబడెను, మూడవ దినమున తిరిగి లేచెను (I కొరింథీ 15:1-3).

**విశ్వసించుటకు గల కారణములు**

సువార్తలో నమ్ముటకు ఆయన మరణ, సమాధి, పునరుత్థానముల వాస్తవములే గాక, అట్లు విశ్వసించుటకు గల కారణముల కూడా ఇమిడి యున్నవి. మొదటిగా అది ప్రవచింపబడెను (రోమా 1:2; 3:21;16:25-27; I పేతురు 1:10-12; 2పేతురు 1:19-21; అపొ.కా 24:14; 28:23; 26:22-23). రెండవదిగా, ఆయన గంభీరమైన మహిమకు అపొస్తలులు ప్రత్యక్షసాక్షులు (2 పేతురు 1:16-18). మూడవదిగా క్రీస్తు మృతులలోనుండి తిరిగి లేపబడెను. పునరుత్థానమును గూర్చి ముందుగానే ప్రవచింపబడెను. మరియు అపొస్తలులు పునరుత్థాతుడైన క్రీస్తుకు ప్రత్యక్ష సాక్షులు (రోమా 1:14; I కొరింథీ 15:3-8; యెషయా 53; అపొ.కా 4:31). నాల్గవదిగా అది అద్భుతముల ద్వారా స్థిరపరచబడెను (I కొరింథీ 2:4-5; రోమా 15:18-19; హెబ్రీ 2:3-4).

**అధిపతి యొక్క ఆజ్ఞలు**

సువార్తలో విధేయత చూపించవలసిన ఆజ్ఞలున్నవి. ఆ యాజ్ఞలను సర్వాధిపతి యైన దేవుడే జారీ చేసారు. ఆయన యేసు క్రీస్తు. సువార్త ద్వారా విధేయత చూపు విశ్వాసము జనింపజేయబడాలని దేవుడు కోరుచున్నారు (2 థెస్స 1:8; I పేతు 4:17). అయితే క్రీస్తు యొక్క మరణ సమాధి పునరుత్థానములకు మనము ఎట్లు విధేయత చూపించగలము? అది పౌలు ద్వారా పరిశుద్ధాత్ముడు బయలు పరచిన విశ్వాస క్రమమునకు విధేయత చూపుట ద్వారా సంభవించును (రోమా 6:17-18;25), ఇట్లు సువార్తకు లోబడుట ద్వారా మనము నూతన జీవనము లోనికి ప్రవేశింతుము, దానిలో మనము నిలిచియుండాలి (రోమా 6:1,8,4,9,12-13,22). విమోచింపబడినవారు క్రొత్త జీవితము జీవించాలి (తీతు 2:11-14).

**హెచ్చరిక పాటించాలి**

అవిధేయతను గూర్చి, నిర్లక్ష్యమును

గూర్చి సువార్త హెచ్చరికలనిచ్చు చున్నది (హెబ్రీ 2:1-2; I పేతురు 4:17; 2 థెస్స 1:8). పాపమునభ్యసించువారి మీదకి దేవుని తీర్పువచ్చును. ఆయనకు అవిధేయులైనవారి మీదికి దేవుని తీర్పు వచ్చును. ఆయనకు అవిధేయులైన వారి మీదికి ఆయన ఉగ్రత వచ్చును (రోమా 2:2-11). ఇశ్రాయేలీయుల అవిధేయత వలన వారిపైకి వచ్చిన దేవుని తీర్పు విశ్వాసములో మనము పాపమువైపు తిరిగి దానిలో కొనసాగిన యెడల దాని యొక్క పంటను కోతుము (రోమా 6:16,23; Iపేతురు 4:17; హెబ్రీ 3:6),

**అనుభవించుటకు వాగ్దానములు**

సువార్తతో ముడివడిన అనేక వాగ్దానములున్నవి. మొదటిగా పాపక్షమాపణ, పరిశుద్ధాత్మయను వరము వాగ్దానము చేయబడినవి (అపొ.కా 2:38), రెండవదిగా, మనము సహించగలిగిన దానికంటే ఎక్కువగా శోధించబడము ( I కొరింథీ 10:13), మూడవది, దేవునితో నిత్యజీవమనే వాగ్దానము ( I పేతురు 1:3-9).

**సువార్తలో నిరీక్షణ**

మనము రక్షింపబడిన నిరీక్షణ సువార్తలో యున్నది. మనము యేసు రక్తము వలన రక్షింపబడితిమి. అయితే నిరీక్షణ వలన కూడ మనము రక్షింపబడితిమి. నిత్య విశ్రాంతి యొక్క నిరీక్షణ శోధనల ఘడియలో మనలను ఆదుకొనును (రోమా 8:18-25; 2 థెస్స 1:5-10; I పేతురు 1:3-9). సువార్త వలన మనకు కలుగువీటన్నిటిని బట్టి మనము కృతజ్ఞత కలిగి యుండాలి (2 తిమో 1:10).

సువార్తలోని వాగ్దానములు, హెచ్చరికలు మనకు ప్రోత్సహమిచ్చును. మనము పాత్రులము కాకపోయినను దేవుడు మనలను ఎంతో ప్రేమించి క్రీస్తును మనకొరకు బలియిచ్చారు (రోమా 5:6-10; యోహాను 3:16), ఆయన ప్రేమకు మనము ప్రేమతో స్పందించాలి ( I యోహాను 4:9-21), పాపమువలన కలుగు పర్యవసానము యొక్క భయము కూడ మనము విధేయులవై జీవించునట్లు సహాయపడును (హెబ్రీ 4:1-3,11).

దేవుని కుమారుడైన క్రీస్తు చుట్టూ సువార్తయున్నది. అది వేదాంతులు అల్లిన సిద్ధాంతముకాదు. అది దేవుడు యేసు క్రీస్తు ద్వారా మనకు అనుగ్రహించిన ప్రత్యక్షత. క్రీస్తులో సత్యము తెలియ జేయబడినది. ఆయనే మార్గము, సత్యము, జీవమై యున్నారు. ఆయనే మన ప్రభువైన యేసు క్రీస్తు (రోమా 1:4). మనము ఆయనను ప్రభువని పిలిచి చెప్పినట్లు చేయకుండా యుండరాదు (మత్తయి 7:21; లూకా 6:46). ఆయన మన విమోచకుడు మరియు ఆయన లోనే రక్షణ యున్నది (రోమా 3:21-27; అపొ.కా 4:12).

# సువార్తకు లోబడుట యనగా అర్థమేమిటి?

## (What does it mean to obey the Gospel?)

*-Dennis Gulledge*

సువార్తకు లోబడుటను గూర్చి తరుచు మనము చెప్పుచుందుము దాని యర్థమేమిటి? అది క్రీస్తు సంఘములు వాడే పదమా? బైబిలు దానిని గూర్చి బోధించుచున్నదా? అట్లయితే మనము సువార్తకు ఎట్లు లోబడుదుము?

సువార్త యనగా యేసు మన పాపముల నిమిత్తము మృతి బొందెను, సమాధి చేయబడెను, మూడవ దినమున తిరిగి లేచెను యను వాస్తవములు (I కొరింథీ 15:1-3). మనము సువార్తకు ఎట్లు లోబడగలము? పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "మీరు పాపముకు దాసులై యుంటిరి గాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడిన వారై పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి. ఇందుకు దేవునికి స్తోత్రము" (రోమా 6:17-18). ఈ విధేయత వలన వారి గత జీవితములో మార్పు సంభవించినది. గతంలో వారు పాపమునకు దాసత్వము చేసిరి గాని ఇప్పుడు నీతికి దాసులైరి. నీతికి దాసుడైనవాడు క్రీస్తుతో కూడ నీటిలో బాప్తిస్మము పొంది (పాతిపెట్టబడి) నూతన జీవితము జీవించుటకు తిరిగి లేచినవాడు. యిది ఒక ఉపదేశక్రమము, దానికిలోబడుటయే సువార్తకు లోబడుట.

గతంలో సువార్తకు లోబడుటయే గాక, ఆ విధేయతను మనము కొనసాగించుచు యుండాలి (I యోహాను 1:7). మన జీవితాంతము వరకు సువార్తకు లోబడుచూనే యుండాలి. పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి మరియు మీ అవయవ ములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి. అయితే మృతులలోనుండి సజీవులమనుకొని మిమ్మును మీరే దేవునికి అప్పగించు కొనుడి. మీ అవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి" (రోమా 6:12-13). గనుక సువార్తకు లోబడుట జరుగుచుయుండే ప్రక్రియ. మనము చేయని పనులలోను, చేసే పనులలోను అది గోచరమగును.

- డెన్నిస్ గుల్లెడ్జ్

# నీరు ప్రాముఖ్యము

## (Water is Important)

***-Marshall Keeble***

మానవుని జీవితంలో నీరు చాల ప్రాముఖ్యము. దేవుడు మొదట నీటిని చేసారు. తదుపరి నేలమంటితో మానవుని సృజించారు. నీరు లేకుండా మన్ను ముద్ద అవ్వదు. నీటిలో శక్తియున్నది.

కారుకు నీరు అవుసరం. ఆ నీటిలో శక్తియున్నది. నీవు దీనిని నమ్మకపోతే నీ కారులో రేడియేటర్ లేకుండా ప్రయాణించి చూడు. కొంత సేపటికి నీ కారు కాలిపోవును. నీరు లేకుండా ఎవనినైనా పరలోకం పంపుటకు ప్రయత్నించు, అతడా కారు వలె కాలిపోవును. నీరు లేకుండా పరలోకానికి వెళ్ళేదం అనుకొంటే, అట్టి సంఘము కాలి బూడిదయైపోవును.

బాప్తిస్మము పొందకముందే రక్షింపబడితిమని కొందరు చెబుతారు. "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును" అని యేసు క్రీస్తు చెప్పారు (మార్కు 16:16). బాప్తిస్మము పొందకముందే రక్షింపబడితినని నీవు చెప్పుకొన తగదు, ఏలయనగా అది దేవుడు అబద్ధికుడని చెప్పిన యట్లగును. మానవుడు అబద్ధికుడు గాని దేవుడు ఎన్నడు అబద్ధికుడుకాడు.

మనుష్యుడు ముందు రక్షింపబడి తదుపరి బాప్తిస్మము పొందునని కొందరు చెబుతారు. శుభ్రముగా యున్న బట్టలను ఎవరు మరల ఉదుకరు. గృహిణులెవరు కూడ మంచి బట్టలను ఉదుకరు. ఎవరైనా మురికి బట్టలనే ఉదుకుతారు. మానవుడు పాపపు మురికిని ఉదుకుకొనుటకు బాప్తిస్మము పొందాలి. అతడు శుభ్రము చేయబడాలి.

సువార్తలో మింగవలసిన అయిదు మాత్రలున్నాయి. అవి దేనినయినా బాగుచేస్తాయి. మొదటి మాత్ర సువార్తను వినుము, రెండవది విశ్వసించుము, మూడవది మారుమనస్సు పొందుము, నాల్గవది యేసు దేవుని కుమారుడని ఒప్పుకొనుము, ఐదవది బాప్తిస్మము పొందుము. వీటిని నీటి ద్వారా సేవించుము. అప్పుడు నీ పాపపు రోగము కుదుటబడును!

**– మార్షల్ కీబుల్**



# క్రైస్తవ ఆరాధనలో వాద్యముల సంగతి యేమిటి?
## (What about Instrumental Music in Christian Worship?)

***-Louis Rushmore***

**సంఘము క్రీస్తుకు చెందినది (మత్తయి 16:18; రోమా 16:16)** గనుక యేసు క్రీస్తు చెప్పినట్లు నడుచుకొనే బాధ్యత కలిగియున్నది. సువార్త యుగములో జీవించుచున్నవారు మోషేను, పాత నిబంధన ప్రవక్తలను గాక యేసు క్రీస్తు మాటలను గైకొనవలెను. యేసు రూపాంతరము పొందినప్పుడు తండ్రియైన దేవుడు ఈ వాస్తవమును వక్కాణించెను. "ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నే నానందించుచున్నాను, ఈయన మాట వినుడి" యని ఆయన చెప్పెను (మత్తయి 17:5).

యేసు రూపాంతరము పొందినప్పుడు ధర్మశాస్త్రమునిచ్చిన మోషేయు, ప్రవక్తల ప్రతినిధియైన ఏలియాయు యేసుతో సంభాషించుచుండిరని గుర్తుంచుకొనుము. గనుక తండ్రియైన దేవుడు, మోషేను ప్రవక్తలను గాక నా కుమారుడు యేసుమాటలను వినుడియని ప్రాముఖ్యముగా చెప్పెను. తన పరిచర్య కాలములో యేసు తన ప్రాముఖ్యతను ఇట్లు ఉద్ఘాటించెను: "నన్ను నిరాకరించి నామాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48).

తదుపరి యేసు క్రీస్తు క్రొత్త నిబంధనకు మధ్యవర్తియు ధర్మశాస్త్రము నిచ్చినవాడు నాయెను (హెబ్రీ 9:15; యాకోబు 4:12). అందువలన మానవ కల్పిత ఆజ్ఞల వలన దేవుని ఆజ్ఞలను తారుమారు చేయువారిని ఆయన ఖండించుటలో ఆశ్చర్యము లేదు (మత్తయి 15:9). అపొస్తలుడైన పౌలు కూడ అసత్య సువార్తలను, దేవుని చిత్తమును బట్టిగాక, మానవ చిత్తమునకు విధేయత చూపుటను ఖండించెను (గలతీ 1:6-9; కొలస్స 2:23). అందువలన దేవుడాజ్ఞాపించిన దేదో తెలిసికొనుటకును, ఆరాధనలో ఆయన అనుమతిబడసిన సంగీతమును గూర్చి తెలిసికొనుటకును క్రొత్త నిబంధనలో మనము వెదకాలి.

**నేటి ఆరాధనలో దేవుడు కోరు సంగీతమును గూర్చి పాత నిబంధనలోను, పరలోకములోను వెదకుట సరికాదు:** ఇప్పుడు జీవించుచున్న ప్రజలకు పాత నిబంధనకు బదులు క్రొత్త నిబంధన ఇయ్యబడి యున్నది. అది ఎత్తివేయ

బడింది (2 కొరింథీ 3:6-11), అడ్డము లేకుండా సిలువకు మేకులతో కొట్టివేయ బడినది (కొలస్స 2:14), అది తీసివేయబడినది (ఎఫెసీ 2:15), నేడు జీవించుచున్న వారు పాతనిబంధన నుండి విడుదల చేయబడి యున్నారు, దానిలో పది ఆజ్ఞలు కూడ యున్నవి (రోమా 7:6-7), మరీముఖ్యముగా క్రొత్తనిబంధన శ్రేష్టమైనది (హెబ్రీ 8:6-7). **అందువలన నేడు ఆరాధనలో దేవుని అనుమతి బడసిన సంగీతమును గూర్చి పాతనిబంధనలో వెదుకరాదు.**

క్రైస్తవ యుగములో పరలోకములో యేమి జరుగునో, లేక జరుగబోవునో యనునది సరికాదు. క్రైస్తవ యుగములో దేవుని అనుమతిని గూర్చి వెదుకునప్పుడు పరలోకములో జరుగు సంగతులను చూపిస్తు కొందరు సమర్ధించుకొంటారు. ప్రతివాడు తాను జీవించిన నిబంధన కాలమును బట్టి దాని ప్రకారము తీర్పు పొందును (ప్రక 20:12-15). గనుక పరలోకములో వాడబడినట్లున్న వాద్యములను గూర్చిన లేఖన భాగములు క్రైస్తవ యుగములో ఆరాధనలో వాటి ఉపయోగమును గూర్చినవని తలంచుట అర్థరహితమగును.

మొదటిగా ప్రకటన 14:2 వీణెలు వాయించు శబ్దమును పాటలు పాడు చున్నవారి స్వరములకున్న పోలికలను గూర్చి చెప్పబడినది. రెండవదిగా, ప్రకటన గ్రంథము చాలా అలంకారరీతిగా వ్రాయబడిన గ్రంథమై యున్నది. గనుక పరలోకములో వీణెలు నిజముగా వాడబడిన భౌతిక వీణెలు కాదు (ప్రక 5:8;15:2). పరలోకములో యేమి జరుగునో లేక జరుగబోవునోయనునది నేటి క్రైస్తవారాధన విషయంలో అర్థరహితము.

**నేటి ఆరాధనలో దేవుడు అనుమతించినది కీర్తనలు పాడుట మాత్రమే:** మానవ చరిత్ర ఆరంభములో యూబాలు సితారాను, పిల్లన గ్రోవిని తయారు చేసాడు (ఆదికా 4:21). యూదుల ఆరాధనలో దావీదు రాజు వాద్యములను ప్రవేశ పెట్టెను (I దిన వృత్తా 23:5; 2 దిన వృ 7:6; 29:26; ఆమోసు 6:5).

మొదటి శతాబ్ధములో క్రీస్తు తన సంఘమును స్థాపించు సరికి యూదుల ఆరాధనలో వాద్యములు ఇంకా వాడబడు చుండెను. అయితే క్రైస్తవారాధనలో వాటి ఉపయోగమునకు ఆయన అనుమతి ఇయ్యలేదు.

క్రైస్తవారాధనలో క్రొత్త నిబంధనలో దేవుడనుమతించినది వాద్యోపకరణము లేకుండా పాటలు పాడుట మాత్రమే యని గమనించదగును (మత్తయి 26:30; మార్కు 14:26; అపో.కా. 16:25; రోమా 15:9; I కొరింథీ 14:15; ఎఫెసీ 5:19; కొలస్స 3:16; హెబ్రీ 2:12; యాకోబు 5:13). మొదటి శతాబ్ధములో క్రైస్తవులు సంఘముగా కూడి వచ్చినప్పుడెల్లా పాటలు లేక కీర్తనలు పాడుచుండిరి.

వాద్యములనుపయోగించలేదు (I కొరింథీ 14:15).

ఆదిమ సంఘములోని కీర్తనలు, పద్యములు ఆత్మ సంబంధమైన పద్యములు పాటల ద్వారా పాడేవారు. వాద్యములను వాడలేదు. వారు తమ హృదయమనే వాద్యమునుపయోగించిరి. (ఎఫెసీ 5:19). ఈ పాటలు దేవుని స్తుతించుటకు మాత్రమేగాక ఈ పాటల ద్వారా ఆత్మీయ సత్యములు బోధింపబడేవి (కొలస్స 3:16). వాద్య సంగీతము, చప్పట్లు మొ॥నవి ఈ పని చేయవు. సంఘము ఎప్పుడు, ఎక్కడ కూడుకొనినా మొదటి శతాబ్ధపు ఆరాధన అంతటిలోను కీర్తనలు, పద్యములు ఆత్మ సంబంధమైన పాటలతోనే యుండేది (యాకోబు 5:13; హెబ్రీ 2:12).

బైబిలు వాద్యములకు అనుమతి ఇయ్యనందున మొదటి శతాబ్దపు సంఘము వాటిని ఉపయోగించలేదు. క్రీస్తు సంఘము స్థాపించబడిన వందలాది సంవత్సరములమట్టుకు ఆరాధనలో వాద్యములు ఉపయోగింపబడలేదు. ప్రముఖ మతనాయకులు సయితము ఆరాధనలో వాయిద్యములనుపయోగించుటకు దేవుని అనుమతి లేదని గ్రహించారు. మొదట్లో కేథలిక్కులుగాని, డినామినేషన్లుగాని వాద్యముల నుపయోగించని కొంతకాలమున్నది.

"అర్గను" అను వాద్యము బయలు దేవతా ప్రభావమని మార్టిన్ లూథరు చెప్పాడు. ఆరాధనలో సాంబ్రాణి పొగలు, ధూపార్చనలకు తావు ఎట్లులేదో అట్లే వాద్యములకు తావు లేదని జాన్ కేల్విన్ చెప్పాడు. అర్గన్ అను వాద్యము ఈలల పెట్టెయని జాన్‌నాక్స్ అనునతడు వర్ణించాడు. ఆంగ్లికన్ సంఘము వాటిని మరల ప్రవేశ పెట్టగా, ఇంగ్లాండ్‌లోని క్రైస్తవులు వాటి వైపుచూడనేలేదు'' (McIntosh and Strong Encyclopedia).

క్రైస్తవారాధనలో వాద్యములు ప్రవేశపెట్టవలెనని దేవుడు ఎవరికి అనుమతి ఇయ్యలేదు. బైబిలు యొక్క అధికారమును గౌరవించి దేవుని ఘన పరచాలని తలంచు ప్రతివాడు, సర్వ శక్తుడు దేనిననుమతించారో దానినే ఉపయోగించును. పాటలు పాడును! ఆరాధనలో వాద్యసంగీతము నుపయోగించకపోవుట విశ్వాస సంబంధమైన క్రియ. **యేసు క్రీస్తు అనుమతించిన దానిని వాడుటకు క్రీస్తు సంఘములు బాధ్యులైయున్నారు. ఆరాధనలో ఆయన వాద్యసంగీతమునకు అనుమతి నియ్యలేదు!!**


**- లూయిస్ రష్‌మోర్**



# నేనెందుకు ఇయ్యవలెను?

## (Why Must I give?)

*-Bobby Dockery*



సంఘము డబ్బును గూర్చి ఎక్కువ ప్రాధాన్యత యిచ్చుచున్నదని కొందరు నింద వేస్తారు. ఆత్మీయ సంగతులను గూర్చి మాట్లాడుచున్నప్పుడు డబ్బును గూర్చి మాట్లాడుట మంచిదికాదని కొంద రనుకొంటారు. అయితే యేసు అట్లు విశ్వసించలేదు. ఆయన తరుచు ధనాన్ని గూర్చి మాట్లాడారు. ఆయన చెప్పిన ఉపమానములలో మూడింట రెండు వంతులు ధనాన్ని గూర్చియున్నవే. మతాన్ని కానుకలను విడదీయడం అసాధ్యం అని ఆయన భావించారు (లూకా 6:38). నిజానికి బైబిలులో ఇచ్చుటను గూర్చి 7000 సార్లు చెప్పబడి యున్నది.

నిజానికి మనం దేవునితో జీవించాలని కోరుచున్నప్పుడు ఇచ్చుటను గూర్చి తప్పక చెప్పుకోవాలి. ఎందువలననగా:

**ఇచ్చుట ఆరాధనయై యున్నది:**

ఇయ్యకుండా దేవుని ఆరాధించుట అసాధ్యము! బైబిలులో ఆరాధనను గూర్చి చెప్పబడిన సందర్భములో దేవునికి ఇచ్చుట లేక సమర్పించుట జరిగినది (ఆది.కా. 22:5). ఆరాధనయనగా భక్తి భావములతో గౌరవించుట, ఘన పరుచుట, కొనియాడుట యని అర్థము.

**ఇచ్చుట శిష్యత్వపు అనుభవమై యున్నది:** ఇయ్యకుండా మనము శిష్యులుగా యుండలేము. "మీరు మన ప్రభువైన యేసు కృపను ఎరుగుదురు గదా. ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్యము వలన ధనవం తులు కావలెనని మీ నిమిత్తము దరిద్రు డాయెను" అని అపొ. పౌలు చెప్పెను (2 కొరింథీ 8:9). అన్ని విషయములలో యేసు మనకు మాదిరియై యున్నారు. ఆయన ప్రజలుగా యుండాలంటే ఆయన చేసినట్లే మనమును చేయాలి. చరిత్ర అంతటిలో ఆయన కంటె ఎక్కువ యిచ్చిన వారెవరులేరు. ఆయన గొప్పదాత. ధనవంతుడైన యౌవనుడు తనకు కలిగిన దానిని యిచ్చుటకు నిరాకరించినందున ఆయన శిష్యుడు కాలేకపోయాడు. ఇచ్చుటను గూర్చి సరియైన స్వభావము లేనందున క్రీస్తును మనం పూర్తిగా అనుసరించలేకపోవుచున్నాము.

**ఇచ్చుట ప్రేమకు నిదర్శనము:** ఇచ్చుట వలన ప్రేమ యొక్క యథార్థత ప్రదర్శింపబడును. ఇచ్చుటలో ప్రేమ కనబడును (యోహాను 3:16). కొరింధీయులు ఇచ్చి ప్రేమ పరీక్షలో నిలబడాలని పౌలు వారిని హెచ్చరిం చాడు (2 కొరింథీ 8:8). ప్రేమ యిచ్చును! అది అంత సూక్ష్మమైనది. తగిన రీతిగా ఇవ్వకపోవుట అపరిపూర్ణ ప్రేమకు, పరిపక్వము కాని పెరుగుదలకు నిదర్శనము.

**ఇచ్చుట ఐక్యతకు నిదర్శనము:** నిజానికి ఇచ్చుట దేవునికి మానవునికి మధ్యయున్న సంబంధమై యున్నది. అది మిగతా క్రైస్తవులతో కలసి చేయు పనియై యున్నది. ఒకరితో నొకరు సత్ క్రియల విషయములలో సహవాసము కలిగి యుండుటకు ఇయ్యవలెనని పౌలు కొరింధీయులను హెచ్చరించాడు (2 కొరింథీ 8:1). సంఘ కార్యక్రమము జరిగించబడాలని కోరిక గల వారమై యున్నాము. అక్కడ మన అభిప్రాయము లను గాక అందరితోను కలసి పని చేయుదుము. మనం యిచ్చే చందా వలన జరుగు కార్యక్రమములో మనకు పాలు న్నదని ప్రకటించుచున్నాము. దేవుని కుటుంబముగా అందరము కలసి పని చేయుదుము.

అన్నింటికంటె ముందు మనకు మనమే సమర్పించుకోవాలి (2 కొరింథీ 8:5). స్వీయ సమర్పణ అన్నిటికంటె కష్టమైనది. నీవు దానిని జరిగించేవరకు దేవునికి పనికి వచ్చు సాధనముగా యుండలేవు!

**– బాబీ డోకిరీ**

# క్రైస్తవ యుగములో పస్కా సూత్రము

# (The Passover Principle in Christian Age)

***-Ronnie Gootam***

*"ఇశ్రాయేలీయులు పస్కా పండుగను దాని నియామక కాలమందు ఆచరింపవలెను" (సంఖ్యా 9:2).*



**పరిచయము:**

1. ఇశ్రాయేలీయులు సీనాయినుండి వాగ్దానము చేయబడిన దేశమునకు వెళ్ళుటకు సిద్ధపడుచుండిరి.
2. పస్కాను ఆచరించవలెనను ఆజ్ఞను ప్రభువు వారికిచ్చారు (సంఖ్యా 9:1-14).
3. ఈ పాఠములో పస్కా అనగా యేమిటి? దానిని గూర్చి ప్రభువు యిచ్చిన ఆజ్ఞలు, ఎవరు ఆచరిం

చాలి? ఇశ్రాయేలీయులు ఎట్లు దాని నాచరించారు మొ॥గు వాటిని తెలిసి కొందుము. మరియు క్రైస్తవ యుగములో అది ఎట్లు ఆచరించబడు చున్నది? తెలిసికొందాము.

యేసు క్రీస్తు పస్కాను ఆచరించారు.

**I. పస్కా అనగా యేమిటి?**

**A. దాని విషయమై యెహోవా యిచ్చిన ఆజ్ఞలు.**

1. అది వారికి జ్ఞాపకార్థముగా యుండవలెను (నిర్గమ 12:14).
2. మొదటి నెలలో పదునాల్గవ దినమున దానినాచరించాలి (సంఖ్యా 9:3).
3. దాని కట్టడలన్నిటిని బట్టి, విధులన్నిటిని బట్టి అది ఆచరింపబడవలెను (సంఖ్యా 9:3).

**4. పస్కా పండుగ ఆచరించు విధానము:**

a. ప్రతి యింటికి (కుటుంబముకు) ఒక గొర్రెపిల్ల గాని మేక పిల్ల గాని అర్పించబడవలెను (నిర్గమ 12:14).

b. అది మచ్చలేనిదై యుండవలెను (నిర్గమ 12:5).

c. ఆ మాంసము అగ్నిచేత కాల్చబడ వలెను. ఆ మాంసమును, పొంగని రొట్టెలను వారు తినవలెను (నిర్గమ 12:8).

d. ఉదయ కాలము వరకు దానిలో మిగిలినది అగ్నితో కాల్చివేయవలెను (నిర్గమ 12:10).

**B. పస్కాను ఎవరు ఆచరించాలి?**

1. చనిపోయిన వారి శవములను ముట్టుకొని అపవిత్ర పరచబడిన వారు దాని నాచరించకూడదు (సంఖ్యా 9:6).
2. వారు రెండవ నెల పదునాలుగవ దినమున దానినాచరింపవచ్చును (సంఖ్యా 9:10-11).
3. ఇశ్రాయేలీయులలో ప్రతివాడు దానినాచరించవలెను.
4. అన్యుడెవడు దాని నాచరించకూడదు. దాసుడు సున్నతిపొందిన వాడైతే దాని తినవచ్చును (నిర్గమ 12:43).

**C. ఇశ్రాయేలీయులు పస్కాను ఆచరించిన విధానము:**

1. ఇశ్రాయేలీయులు మొదటిసారిగా ఐగుప్తులో పస్కాను ఆచరించిరి (నిర్గమ 12:43).
2. అరణ్యప్రయాణములో కూడ ఇశ్రాయేలీయులు దానినాచరించిరి (సంఖ్యా 9:5).
3. వారు యొర్దాను దాటు సమయమున పస్కా నాచరించిరి (యెహోషువా 5:11).
4. రాజైన హిజ్కియా పస్కా పండుగ నాచరించెను (2 దినవృ 30:15).
5. రాజైన యోషీయ తాను పాలించు

18వ యేట దాని నాచరించెను (2 దినవృ 35:19)

## II. క్రైస్తవ యుగములో పస్కా ఆచరింపబడిన విధానము:

### A. యేసు క్రీస్తు పస్కానాచరించెను.

1. ఆయన పస్కాను ఎక్కడ ఆచరించగోరునో శిష్యులు ఆయన నడిగిరి (మార్కు 14:12).
2. మీరు పట్టణములోనికి వెళ్లుడి, నీళ్ళ కుండ మోయు ఒకడు మీకెదురు పడును. అతడు తన యజమాని యింటిని చూపించును. పస్కా నాచరించు గదిని అతడు వారికి చూపించెను (మార్కు 14:13-15)
3. అక్కడ శిష్యులు పస్కాను సిద్ధ పరచిరి ( మార్కు 14:16).
4. యేసు రొట్టె పట్టుకొని ఆశీర్వదించి విరిచి వారికిచ్చి దీని తీసికొనుడి యని చెప్పెను ( మార్కు 14:22)
5. అది ఆయన శరీరము యొక్క జ్ఞాపకార్థము (మార్కు 14:22)
6. పిమ్మట ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దాని వారికిచ్చెను (మార్కు 14:24).
7. గిన్నెలోని ద్రాక్షారసము ఆయన రక్తము యొక్క జ్ఞాపకార్థము ( మార్కు 14:24).
8. ఈ లోకములో అది ఆయన ఆఖరి రాత్రి భోజనము (మార్కు 14:25).

### క్రైస్తవ యుగములో పస్కా పండుగ:

1. క్రీస్తు పస్కా బలి గొర్రెపిల్ల (I కొరింథీ 5:7).
2. పస్కా నాడు ఆయన వధింపబడెను, చంపబడెను (యోహాను 19:36)
3. పస్కా గొర్రెపిల్లవలె ఆయన ఎముకలలో ఏదియు విరుగగొట్ట బడలేదు (యోహాను 19:36)
4. మనము యేసు రక్తము వలన రక్షింపబడితివి (I పేతురు 1:18-19).
5. పస్కా సమయమునందు యేసు ప్రభు రాత్రి భోజనమును స్థాపించెను (మత్తయి 26:26).
6. ప్రభు రాత్రి భోజనములో, పులియని రొట్టె యుండును. అది యేసు యొక్క శరీరమునకు గురుతు (I కొరింథీ 1:16).

   మరియు ద్రాక్షారసముండును. అది యేసు రక్తమునకు గురుతుగా ఈయబడెను (Iకొరింథీ11:16).

   ప్రభు రాత్రి భోజనమును మనము నిర్లక్ష్యము చేయరాదు (హెబ్రీ 10:25).

**- రోని గూటం**

✣

# బిడ్డలను యేసునొద్దకు తీసుకొని రండి

# (Bring Children to Jesus)


*-Jim Pollard.*



చిన్న వారికి యేసు యొక్క స్పర్శ అవసరము. దేవుని రాజ్యమును అంగీకరించుటయెట్లో వారు మనకు నేర్పుదురు. యేసుక్రీస్తురాజై యున్నారు.

“తమ బిడ్డలను ముట్టుకొనవలెనని కొందరు యేసు నొద్దకు వారిని తీసికొని వచ్చిరి. అయితే శిష్యులు వారిని తీసికొనివచ్చిన వారిని గద్దించిరి. యేసు అది చూచి కోపపడి చిన్నబిడ్డలను నా యొద్దకు రానియ్యండి, వారి నాటకపరచవద్దు; దేవుని రాజ్యము ఈలాంటివారిదే, చిన్నబిడ్డలవలె దేవుని రాజ్యము నంగీకరింపనివాడు అందులో ఎంతమాత్రము ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని చెప్పి ఆ బిడ్డలను ఎత్తికౌగలించుకొని వారి మీద చేతులుంచి ఆశీర్వదించెను” (మార్కు 10:13-16).

ఆ బిడ్డల వయస్సెంతో మనకు చెప్పబడలేదు గాని వారు 12ఏండ్లు కంటె చిన్నవారై యుండ వచ్చును. యూదుల లెక్క ప్రకారము అది బాధ్యతా యుక్త వయస్సు. యేసువారిని ముట్టు కొంటే యేమి జరుగునో వారి తలిదండ్రులు విన్నారు, చూచారు, అనుభవించారు. ఆయన ముట్టుకొంటే కుష్టు రోగి



బాగుపడ్డాడు(మార్కు 1:41). వ్యాధులు బాగయ్యాయి (మార్కు 3:10); అనేకులు స్వస్థతనొందారు(మార్కు 6:56). మరియు మూగవారు మాట్లాడారు, చెవిటివారు వినగల్గారు(మార్కు 7:32-37).

అయితే చిన్నబిడ్డలు యేసునుండి దూరపరచబడిన యెడల, ఆయనస్పర్శ నుండి ఆటంకపరచబడిన యెడల, వారిని ఈ లోకము ముట్టుకొంటాది. తలిదండ్రులు యేసును గూర్చి చిన్ననాడే వారికి బోధించకపోతే, సాతాను పనివారు అసూయ, ద్వేషము, అబద్ధములు, బూతులు, పోకిరిచేష్టలు మొదలగునవి వారికి నేర్పుదురు. గనుక ఇట్టి సంగతులు చిన్నవారు తమ తలిదండ్రుల నుండి నేర్చుకొనకుండా జాగ్రత్తపడాలి. యేసు ఒక నిశితమైన హెచ్చరిక యిచ్చారు. చిన్నబిడ్డల వలె మనం ఆయన నంగీకరించకపోతే, వారిని సన్మార్గమున నడిపించలేకపోతే, మనం ఆయన ప్రజలము కాదు!

యేసు సంతోషదాయకరమైన నిర్ధారణ మనకు యిచ్చారు.

"ఆయన ఆ బిడ్డలను ఎత్తి కౌగిలించుకొని, వారిమీద చేతులుంచి వారిని ఆశీర్వదించెను" (మార్కు 10:16). యేసును మన జీవితంలో రాజుగా అంగీకరించిన యెడల ఆయన స్పర్శవలన మన పాపములు క్షమించ బడును (అపొ.కా. 2:38). ఆయన ఆదరణ మనకు లభించును (అపొ.కా. 2:47). మరియు ఆయన మాత్రమే యియ్యగల రక్షణనొందుదుము (అపొ.కా. 4:12).

– జిమ్ పొలార్డ్

# "క్రీస్తు విభజింపబడియున్నాడా?"


# (Is Christ Divided?)

*J.C. Choate*



ఒకానొక సందర్భములో కొరింధు లోని సంఘములో చీలికలు తలెత్తుటకు మొదలిడెను. తత్ఫలితముగా పౌలు వారికిట్లు వ్రాసెను: "సహోదరులారా, మీరందరు ఏక భావముతో మాటలాడ వలెననియు మీలో కక్షలు లేక యేకమనస్సుతోను, యేకతాత్పర్యము తోను మీరు సన్నద్ధులై యుండవలెననియు మన ప్రభువైన యేసుక్రీస్తు పేరిట మిమ్మును వేడుకొనుచున్నాను. నా సహోదరులారా, మీలో కలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె యింటివారి వలన నాకు తెలియవచ్చెను. మీలో ఒకడు- నేను పౌలువాడను, ఒకడు- నేను అపొల్లోవాడను, మరి యొకడు నేను కేఫావాడను, ఇంకొకడు నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము.

"క్రీస్తు విభజింపబడియున్నాడా? పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా? నా నామమున మీరు బాప్తిస్మము పొందితిరని యెవరైనను చెప్పకుండునట్లు క్రిస్పునకును గాయియుకును తప్ప మరి యెవరికిని నేను బాప్తిస్మమియ్యలేదు; అందుకై దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను, స్తెఫను ఇంటి వారికిని బాప్తిస్మమిచ్చితిని; వీరికి తప్ప మరిఎవరికైనను బాప్తిస్మ మిచ్చితినేమో నేనెరుగను. బాప్తిస్మ మిచ్చుటకు క్రీస్తు



నన్ను పంపలేదు గాని క్రీస్తు యొక్క సిలువ వ్యర్థము కాకుండునట్లు వాక్చాతుర్యము లేకుండ సువార్త ప్రకటించుటకే ఆయన నన్ను పంపెను" (I కొరింథీ 1:10–17). ఈ రీతిగా పౌలు విభజనలను ఖండించాడు, ఐక్యత కొరకు విజ్ఞాపన చేసాడు.

కొరింథులో యున్న కొందరు పౌలును వెంబడింప గోరారు. కొందరు అపొల్లోను ఎంచుకొన్నారు. మరికొందరు ఇంకా కొందరిని ఎంచుకొన్నారు. ఈ సహోదరులు బహుశ తమ విజ్ఞతను సంపూర్ణముగా కోల్పోయి యుండ వచ్చును, వారు ఆలోచించుకొను రీతిగా పౌలు వారిని కొన్ని ప్రశ్నలడిగాడు. మొదటి ప్రశ్న: "క్రీస్తు విభజింప బడియున్నాడా?", ఆయన విభజింపబడ లేనట్లు వారెరుగుదురు, గనుక వారు విభజింపబడితే అది మంచిది కాదు. తరువాత, "పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా?" యని అతడడిగాడు, లేదు అని వారు తప్పక జవాబీయాలి. పౌలు వారికొరకు సిలువ వేయబడకపోతే, అతడు వారి రక్షకుడు కాదు గనుక వారి నాయకుడు కాదు. అదే సంగతి మిగతా వారికిని వర్తించును. చివరిగా "మీరు పౌలు నామమున బాప్తిస్మము పొంది తిరా?" యని వారిని పౌలు ప్రశ్నించాడు. పౌలు నామమున వారు బాప్తిస్మము పొందలేదని వారెరుగుదురు, గాని వారు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందారు. మిగతా వారుకూడ ఏమానవుని నామమున బాప్తిస్మము పొందలేదని వారెరుగుదురు, గనుక మానవుల నామములను బట్టి కొరింథు లోని క్రైస్తవులు చీలికలవుట ఎంత బుద్ధి హీనతయో పౌలువారికి తెలియజేసాడు. వారు నిజానికి క్రీస్తు నామమును ఘనపరచాలి గాని మానవులను వారి నామములను ఘనపరచరాదు. ఏల యనగా రక్షించువాడు క్రీస్తే గాని ఏ మానవుడు కాదు.

కొరింథులోని సంఘములో చీలికలు ప్రవేశించినందున పౌలు అక్కడ కొద్ది మందికే బాప్తిస్మమిచ్చినందుకు సంతోషించెను. ఏలయనగా వారు పౌలు నామమును ధరించుటకు సిద్ధపడి యుందురు. అందువలన బాప్తిస్మమిచ్చు

టకు కాదు గాని సువార్త ప్రకటించుటకే ప్రభువు అతని పంపెనని వారికి అతడు తెలియ జేసెను. సువార్త ప్రకటించగా ప్రజలు విని విశ్వసించి, బాప్తిస్మము పొందుదురు. సత్యవాక్యమును వినిన వారు దానికి విధేయత చూపించగా బాప్తిస్మములు సంభవించును.

సువార్తకు లోబడిన వారు క్రైస్తవులే అయ్యారు, గాని వారు ఇంకొకరు కాలేదు, గనుక సత్యసువార్తను విని విశ్వసించిన వారు దేవుని బిడ్డలే అవుదురు గాని ఇంకొకరు కారు. సువార్త రకరకాల క్రైస్తవులను తయారు చేయదు. సత్య సువార్త అట్లు ఎన్నడు చేయదు, సత్యము ప్రజలను ఏకము చేయును, విభజించదు. ప్రభువు చేసిన బోధను బట్టి గాక వారి స్వంత అభిప్రాయములను బట్టి కొరింధులోని సంఘము విభజింపబడెను, నేటికిని యిది సత్యము, నేటి క్రైస్తవ లోకము బైబిలును బట్టిగాక మానవ కల్పిత సిద్ధాంతములను అభిప్రాయ ములను బట్టి విభజింపబడియున్నది, కొరింధులోని సంఘము ఖండించబడెను; నేటి క్రైస్తవ శాఖలు కూడ ఖండించబడు చున్నవి.

విభజన అసహ్యామైనది, అది దుఃఖమును, భేదములను, చేదు అనుభూతిని కల్పించును, దాని వలన లక్షలాది ప్రజలు నశింతురు, సాతాను పనులు అట్టివే, అవి మొత్తము పాపమే. ప్రభువు విభజనలను ద్వేషిస్తారు, సిలువ నీడలో యుంటూ ఆయన తన అనుచరుల ఐక్యత కొరకు ప్రార్థించారు (యోహాను 17). తరువాత పౌలు ఐక్యత కొరకు ఒక ప్రణాళికను అనుగ్రహిం చాడు. శరీర మొక్కటే, నిరీక్షణ ఒక్కటే, ప్రభువు ఒక్కడే, విశ్వాసము ఒక్కటే, బాప్తిస్మము ఒక్కటే, అందరికి దేవుడు ఒక్కడే యని అతడు బోధించాడు (ఎఫెసీ 4:1-6).

క్రీస్తు విభజింపబడలేదు, మనము కూడ విభజింపబడాలని ఆయన కోరుటలేదు, సరిగదా తండ్రియైన దేవుడు ఆయన ఏకమైయున్న లాగున మనం ఏకమై యుండాలని ఆయన కోరుచు న్నారు.

ఒకడు మత శాఖల తత్వమును సమర్థించిన యెడల అతడు అపవాదిని సమర్థించుచున్నాడు. మనం ఏకమై యుండలేమని ఒకడు చెప్పిన యెడల అతడు దేవుని వాక్యమును నిరాకరించు చున్నాడు. గనుక ప్రపంచములో యున్న వారందరు తమ బోధకు, ఆచరణకు బైబిలు నొద్దకు తిరిగి రావాలని క్రీస్తు సంఘములు విజ్ఞప్తి చేయు చున్నవి; బైబిలు మాట్లాడు చోట మాట్లాడుదము, బైబిలు మౌనియైన చోట మౌనుల మగుదము, బైబిలు సంగతులను బైబిలు ప్రకారమే చేయుదము, అట్లు చేసిన యెడల నిజమైన ఐక్యత సాధ్యమగును.

– జె.సి. ఛోట్

# దేవుని వలన పుట్టిన వాడు

## (Him who is begotten of Him)

**- Jerry Bates**

"యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవుని మూలముగా పుట్టి యున్నాడు. పుట్టించిన వానిని ప్రేమించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును. మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చు వారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించు చున్నామని దాని వలననే యెరుగుదుము. మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు. దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు; లోకమును జయించిన విజయము మన విశ్వాసమే. యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్ప లోకమును జయించువాడు మరివెవడు?" (I యోహాను 1:1-5).

యోహాను వ్రాసిన మొదటి పత్రికలో "దేవుని మూలముగా పుట్టిన వాడు" అను మాటను 7సార్లు అతడు వినియోగిం చాడు. దేవుని మూలముగా పుట్టిన వాడనగా తిరిగి జన్మించిన వాడని యర్థము. నీకోదేముతో మాట్లాడుచు యేసు ఆ పదమును వినియోగించెను. ఆ సంభాషణలో శారీరక జన్మకును ఆత్మీయముగా తిరిగి జన్మించుటకును గల వ్యత్యాసమును గూర్చి యేసు అతనికి తెలియజెప్పెను, తిరిగి జన్మించుట యనగా నిజక్రైస్తవునిగా మారుట. ఒకడు ఎట్లు తిరిగి జన్మించగలడో యేసు నీకొదేముకు వివరించారు (యోహాను 3:3-5). మనము ఆత్మమూలముగా అనగా బాప్తిస్మము ద్వారా జన్మించాలి. దేవుని యొక్క శక్తి వలన వాక్యము ద్వారా ఈ నూతన జన్మ సంభవించును, అది భౌతిక జన్మకాదు.

తదుపరి నిజక్రైస్తవుని యొక్క లక్షణములను గూర్చి యోహాను తన పత్రికలో తెలియ జేసాడు. క్రైస్తవుడు కనుబరచవలసిన మూడు లక్షణములను గూర్చి అతడు వ్రాసాడు: పవిత్ర జీవితము, ప్రేమ గల జీవితము, మరియు యేసే క్రీస్తని నమ్ము జీవితము. నిజ క్రైస్తవునికి యివి ఒక్కొక్కటి చాల ప్రాముఖ్యము. నిజానికి ఈ మూడు కలిసే యుంటాయి.

**మొదటిగా క్రైస్తవుడు యేసు క్రీస్తుని నమ్ముతాడు.** క్రీస్తు అనగా దేవుని అభిషిక్తుడు అని యర్థము. దేవుడు యేసును రాజుగాను యాజకునిగాను

అభిషేకించెను, రాజు అనగా యేసు యొక్క అధికారమును, ఆధిపత్యమును సూచించును. యాజకుడు అను మాటలో బలియాగమును, మధ్య వర్తిత్వమును సూచించబడుచున్నవి. మనము తిరిగి జన్మించాలంటే యేసు నందు విశ్వాస ముంచుటయే గాక ఆయనే క్రీస్తని కూడ నమ్మవలెను.

ఆదిమ క్రైస్తవ సంఘములో యున్న అబద్ధబోధ యేమంటే ఆయన దేవుడేగాని మానవుడు కాదనునది. ఆయన ఆకార మందు మనుష్యునిగా కనబడెను గాని నిజముగా మనుష్యుడు కాదు. అబ్రహాముకు కనబడిన దూతల వలె ఆయన మనుష్యునిగా కనబడెను అనే అబద్ధ బోధ ప్రబలి యుండెను. అందుకే యోహాను యేసు శరీరధారియై వచ్చెనను వాస్తవమును వక్కాణించెను (I యోహాను 4:2). నేడు యేసును గూర్చి అటు యిటు నమ్మువారు మన మధ్య వున్నారు. కొందరు యేసు దేవుడు కాదంటారు, మరికొందరు ఆయన మానవుడు కాదంటారు! అయితే ఆయన ఈ రెండు అయి యున్నారని మనము నమ్మాలి. ఆయన శరీరము ధరించిన, ఆది నుండి వాక్యమైయున్న దేవుడు. ఆయన దేవుడు, మానవుడు కూడాను, దేవుని కుమారుడు!

క్రీస్తనబడిన యేసు దేవుని కుమారు డని మనము నమ్మవలెనని బైబిలు చెప్పుచున్నను క్రైస్తవులనబడేవారు నమ్మకయున్నారు. యేసును గూర్చిన ప్రాథమిక సత్యములను వారు కాదంటారు. వారు ఆయన కన్య గర్భమున పుట్టలేదంటారు. బైబిలు లోయున్న ఆయన చేసిన అద్భుతములను నిరాకరిస్తారు. ఆయన గొప్ప పనులు చేసారని అంగీకరిస్తారు గాని సువార్తలలో యున్న అద్భుతములు కాదంటారు. వారిలో అనేకులు ఆయన పునరుత్థాన మును నిరాకరిస్తారు. ఇన్ని సంగతులు వారు కాదన్నా తాము క్రైస్తవులమే యని చెప్పుకొంటారు! యిదంతా వారి భ్రమయే యని యోహాను విపులీకరిస్తాడు. ఆయన ఒక గొప్ప బోధకుడని నమ్ముటయే కాదు ఆయన దేవుని కుమారుడని మనము తప్పక విశ్వసించాలి. అంటే ఆయన దేవుడని నమ్మాలి (యోహాను 5:18). దేవుడు మన వలె శరీరధారియాయెనని మనము నమ్మవలెను. ఈ వాస్తవములను ఒకడు నమ్ముటకు నిరాకరిస్తే అతడు దేవుని వలన పుట్టినవాడు కాదు, క్రైస్తవుడు కాదు.

**రెండవదిగా క్రీస్తునందలి విశ్వాసము యొక్క సహజపరిణామము యేమంటే మన సహోదరుల యెడల నిజమైన ప్రేమను కలిగి యుండాలి.** క్రొత్త జన్మవలన దేవుని బిడ్డలతో ప్రేమ పూర్వక సంబంధమే ర్పడును. దేవుని పిల్లలను ప్రేమించ కుండా దేవుని మనము ప్రేమించ లేము. వారు మన సహోదరులు. నిజానికి మన సహోదర ప్రేమను బట్టి దేవుని ప్రేమించుచున్నామో


లేదో తెలిసికో వచ్చునని యోహాను చెబుతాడు. దేవుని ప్రేమించి సహోదరులను ద్వేషించలేము, సహోదరుని ప్రేమించి దేవుని ద్వేషించలేము. విచారం యేమంటే మనలో అనేకులు సహోదర ప్రేమను కలిగి యుండుటలేదు. అది అట్లుండ రాదు.

**మూడవదిగా క్రైస్తవుడు పవిత్రమైన పరిశుద్ధ జీవితమును కలిగి యుండునని యోహాను వ్రాసాడు.** దేవుని యెడల ప్రేమ, ఆయన ఆజ్ఞలకు విధేయులగుట ఒకదానితో మరొకటి కలిసే యుండును. మరల, ఒకటి చేస్తే రెండోది చేయ కుండా యుండలేము. దేవుని వాక్యము నకు లోబడుటద్వారా దేవుని యెడల వున్న నిజమైన ప్రేమ బయలుపరచ బడును. యేసు నందలి విశ్వాసము వలన మనము లోకమును జయించుదుమని యోహాను చెప్పాడు. సంక్షిప్తముగా, దేవుని వలన పుట్టినవాడు యేసే క్రీస్తని నమ్మును, క్రైస్తవుడు సహజముగా దేవుని ఆయన పిల్లలను ప్రేమించును, తత్ఫలితముగా పరిశుద్ధ జీవితమును జీవించును. అతడు ఈ లోకమును జయించాడు గనుక దేవుని ఆజ్ఞలను గైకొనును. అది క్రీస్తు నందలి విశ్వాసము వలన సాధ్యమాయెను.

లోకమును జయించినది నిజముగా మన విశ్వాసమే. నిజమైన విశ్వాసము క్రైస్తవుని జీవితంలో కనబడును. దేవునితో మన జీవితము యొక్క ఆది అంతము విశ్వాసమే. అది విధేయతచూపు విశ్వాసము. "యేసు క్రీస్తునందుండు వారికి సున్నతి పొందుట యందేమియు లేదు, పొందకపోవుట యందేమియులేదు గాని ప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనము" అని పౌలు చెప్పాడు. (గలతీ 5:6).

నీ విశ్వాసము ఎంత బలమైనది? నీవేమి చెప్పినను, తలంచినను గాక నీ వెట్లు జీవించుచున్నావో యను దానిపై అది ఆధారపడును. దేవుని మూలముగా పుట్టిన వాడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఎల్లవేళలా నమ్మును. పవిత్రమైన ప్రేమ పూర్వక జీవితమును జీవించును. ఈ లక్షణములు లేని వాడు దేవుని మూలముగా పుట్టిన వాడుకాదని యోహాను చెప్పుచున్నాడు. అట్టి వానికి పరలోక నిరీక్షణ లేదు. దేవుని మూలముగా పుట్టిన వాని లక్షణములు నీ జీవితములో యుండునట్లు జాగ్రత్త పడుము.

– జెర్రీ బేట్స్




# లోబడి యుండుడి

## (Be Submissive)

***Loy Mitchell***

*"కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును". (యాకోబు 4:7)*



### దేవునికి లోబడియుండుడి!

మనుష్యుడు అహంకారముతో నిండినవాడై తాను నడుచుచున్న మార్గము సరైనది అని తలంచుకొనును. ఇక్కడి సందర్భం అది కాదు.

దేవుడు అహంకారులను ఎదిరించును. (వ. 6)

మానవులను సృజించిన దేవునికే తెలుసు ఏది ఉత్తమమైనదో! కాబట్టి మనము విధేయత కలిగినవారమై లోబడియుండాలి. 'లోబడుట' అను పదము ఒక సైన్యంలో ఉండే క్రమము, పద్ధతి అగునట్లు అనువదించబడినది. కావున, మనము సైన్యాధికారి క్రింద ఉండు సైనికుల వలె క్రమమైన పద్ధతిలో ఉండవలెనని చెప్పబడుచున్నది. ఆయన ఏది ఆజ్ఞాపిస్తే అది మనము తప్పక చేయుదుము. రక్షణ, ఆరాధన, జీవనశైలి అను ఈ విషయములలో ఇది సత్యము. కావున, లోబడియుండుడి.

### అపవాదిని ఎదిరించుడి!

అపవాది లోకాధికారిగా వ్యవహరించుచున్నాడు. "ఇకను మీతో విస్తరించి మాటాలాడను; ఈ లోకాధికారి వచ్చుచున్నాడు. నాతో వానికి సంబంధమేమియు లేదు"(యోహాను 14:30). ఎప్పుడైతే అపవాది మన జీవితాలకు అధికారిగా ఉంటాడో, అప్పుడు మనము

శరీరాశలను అనుసరించి, ఉగ్రతకు పాత్రులమగుదుము.

''మనమందరము శరీరము యొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావ సిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి'' (ఎఫెసి 2:3).

ఎప్పుడైతే మనము అపవాదికి మిత్రులుగా ఉంటామో అప్పుడు అతడే మనలను పాలించును (ఏలును), అప్పుడు మనము సర్వాధికారియైన దేవునికి శత్రువులమగుదుము.

''వ్యభిచారులారా మరియు వ్యభిచారిణులారా, యీ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును''(యాకోబు 4:4). అపవాదికి అవకాశము ఇయ్యకుడి. అతడు అబద్ధికుడు. (అతడు మోసగించుట అను వ్యాపారము చేయుచున్నాడు). అతని ముఖ్యమైన పని మానవులను మోసగించుటయే. అపవాదికి తెలుసు అతడు నరకంలో నిత్యము మండే అగ్నిలో ఉంటాడని, మనలను కూడా అందులోనికి తీసుకు వెళ్లుటకు అతనికి ఇష్టము. అటువంటి అపవాదిని మనము మన జీవితాలలోనుండి పంపివేయుదము. అపవాదిని ఎదురించుదము!

**వాడు మీ యొద్దనుండి పారిపోవును!**

ఇది ఏలాగు సంభవిస్తుంది? దేవునికి లోబడియుండి, అపవాదిని ఎదిరించినప్పుడే. శోధన చాలా / ఎంతో కఠినమైనదా? తప్పించుకొనుటకు మార్గము కలదా?


''సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు. మీరు సహింపగలిగినంత కంటే ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతే కాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగజేయును'' (I కొరింథీ 10:13). మనము ఎప్పుడైతే దేవునికి లోబడియుండి, అపవాదిని ఎదిరిస్తామో, అప్పుడు మనము భయపడవలసిన పని లేదు.

*''తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును, తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులనుగా నిలువ బెట్టుటకును, శక్తిగల మన రక్షకుడైన అద్వితీయ దేవునికి, మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా, మహిమయు మహాత్మ్యమును ఆధిపత్యమును అధికారమును యుగములకు పూర్వమును, ఇప్పుడును, సర్వయుగములును కలుగును గాక, ఆమెన్". (యూదా: 24-25)*

**- లాయ్ మిషెల్**

# సత్యము యెడల మన బాధ్యతలు
## (Our Obligation to the Truth)

*- Vance Hutton*




**సత్యమనగా యేమి?** యోహాను 18:38లో పిలాతు యేసును ఈ ప్రశ్న అడిగాడు. యేసు సత్యమనగా తండ్రియైన దేవుని వాక్యమని యోహాను 17:17లో చెప్పారు. కొలస్స 1:5లో పౌలు సువార్త సత్యమును గూర్చి వ్రాసాడు. దేవుని వాక్యమును, సత్యమును పౌలు జోడించాడు (I థెస్స 2:13). తాను సత్యవాక్యమునే చెప్పుచున్నాడని అతడు ఫేస్తుకు తెలియ జేసాడు (అపో.కా 26:25). ఎఫెసీయులు వినిన సత్య వాక్యమును గూర్చి పౌలు తెలియజేసాడు (ఎఫెసీ 1:13). ఏ సందర్భములోనైనా సత్యమే శక్తివంతమైనది. అది తీర్పు తీర్చు పరిమాణము (యోహాను 12:48). ఆరాధన యొక్క కొలమానము (యోహాను

4:24) మరియు జీవనపరిమాణము (కొలస్స 1:23). అది ఎన్నడు నాశనము గావించబడదు (మత్తయి 24:35). సత్యము యెడల మన బాధ్యతను గుర్తించుము.

**సత్యమును వినవలెను:** సత్యమును వినాలి లేదా నాశనము గావించ బడుదుము (యోహాను 14:6; అపొ.కా. 3:23). జ్ఞానియైనవాడు ప్రభువు మాటలను వినును (మత్తయి 7:24-27). ఎఫెసీయులు సత్యవాక్య మును వినియుండిరి (ఎఫెసీ 1:13).

**సత్యమును తెలిసికోవాలి:** సత్య వాక్యమును గ్రహించుకోవాలని బైబిలు పదే పదే హెచ్చరించుచున్నది (I తిమో 2:4), మనము సత్యమును తెలిసికో గలము (యోహాను 8:32). దానిని గ్రహించుకోగలము (ఎఫెసీ 3:3,4; 5:17), సత్యమును ఎరిగియుండినవారిని గూర్చి పౌలు వ్రాసాడు (I తిమో 4:3), సత్యవాక్యమును సరిగా విభజించు జ్ఞానము కలిగియుండునంతగా దానిని మనము ఎరిగి యుండాలి (2 తిమో 2:15), సత్యమును ఎరిగియుండిన వారిని గూర్చి యోహాను వ్రాసాడు (2 యోహాను:1).

**సత్యమును విశ్వసించవలెను:** సత్యమును నమ్మని వారికి శిక్ష విధింపబడును (2 థెస్స 2:12). ప్రభువును ఆయన వాక్యమును విశ్వసించకపోతే ఒకడు పాపములోనే మరణించును మరియు తదుపరి లోకములో ఆయనతో నిత్యము ఉండే అవకాశమును కోల్పోవును (యోహాను 8:21-24). సత్యవాక్యమును వినుటయు, దాని ద్వారా పరిశుద్ధపరచ బడుటయు జోడింపబడినవి (2 థెస్స 2:13).

**సత్యమును ప్రేమించుము:** సత్య వాక్యమును నమ్మక దుర్నీతి యందు అభిలాషగలవారు నశింతురని పౌలు 2 థెస్స 2:10-12 లో వ్రాసాడు. అందు వలననే కీర్తన కారుడు "నీ ధర్మ శాస్త్రము నాకెంతో ప్రియమైనదని వ్రాసాడు (కీర్తన 119:97). మనము ప్రేమించు సంగతులను గూర్చి ధ్యానింతుము. నీవు సత్యమును గూర్చి అనుదినము ఆలోచింతువా?

**సత్యమునకు లోబడుము:** సత్యము నకు విధేయులగుట ద్వారా పరిశుద్ధ పరచబడిన ఆత్మలను గూర్చి పేతురు వ్రాసాడు. సత్యవాక్యములో ఆజ్ఞలున్నవి. వాటికి తప్పక లోబడాలి. క్రీస్తు తనకు విధేయులైన వారందరికీ నిత్య రక్షణకు కారకుడాయెను (హెబ్రీ 5:8-10). సత్యమునకు విధేయులు కాని వారి యొక్క దమనీయ స్థితిని గూర్చి రోమా 2:8 లో చెప్పబడియున్నది. గలతీయులు సత్యవాక్యమునకు లోబడకుండా మోసగించబడి, అభ్యంతర పరచబడిరి (గలతీ 3:1, 5:7).

**సత్యములో నడువుము:** సత్యములో



నడుచుటను గూర్చి యోహాను వ్రాసాడు. తన పిల్లలు సత్యములో నడుచుచున్నందున సంతోషించు చున్నానని అతడు వ్రాసాడు (2 యోహాను :4), గాయుయు సత్యములో నడుచుచున్నాడని విని అతడు సంతోషించెను (3 యోహాను:3). తన పిల్లలు సత్యవాక్యములో నడుచుకొనుచున్నారనుట కంటే అధిక సంతోషము తనకు లేదని యోహాను మరల వ్రాసాడు (3 యోహాను:3). మనము వెలుగులో నడిచితే సత్యములో నడిచినట్లే (I యోహాను 1:7).

**సత్యమును పరిరక్షించుము:** క్రీస్తు సంఘము సత్యమునకు స్థంభమును దాని ఆధారమునై యున్నది (I తిమో 3:15). పౌలు విశ్వాసమును కాపాడుకొన్నాడు, దాన్ని పరిరక్షించాడు (2 తిమో 4:6-8). అతడు సత్యమును పరిరక్షించుటకు సిద్ధపడియున్నాడు (ఫిలిప్పీ 1:17). ప్రేమతో సత్యమును చెప్పాలి (యాకోబు 5:19). కొందరు సత్యమును మార్చుటకు ప్రయత్నిస్తారు (2 తివెూ 4:4). మనందరము సత్యవాక్య ప్రియులమై దానిని పరిరక్షించాలి.

సత్యము ఒకనిని స్వతంత్రునిగా చేయును (యోహాను 8:32), మనము సత్యమువలన జనింపజేయబడ్డాము (యాకోబు 1:18; I పేతురు 1:23), మనము సత్యమునకు లోబడినప్పుడు మన ఆత్మలు పవిత్ర పరచబడతాయి (I పేతురు 1:22). అందువలన సత్యము పాపము నుండి మనలను విడుదల చేయును (రోమా 6:17-18). సత్యము రక్షణను ప్రసాదిస్తాది (ఎఫెసీ 1:13). ఏలయనగా మార్గము, సత్యము జీవమైయున్న యేసు క్రీస్తు యొక్క రక్తము దరికి అది మనలను చేర్చును (యోహాను 14:6).

సత్యవాక్యము యెడల నీ బాధ్యతను నెరవేర్చుచున్నావా? **- వేన్స్ హట్టన్**

# క్రొత్త నిబంధనలేని రోజులలో క్రీస్తు సంఘము ఎట్లుండెను?

# (What was the church like when they didn't have the New Testament?)

*-Wes McAdams*



మనము క్రొత్త నిబంధన సంఘమని తరుచు చెప్పుకొంటాము. లేదా మొదటి శతాబ్దపు సంఘమని క్రీస్తు సంఘమును గూర్చి చెప్పుకొంటాము. కొరింధు సంఘములోని పాపములను కలిగి యున్నామని గాని, గలతీయలో యున్న అబద్ధ బోధనలను కలిగి యున్నామని గాని నా ఉద్దేశ్యము కాదు. మొదటి శతాబ్ధపు సంఘములు పరిపూర్ణమైనవని నేననుకొ నడం లేదు.

మొదటి శతాబ్ధపు సంఘము వలెమేమున్నామని మనము చెప్పునప్పుడు గత రెండు వేల సంవత్సరములలోను దేవతార్చన, కేధోలిసిజమ్, డినామినేష నలిజమ్ మొ॥గు అనేక సంగతులు క్రైస్తవ మతములో ప్రవేశించి దాని అసలు రూపు రేఖలను మార్చి వేయుట జరిగినది. అది మొదటి శతాబ్ధములో యున్న క్రైస్తవ్యము కాదు. గనుక మొదటి శతాబ్ధములో క్రైస్తవులు, సంఘములు ఎట్లున్నవో అట్లే నేడు మనమును ఉండుటకు ప్రయత్నము చేయుచున్నాము. ఇంకొక మాటలో క్రొత్త నిబంధన క్రైస్తవ్యమును పునరుద్ధరిం చుటకు నేటి క్రీస్తు సంఘము కృషి చేయుచున్నది.

అయితే క్రీస్తు సంఘారంభదినాల్లో వారికి లిఖితపూర్వకంగా క్రొత్త నిబంధన లేదు. ఉదాహరణకు కొరింధులోని క్రీస్తు సంఘముకు పౌలు వ్రాసిన పత్రికలు ఉన్నాయి. మరల యితరులు వ్రాసిన పత్రికల యొక్క ప్రతులు వారి యొద్ద ఉండి యుండవచ్చును కూడ, గాని వారికి

27 పుస్తకములు గల క్రొత్త నిబంధన ఆనాడు లేదు.

అధికారమంతయు క్రొత్త నిబంధన నుండియే కలుగుచున్నందున వారి యొక్క అధికారము ఎక్కడ నుండి వచ్చెను? సంఘముగా, క్రైస్తవులుగా వారేమేమి చేయాలో ఎట్లు నిశ్చయించేవారు?

### అపొస్తలులు, ప్రవక్తలు

క్రీస్తు సంఘము యొక్క ఆరంభము నుండియు, క్రైస్తవులు యేసు ప్రభువు చిత్తమును తెలిసికొనవలెనంటే వారు అపొస్తలులబోధకు కట్టుబడి యుండాలని ఎరుగుదురు(అపొ.కా. 2:42). అపొస్తలులు యేసు క్రీస్తుకు అధికార పూర్వక ప్రతినిధులు వారు పరిశుద్ధాత్మ వలన సర్వసత్యము లోనికి నడిపింపబడిరి (యోహాను 16:13). యేసు ప్రభువు వారికి చెప్పినవన్నియు పరిశుద్ధాత్ముడు వారికి జ్ఞాపకము చేయుచుండెను (యోహాను 14:26). వారు క్రీస్తు మనస్సును కలిగి యుండిరి (I కొరింథీ 2:16). గనుక మనము క్రొత్త నిబంధన సంఘముగా, క్రీస్తు సంఘముగా యున్నామన్నప్పుడు వారివలెనే మనమును అపొస్తలుల బోధను అనుసరించుచున్నామని చెప్పుచున్నాము.

"మన మందరము విశ్వాస విషయములలోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణపురుషుల మగు వరకు అనగా క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత గలవారమగు వరకు ఆయన ఈలాగు నియమించెను, పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధిజెందుటకును, పరిచర్యధర్మము జరుగుటకును ఆయన కొందరిని అపొస్తలులు గాను, కొందరిని ప్రవక్తలుగాను, కొందరిని సువార్తికులు గాను, కొందరిని కాపరులుగాను, ఉపదేశకులుగాను నియమించెను" అని పౌలు చెప్పాడు (ఎఫెసీ 4:11-13). యిది చాల ప్రాముఖ్యమైన పట్టిక.

అద్భుతరీతిగా పరిశుద్ధాత్మతో నడిపించబడిన అపొస్తలులేగాక మరికొందరు ప్రవక్తలు కూడ యుండిరి. వారి ద్వారా కూడ దేవుడు మాట్లాడెను. అయితే ఈ అద్భుతవరములు నిలిచిపోవునని పౌలు కొరింథు సంఘమును హెచ్చరించెను. "ప్రేమ శాశ్వత కాలముండును. ప్రవచనములైనను నిరర్థకమగును" అని అతడు హెచ్చరించాడు (I కొరింథీ 13:8). దేవుని యొక్క పరిపూర్ణచిత్తము అపొస్తలుల ద్వారా బయలు పరచబడి గ్రంథస్థము చేయబడగానే ఈ అద్భుత వరములన్నియు గతించిపోయెను. క్రొత్త నిబంధనలోని 27 పుస్తకములలో సంపూర్ణమైన దేవుని చిత్తము నేడు మనకు బయలు పరచబడియున్నది. అయితే ఈ అద్భుత వరములున్నంతకాలము మొదటి శతాబ్దపు క్రీస్తు సంఘము ప్రవక్తలు, అపొస్తలుల ద్వారా దేవుని చిత్తమును

తెలిసికొనగలిగిరి.

## సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు

మొదటి శతాబ్ధపు సంఘము ఏమి చేయాలో చేయకూడదో బోధించుటకు కేవలము అపొస్తలులు ప్రవక్తలే గాక యితరులు కూడ యుండిరి. అపొస్తలులు తిమోతి, తీతు లాంటి వారికి తర్ఫీతు నిచ్చిరి. ఈ సువార్తికులు పలు స్థానిక సంఘములకు వెళ్లి అపొస్తలులు వారికేమి బోధించారో దానిని సంఘములకు ఉపదేశించేవారు.

ఈ సువార్తికులు సంఘమునకు ఉపదేశించుచు, ఖండించుచు గద్దించుచు దీర్ఘశాంతముతో వారి మధ్య పని చేయాలి. (2 తిమోతి 4:2).

వారు ప్రతి స్థానిక సంఘములోను పెద్దలను ఏర్పాటు చేయాలి (తీతు 1:5).

వారు అపొస్తలుల యొద్ద వినిన సత్యమును ఇతరులకు బోధించుటకు సామర్ధ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపవలెను (2 తిమో 2:2).

అపొస్తలుల బోధను నేర్చుకొని యితరులకు దానిని అందజేయుటకు కృషి చేయుచున్న నేటి సువార్తికులు మొదటి శతాబ్ధపు సువార్తికుల అడుగు జాడలలో నడుచుకొనుచున్నారు. మన మధ్య ఇప్పుడు అపొస్తలులెవరులేరుగాని, క్రొత్త నిబంధన పుటలలో వారి బోధ లిఖితమై మన కున్నది. క్రీస్తు యొక్క వర్తమానమును యితరులకు అందజేయుటకు నేటికిని మనకు సువార్తికులు అవుసరమై యున్నారు.

గనుక మొదటి శతాబ్ధపు క్రీస్తు సంఘము అపొస్తలుల బోధను ఉపదేశించిన సువార్తికులను, వాక్యములో పరిపక్వము జెందిన పెద్దలను, ఉపదేశకులను కలిగి యుండెను. పెద్దలు స్థానిక సంఘముపై పర్యవేక్షణ కలిగి, వారి ఆత్మీయ క్షేమము కొరకు శ్రమించు వారై యుండిరి. స్థానిక సంఘస్థులు పెద్దల యొక్క మాట చొప్పున నడువ బద్ధులై యుండిరి. హెబ్రీ పత్రిక లేఖకు డిట్లనుచున్నాడు: "మీ పైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పజెప్పవలసిన వారి వలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక ఆనందముతో చేయునట్లు వారి మాటవిని వారికి లోబడి యుండుడి". (హెబ్రీ 13:17).

పెద్దలు, సువార్తికులు నేటికి కూడ సంఘములో ప్రముఖ పాత్రను వహించు చున్నారు. క్రొత్త నిబంధన ఇంకా తయారగుచున్న దినములలో వారి పాత్ర మరింత అధికముగా యుండెను, ఇప్పుడు క్రొత్త నిబంధన మన కీయబడియున్నది గనుక, సంఘాధి పత్యము విషయము లలో దాని యొక్క ఉపదేశమును ఎవరు ఉల్లంఘించకూడదు.

## పాత నిబంధన లేఖనములు

తదుపరి, మొదటి శతాబ్ధపు సంఘము బొత్తిగా లేఖనములు లేకుండా పోలేదు, వారి యొద్ద పాత నిబంధన ఇంకా ఉండియుండెను. వారి సమాజములలో పాత నిబంధన లేఖనములను బహిరంగముగా చదువుచు యుండిరి (I తిమో 4:13). వారు దాని నుండి బోధించేవారు. యేసు క్రీస్తు వారి ప్రధాన యాజకుడని, వారి పాపపరిహార యాగ మని సంఘము నూతన ఇశ్రాయేలని, అబ్రాహాము, నోవహు, మోషే, దానియేలుల వంటి వారి విశ్వాసమును వారు అనుకరించాలని పాత నిబంధన నుండి వారికి బోధించేవారు (హెబ్రీ 11 అధ్యా). "ఏలయనగా ఓర్పువలనను, లేఖనముల వలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడి యున్నవి" యని పౌలు బోధించెను (రోమా 15:4).

## క్రొత్త నిబంధన లేఖనములు

చివరగా, క్రీస్తు సంఘము క్రొత్త నిబంధన లేఖనములను కలిగి యుండెను. క్రొత్త నిబంధన అంతా సమకూర్చబడివారికి అప్పుడు లేదు. గాని ఒకటి రెండు పత్రికలు గాని పుస్తకములు గాని వారికి లభించి యుంటే అది ఒక గొప్ప ఆశీర్వాదముగా పరిగణింపబడేది. ఉదా: ఎఫెసులోని సంఘము పౌలు వారికి వ్రాసిన పత్రిక అందుకొనగానే, వారు దాని ప్రతులను తయారుచేసి యితర స్థానిక సంఘములకు పంపుటయే గాక, ఆ పత్రికను వారును పదే పదే చదివించుకొనేవారు. దానిలోని ప్రతి మాటను ఆస్వాదించేవారు.

అపో. పేతురు కూడ పౌలు వ్రాసిన పత్రికలను అందరు చదువ వలెనని హెచ్చరించేవాడు: "మరియు మన ప్రభువు యొక్క దీర్ఘశాంతము రక్షణార్థ మైనదని యెంచుకొనుడి. ఆలాగు మన ప్రియసహోదరుడైన పౌలు కూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు. వీటిని గూర్చి తన పత్రికలన్నింటిలోను బోధించుచున్నాడు: అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును, అస్థిరులైన వారును తక్కిన లేఖనములను అపార్థము చేసినట్లు తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుచున్నారు"(2 పేతురు 3:15-16).

నేడు 27 పుస్తకములు కలిగిన క్రొత్తనిబంధన మనము కలిగియున్నాము. ఎంతో దీవించబడియున్నాము. అది విరివిగా మనకు లభ్యమగుచున్నది. యేసు క్రీస్తుకు చెందిన సంఘము వలె మనము ఉండగోరుచున్న యెడల, పెంతెకోస్తు తరువాత మొదటి క్రైస్తవులేమి చేసారో దానినే మనమును చేయాలి. అపొస్తలుల బోధయందు నిలిచి యుండాలి.

– వెస్ మెక్ ఆడమ్స్

# క్రీస్తు లేపబడి యుండకపోతే...?

## (If Christ be not Raised)

***- Raymond Elliott***



క్రొత్త నిబంధన యొక్క ప్రాముఖ్య బోధ యేసు క్రీస్తు యొక్క పునారుత్థానము. క్రొత్త నిబంధనలో ఆయన పునరుత్థానమును గూర్చి 38 రిఫరెన్సులు వున్నాయి. మరణముపై ఆయన విజయాన్ని గూర్చి అపొస్తలుల కార్యముల గ్రంథము ఒక్క దానిలోనే 13 సార్లు చెప్పబడి యున్నది. గనుక అది అపొస్తలుల యొక్కయు ఆత్మావేశ ప్రజల యొక్కయు బోధకు కేంద్రమైయుండెను. మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క పునరుత్థానమును ఒకడు విశ్వసించిన యెడల బైబిలులో వ్రాయబడిన మిగతా అన్ని అద్భుతములను అంగీకరించుట తేలిక యగును. ఎవడైనా ప్రభువైన యేసు యొక్క పునరుత్థానమును తిరస్కరించిన యెడల, అతడు మిగతా అద్భుతములను తిరస్కరించును.

"కొరింథులో నున్న దేవుని సంఘమునకు" అపో. పౌలు వ్రాసిన మొదటి పత్రికలో యేసు క్రీస్తు యొక్క పునరుత్థానమును గూర్చి అతడు సవిస్తరముగా వ్రాసాడు. అంతేగాక క్రీస్తు యొక్క రెండవ రాకడలో జరుగు సార్వజనిక మృతుల పునరుత్థానము క్రీస్తు మృతులలో నుండి తిరిగి లేచుటపై ఆధారపడియున్నదని అతడు తెలియజేసాడు. వీటిలో ఒక దానిని కాదంటే రెండవ దానిని కాదన్నట్లే. పౌలు యొక్క కాలములో గ్రీకులు శరీరపునరుత్థానము నందు విశ్వసించ లేదు. యూదులలో సద్దూకయ్యులు కూడ పునరుత్థానము లేదనెడి వారు (మత్తయి 22:23). I కొరింథీ 15వ అధ్యాయములో అపో. పౌలు ఈ ప్రాముఖ్యాంశ మును గూర్చి వివరించాడు. క్రీస్తు గనుక మృతులలో నుండి లేపబడి యుండక పోతే దిగువ నుదహరించిన సంగతులు సంభవించును.

**క్రీస్తు లేపబడకపోతే మేము చేయు ప్రకటన వ్యర్థమే (I కొరింథీ 15:14) :** అపొస్తలుల బోధ యొక్క ముఖ్యాంశము యేసు క్రీస్తు యొక్క పునరుత్థానము. అదేమనగా "లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి బొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను" (I కొరింథీ 15:3-4). అపొస్తలులు చేసిన మొట్టమొదటి సువార్త ప్రసంగము క్రీస్తు యొక్క మరణ సమాధి పునరుత్థానమును గూర్చి యుండెను (అపో.కా. 2:24,30,31).

**మీ విశ్వాసము వ్యర్థమే (15:14-17):** యేసు ప్రభువు దేవుడనే మన విశ్వాసము ఆయన పునరుత్థా నముపై ఆధారపడి యున్నది. ఆయన తిరిగి లేచి యుండక పోతే ఆయన చెప్పినవి అబద్ధములు ఏలయనగా ఆయన చనిపోయి తిరిగి లేతునని చెప్పెను."యేసు– ఈ దేవాలయ మును పడగొట్టుడి, మూడు దినములలో దానిని లేపుదునని వారితో చెప్పెను. యూదులు ఈ దేవాలయమును నలువది యారు సంవత్సరములు కట్టిరే; నీవు మూడు దినములలో దానిని లేపుదువా అనిరి. అయితే ఆయన తన శరీరమను దేవాలయమును గూర్చి యీ మాట చెప్పెను. ఆయన మృతులలో నుండి లేచిన తరువాత ఆయన ఈమాట చెప్పెనని ఆయన శిష్యులు జ్ఞాపకము చేసికొని, లేఖనమును యేసు చెప్పిన మాటను నమ్మిరి" (యోహాను 2: 19-22). (లూకా 9:22 మరియు మత్తయి 12:40 కూడ చూడుము).

యేసు మృతులలో నుండి లేపబడని యెడల ఆయన మరణమును సమాధిని జయించలేని బలహీనుడై యుండును. దేవుని విమోచన క్రియ అంతయు యేసు యొక్క పునరుత్థానముపై ఆధారపడి యుండెను. ఆయన యందు విశ్వాస ముంచిన వారికది ఆత్మీయ శక్తినిచ్చెను.

**మేము అబద్ధ సాక్షులుగా అగుపడు దుము:(I కొరింథీ 15:15)**: మీరు నాకు సాక్షులైయుందురని యేసు అపొస్తలులకు చెప్పెను (అపొ.కా 1:8). క్రీస్తు మృతులలో నుండి లేపబడకపోతే అపొస్తలులందరు అబద్ధ సాక్షులగుదురు. వారందరు తిరిగి లేచిన యేసును చూచితిమని సాక్ష్యమిచ్చారు. అపొస్తలులు తమ్మును తాము అందరు మోసగించబడి అయినా యుండాలి. మనుష్యులకు వ్యతిరేకముగా అబద్ధ సాక్ష్యము చెప్పుట ఘోరము, క్రీస్తుకు వ్యతిరేకముగా అబద్ధసాక్ష్యము చెప్పుట అంతకన్నా ఘోరము.

**మీరింకను మీ పాపములలోనే యున్నారు:(17వ):** మృతులలో నుండి లేపబడక ఇంకా మృతులలోనే యుండే విమోచకుడు విమోచకుడు కానే కాదు! యేసు మన పాపముల నిమిత్తమై మృతి బొందెను, నిజమే. "ఏలయనగా శత్రువు లమై యుండగా ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధానపరచబడిన యెడల సమాధాన పరచబడిన వారమై ఆయన జీవించుట చేత మరి నిశ్చయముగా రక్షింప బడుదుము" (రోమా 5:10). ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి మనము నీతిమంతు లముగా తీర్చబడుటకై లేపబడెను" (రోమా 4:25).

**అంతేకాదు, క్రీస్తు నందు నిద్రించిన వారును నశించిరి(18వ):** క్రీస్తుకు లోబడి ఆయన కొరకు జీవించి మరణించినవారు కూడ క్రీస్తు లేపబడియుండకపోతే నశించారు. తండ్రియైన దేవుని యెదుట వారు ఒక ఉత్తరవాదిలేకుండా పోయారు. దేవునికి వారికి మధ్యవర్తి యెవడు లేనందున వారికి సహాయపడే వాడె వరును లేరు. క్రీస్తు లేపబడి యుండకపోతే వారందరు దేవుని సమక్షములో తమ పాపములతో యున్నారు. అయితే యేసు ఇట్లు చెప్పారు. "దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది. ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవన పునరుత్థాన మునకును కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28-29).

**ఈ జీవిత కాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించు వారమైన యెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము (15:19):** క్రీస్తు లేపబడి యుండకపోతే అవిశ్వాసుల కన్నా విశ్వాసుల పరిస్థితియే ఘోరముగా యుండును. వారి నిరీక్షణ జాలి గొల్పును. క్రీస్తు లేపబడకపోతే క్రైస్తవులు క్రీస్తునందలి నిరీక్షణను బట్టి పొందిన శ్రమలు, హింసలు, మరణము కూడ వ్యర్థమే. అపొ. పౌలు తాను పొందినవి క్షణమాత్రముండు చులకని శ్రమలని వర్ణించాడు. ఎందువలననగా అతడు

అంతకంతకు ఎక్కువగా యుండు నిత్యమైన మహిమ కొరకు ఎదురుచూచు చున్నాడు (2 కొరింథీ 4:17,18). క్రీస్తు లేపబడియుండకపోతే ఆశ్రమలన్నియు వ్యర్థము.

అయితే క్రైస్తవునికి ఈ వాగ్దాన మున్నది: "మన ప్రభువగు యేసు క్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక. మృతులలోనుండి యేసు క్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయ మైనదియు, నిర్మలమైనదియు వాడబార నిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు ఆయన తన విశేషక నికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను" (I పేతురు 1:3).

యేసు క్రీస్తు పునరుత్థానము స్థిరమైన వాస్తవమని అపొ.పౌలు I కొరింథీ 15:20-22 లో వక్కాణించాడు. క్రీస్తు తిరిగిలేచి, పరమున కారోహణుడు కావకముందున్న నలువది దినములలో ఆయన వివిధ వ్యక్తులకు పది మారులు అగుపడెను. మగ్దలేనే మరియకు వేరొక మరియకు మొదట ఆయన అగుపడెను. "ఆయన కేఫాకును తరువాత పండ్రెండు గురికిని కనబడెను అటువిమ్మట ఐదువందలకు ఎక్కువైన సహోదురులకు ఒకే సమయమందు కనబడెను''. "తరువాత ఆయన యాకోబుకును అటు తరువాత అపొస్తలులందరికిని కనబడెను" అని అపొ. పౌలు చెప్పాడు (I కొరింథీ 15:5-9). గనుక యేసు క్రీస్తు మృతులలోనుంచి తిరిగి లేచినట్లున్న రుజువులు అత్యధికమైనవి.

ఆయన పునరుత్థానుడైన తరువాత అపొస్తలుల జీవితములు మార్చబడినవి. రోమా సామ్రాజ్యమంతటిలోను క్రైస్త వ్యము అతి త్వరితముగా వ్యాప్తి జెందెను. రెండువేల సంవత్సరములకు పైగా క్రీస్తు యొక్క పునరుత్థానము వలన ప్రపంచ మందంతటా కోట్లకొలది ప్రజల యొక్క జీవితములు నేటికిని ప్రభావితములగు చున్నవి. వారందరు యేసు క్రీస్తు దేవుడని నమ్ముదురు. అపొ.పౌలు, ఇట్లనుచు న్నాడు: "మీరు పాపమునకు దాసులై యుంటిరి గాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో దానికి హృదయ పూర్వకముగా లోబడిన వారై పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి. ఇందుకు దేవునికి స్తోత్రము'' (రోమా 6:17-18). రక్షింపబడిన వీరు క్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానముల క్రమమునకు బాప్తిస్మము ద్వారా లోబడిరి. బాప్తిస్మము పొందిన వారందరు నూతన జీవితము జీవించుటకై లేపబడిరి. ఎరువు తెచ్చుకొనిన అరిమతయి యోసేపు సమాధిలో యేసు పాతిపెట్టబడినను అది ఇప్పటికీ ఖాళీగానే యున్నది. యేసు మృతులలోనుండి సజీవుడై తిరిగి లేచెననుటకు యిది అత్యంత శక్తివంతమైన నిదర్శనము!!

– రేమండ్ ఇల్లియట్

# పులిపిండి వ్యాపించును

## (Yeast spreads)

***Rick Cunningham***

"పులిసిన పిండి కొంచమైనను ముద్ద అంతయు పులిచేయునని మీరెరుగరా?" (I కొరింథీ 5:6).

పులి (Yeast) ఏక కణాంగ సూక్ష్మజీవి, అది తీపి పదార్థములపై యుండి వాటిని పుల్లగా చేసి ఆల్కహాలు (మాదక ద్రవ్యము) తయారు చేయును. రొట్టెలు వగయిరా పులి చేయుటకు దానినుపయోగింతురు.

పులి పిండిని గూర్చి కొరింథీయులకు వ్రాసినప్పుడు పౌలు వారికి రొట్టెల తయారీ విధాన పాఠములు నేర్పుచున్నాడా? కాదు. గాని ఈ సందర్భ ములో పాపమును గూర్చి అతడు చెప్పుచున్నాడు (I కొరింథీ 5:1-12). కొరింథు సంఘములో ఒకడు తన తండ్రి భార్యతో కాపురము చేయుచుండగా వారు దానిని సమ్మతించారు. ఆ మనుష్యుని పాపము విషయంలో వారు కనుబరచిన స్వభావానికి పౌలు వారిని గద్దించాడు. అది వారిలో మరింత పాపముకు దారితీస్తాది. పులిపిండి వలె ఈ పాపము సంఘమంతటికి వ్యాపించును.

పరిశుద్ధతను ప్రాపకము చేయుట సంఘము యొక్క పనియై యున్నది. పాపమును గూర్చి మారు మనస్సు పొందాలి. దానిని ప్రమోట్ చేయ కూడదు. వ్యక్తిగత పాపములు వ్యక్తిగతముగానే పరిష్కరింప బడాలి. బహిరంగ పాపములు సంఘములో ఖండించ బడాలి. వాటిని గూర్చి మారు మనస్సు తీసుకొని రావాలి.

ఈ సూత్రమును కొందరు గ్రహించు కొందురు, మరికొందరు గ్రహించు కొనరు. ఇది ఆశ్చర్యము. పులిసిన పిండి కొంచెమైనను ముద్ద అంతయు పులి చేయునని ఎరిగిన వారు తన ప్రజలు పరిశుద్ధముగా యుండాలని దేవుడు కోరుచున్నట్లు ఎరుగుదురు. అయితే పాపమును గూర్చి మారు మనస్సు గాక సహనమును బోధించు సంఘములు తమకు తామే మరింత పాపములో కూరుకొనిపోయే స్థితిలో యుంటారు.

పులిపిండి సమృద్ధిగా యున్నది. అది గాలిలో కూడ కనబడును. అట్లే పాపము కూడ సమృద్ధిగా యున్నది. అయితే దానిని సహించుచున్నావా? దానిని గూర్చి మారుమనస్సు పొందుచున్నావా? తేల్చుకోవాలి. దానిని సహియిస్తే పులిసిన పిండివలె సంఘమంతటిని పాపభూ యిష్టము చేయును, పులిసిన పిండి కొంచెమైనను ముద్ద అంతటిని పులి చేయునని నీ వెరుగవా?

– రిక్ కన్నింగమ్

# వారు నిర్లక్ష్యము చేసిరి
## (They made Light of it)

***- John Harris***

మత్తయి 22 లో ఒక రాజు యొక్క కుమారుని వివాహమును గూర్చిన ఉపమానమును యేసు చెప్పారు: “పరలోక రాజ్యము తన కుమారునికి పెండ్లి విందు చేసిన యొక రాజును పోలి యున్నది. ఆ పెండ్లి విందుకు పిలువ బడిన వారిని రప్పించుటకు అతడు తన దాసులను పంపినప్పుడు వారు రానొల్లకపోయిరి. కాగా అతడు ఇదిగో నా విందు సిద్ధపరచి యున్నాను: ఎద్దులును క్రొవ్విన పశువులను వధింపబడినవి; అంతయు సిద్ధముగా ఉన్నది; పెండ్లి విందుకు రండని పిలువ బడిన వారితో చెప్పుడని వేరే దాసులను పంపెనుగాని వారు లక్ష్యము చేయక ఒకడు తన పొలమునకు మరియొకడు తన వర్తకమునకు వెళ్లిరి” (మత్తయి 22:1-14).

ఈ ఉపమానమంతటిలోను దేవుని కృపాప్రేమలను మనము కనుగొన గలము. “యెహోవా దయాళుడు ఆయన కృప నిత్యముండును ఆయన సత్యము తరతరములుండునని” దావీదు చెప్పాడు (కీర్త 100:5). ఈ ఉపమానములో రాజు, ఇదిగో నావిందు సిద్ధపరచి యున్నాను, ఎద్దును క్రొవ్విన పశువులును వధింపబడినవి, పెండ్లి విందుకు రండని పిలువ బడిన వారికి కబురు పంపెను. విందు ఏర్పాటు చేయుటలో తప్పేమీ లేదని అందరు అంగీకరింతురు. 4వ వచనములో దేవుని దీర్ఘశాంతము వర్ణించబడినది. రాజు రెండవసారి వారికి వర్తమానము పంపెను. ఎవడును వధింపవలెనని యిచ్ఛయింపక అందరు మారు మనస్సు పొందాలని కోరుచు దేవుడు మన యెడల దీర్ఘ శాంతము కలిగి యున్నారు(2 పేతురు 3:9).

గాని వారు ఆ పిలుపును లక్ష్యము చేయక రానొల్లక పోయిరి. విందుకు పిలువబడిన వారు దానిని లక్ష్యము చేయలేదు. వారి మనస్తత్వము అట్లుండెను. అది వారికి అంత ప్రాముఖ్యము కాదు. ప్రభువు యొక్క ఆహ్వానమును గూర్చి కొందరు అట్లే తలంచెదరు. ఆయన ఆహ్వానమును లక్ష్య పెట్టనవుసరం లేదని వారనుకొంటారు. అది వారి కంత ప్రాముఖ్యము కాదు గనుక లక్ష్యపెట్టరు. పాపులైనవారు సువార్తను విని దానికిలోబడి రక్షణ పొందవలెనని ప్రభువు వారిని ఎల్లవేళలా ఆహ్వానించుచునే యున్నారు. గాని వారు దానిని లక్ష్యము చేయక యున్నారు. ఆ ప్రభువు యొక్క ఆహ్వానమును లక్ష్యము చేయకపోతే అది పాపమే.

నేటి ప్రజలు లేఖనములను లక్ష్యము చేయక యున్నారు. "దైవా వేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును ఖండించుటకును తప్పు దిద్దుటకును నీతి యందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నదని" అపొ.పౌలు చెప్పాడు (2 తిమో 3:16-17). "మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగ పలికిరి యని" అపొ. పేతురు చెప్పాడు (2 పేతురు 1:21). దేవుని వాక్యము మన ఆత్మలను రక్షించుటకు శక్తి గలది యని యాకోబు వ్రాసాడు (యాకోబు 1:21). అయినను సరే, ప్రజలు నేటికిని దేవుని వాక్యమును లక్ష్యము చేయక యున్నారు. "మీరు సత్యమును గ్రహింతురు; సత్యము మిమ్మును స్వతంత్రులునుగా చేయునని" మన ప్రభువు చెప్పారు (యోహాను 8:32). స్వతంత్రులునుగా చేయు శక్తి వాక్యమున కున్నది. ఏలయనగా దేవుని బిడ్డకానివాడు పాపమునకు బానిసయే. "లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించు కొందురో అది చావు నిమిత్తముగా పాపమునకు దాసులై యుంటిరి గాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింప బడితిరో, దానికి హృదయ పూర్వకముగా లోబడినవారై పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము" (రోమా 6:16-18).

ప్రజలు తరుచు పాపమును లక్ష్యము చేయరు. "పాపము ప్రజలకు అవమానము తెచ్చును" అని సొలోమోను చెప్పాడు (సామె 14:34). " మీ పాపము మిమ్మును పట్టుకొనును" అని వాక్యము చెప్పుచున్నది (సంఖ్యా 32:23). దేవుని ఆజ్ఞలకు లోబడకపోతే మీరు పరలోకమునకు వెలుపలయుందురు." జీవ వృక్షమునకు హక్కు గలవారై గుమ్మములగుండ ఆ పట్టణములోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు" (ప్రక 22:14). యోబు వలె దేవుని వాక్యమును మనము గౌరవించాలి. "ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడిచి తిరుగలేదు. ఆయన నోటి మాటలను నా స్వాభిప్రాయము కంటె ఎక్కువగా ఎంచితిని" యని అతడు చెప్పాడు (యోబు 23:12).

అనేకులు తమ ఆత్మల విలువను లక్ష్యము చేయరు ''ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును (ఆత్మను) పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము? మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా ఏమి ఇయ్యగలడు?. అని యేసు బోధించారు (మార్కు 8:36). కొందరు తీర్పును గూర్చి లక్ష్యము చేయరు. గాని ఒకానొక దినమందు మనమందరము క్రీస్తు న్యాయ పీఠము యెదుట ప్రత్యక్షమవుతాము (2 కొరింథీ 5:10). కొందరు నరకమును గూర్చి లక్ష్యము చేయరు. అయితే ధనవంతుడు పాతాళములో బాధపడుచు కన్ను లెత్తిచూచినట్లు యేసు చెప్పారు (లూకా 16:23). మిత్రులారా, దేవుని వాక్యాన్ని, రక్షణ సంకల్పాన్ని ఎన్నడు నిర్లక్ష్యము చేయవద్దు!

**- జాన్ హేరిస్**

# అందరినీ దీవించాలని దేవుని కోరిక

## (God's desire to Bless all Men)

*- Wayne Barrier*



కీర్తనల గ్రంథములో 67 వ కీర్తన అత్యంత మధురమైనది. మానవులతో దేవునికి గల సంబంధము వలన కలుగు బలమైన వాగ్దానములు దాని యందు వివరించబడియున్నవి. అది యిట్లు చెప్పుచున్నది.

"భూమి మీద నీ మార్గము తెలియబడునట్లు నా అన్యజనులందరిలో నీ రక్షణ తెలియబడునట్లును దేవుడు మమ్మును కరుణించి మమ్మును ఆశీర్వదించును గాక. ఆయన తన ముఖ కాంతి మా మీద ప్రకాశింపజేయును

గాక.

"దేవా ప్రజలు నిన్ను స్తుతించుదురు గాక, ప్రజలందరు నిన్ను స్తుతించుదురు గాక, న్యాయమును బట్టి నీవు జనములకు తీర్పు తీర్చుదువు. భూమి మీదనున్న జనములను ఏలెదవు.

"జనములు సంతోషించుచు ఉత్సాహ ధ్వని చేయుదురు గాక. దేవా ప్రజలు నిన్ను స్తుతించుదురుగాక. ప్రజలందరు నిన్ను స్తుతించుదురుగాక.

"అప్పుడు భూమి దాని ఫలము లిచ్చును. దేవుడు మా దేవుడు మమ్మును ఆశీర్వదించును.

"దేవుడు మమ్మును దీవించును. భూదిగంత నివాసులందరు ఆయన యందు భయభక్తులు నిలుపుదురు" (కీర్తన 67:1-7)

దేవుడు మనలను ప్రేమించుచున్నారు. ఆయన మనకు సంతోషము, శాంతి, కృప, రక్షణ, అనుదిన సంరక్షణ, నిత్య గృహము అనుగ్రహించి దీవించాలని కోరుచున్నారు. ఆయన మనలను ఏల నియ్యాలని మనలను కోరుచున్నారు. మన మాయన వాక్యమునకు విధేయులగుట ద్వారా ఆయన మనలను పాలించును. ఆయన మార్గము, ఆయన చిత్తము మన జీవిత విధానమునకు ఆధారము కావాలని ఆయన కోరుచున్నారు. ఆయన మనకు నీతి న్యాయములతో తీర్పు తీర్చును.

మన జీవనమునకవసరమైన సంగతులను భూమి నుండి ఆయన మనకు పుట్టింతునని వాగ్దానము చేసియున్నారు. మనమాయనను ఘనపరచి, ఆరాధించి, స్తుతించి, గౌరవించి, ఆయనకు భయపడాలని కోరుచున్నారు.

మనము దేవుని వాక్యము ధ్యానించుచుండగా జీవితంలో ఉద్భవించు ప్రతి ప్రశ్నను ఎట్లు ఎదుర్కొనాలో తెలిసికొనగలము. మన గమ్యమేమిటి? ఇక్కడ ఎందుకు వున్నాము? ప్రతి జనాంగములోను యున్న ప్రతి వ్యక్తికి దేవుడు ఒక వుద్దేశ్యము కలిగి యున్నారు. మనం ఆయనకు లోబడాలని కోరుచున్నారు. అప్పుడాయన మనలను ఆశీర్వదించును.

నేడు మానవునికి దేవుని దీవెన లవసరము. నేటి లోకమును పట్టి పీడించుచున్న అనేక సమస్యలను దేవుని మార్గము పారద్రోలును. అందువలన దేవుడు మన జీవితములను ఏలనియ్యాలి. అప్పుడాయన దీవించును.

మన మాయన యందు విశ్వాస ముంచి విధేయత చూపునట్లు మనమే ఎంచుకొనాలని ఆయన కోరుచున్నారు. మనమాయనకు విధేయత చూపాలి లేదా ఆయనను తిరస్కరించాలి.

దాని పర్యవసానమును మనమే కోతుము.

**- వేయిన్ బేరియర్**

# యేసు ప్రేమించిన శిష్యుడు

# (The Disciple Jesus Loved)

***Dan R. Owen***



జెబెదయి కుమారుడగు యోహానును యేసు ప్రేమించారు. ఒక శిష్యుడెట్లుండాలో అతని జీవితం మనకు మాదిరియైయున్నది. అతడంటే యేసుకు ఇష్టము. మనము అనుకరించదగు ఒక ఆత్మీయ నాయకుడతడు.

సలోమి, జెబెదయలకు అతడు కనిష్ట పుత్రుడు. వారు జాలరులు, అతని కుటుంబము కష్టపడి పనిచేసేది. వారు తగినంత ఆదాయము, సుఖమయిన జీవితం జీవించేవారు. యోహాను సముద్రములో, వలలు వేయుచు, చేపలు పట్టుచు పెరిగాడు, గాని ఒక దినమందు యేసు అతని చూచి పిలిచారు. అతని

జీవితం మారిపోయింది.

యేసునను చూచి యోహాను ఆశ్చర్యపోయాడు. ఆయన అద్భుతములు, బోధలు, వ్యక్తిత్వము అంతా యోహానును కట్టడి చేసేసాయి. అతడు యేసును వెంబడిస్తూ త్వరలో ఆయన శిష్యుడై పోయాడు. ఆయనకు సన్నిహితుడైన మిత్రుడైపోయాడు. ఆయనతో కూడ రూపాంతరము పొందిన కొండ నుండి, గెత్సెమనెకు, సిలువ వరకు మరియు ఖాళీ సమాధి యొద్దకు ఆశ్చర్యమైన ప్రయాణము చేసాడు. ఈ యౌవనస్థుడు పరిపూర్ణముగా మార్చివేయబడ్డాడు. అతడు దేవునితో యున్నాడు. అది అతనికి తెలుసు, మరియు అతడు తన ప్రభువు యొక్క ఆజ్ఞలననుసరిస్తూ సర్వలోకానికి దాన్ని గూర్చి చెబుతాడు.

పరిశుద్ధాత్ముడు దిగిరావడం, పెంతెకొస్తునాడు వేల కొలది ప్రజలు మారడం, సంఘారంభ దినాల్లో క్రైస్తవ్యము విపరీతిగా వ్యాప్తి చెందడం వగయిరా అంతా యోహాను చూచాడు. దేవుని చేతిలో పరికరముగా అతడు వాడబడ్డాడు. అతడు విమర్శ సభలలోనికి పిలువ బడ్డాడు, హెచ్చరింపబడ్డాడు, బంధింపబడ్డాడు, విడుదల చేయబడ్డాడు, మరల బంధింపబడ్డాడు అయినను సువార్త బోధిస్తునే యున్నాడు. తార్సువాడైన సౌలు క్రీస్తు సంఘమును హింసించుటకు అతడు ప్రత్యక్షసాక్షిగా యున్నాడు. సంఘము చెల్లా చెదరిపోవుట చూచాడు, చివరకు సౌలుకు సహవాస హస్తము నందించాడు. అతడు మార్పునొంది క్రైస్తవుడయ్యాడు, అన్యజనులకు సువార్తికుడయ్యాడు.


యెరూషలేములో అతనిసోదరుడు హతసాక్షిగా మరణించుట చూచి యోహాను కలత జెందాడు. చివరకు పరిశుద్ధాత్మ వలన ఎఫెసుకు కొనిపోబడ్డాడు. డొమేషియన్ నిరంకుశ పాలన కాలములో అతడు పద్మాసు ద్వీపముకు జీవితకాల బందీగా వెలివేయబడ్డాడు. అక్కడ అతని ప్రభువు ఆయన గొప్పసంకల్పమును దర్శనము ద్వారా తెలియ జేసారు. దానినంతటిని గ్రంథస్తము చేయుమని చెప్పారు. క్రీ॥శ 98 వ సంవత్సరములో కడు వృద్ధుడును, బలహీనుడైన ఈ అపొస్తలుడు దేశ భ్రష్టత నుండి విడుదల చేయబడ్డాడు, ఆసియాకు తిరిగివచ్చాడు, తన మరణము వరకు సంఘముకు పరిచర్య చేయుచు వచ్చాడు.

యేసు ప్రేమించిన ఈ శిష్యుడు ఆయన అతనిపిలిచిన నాటి నుండి ఎఫెసులో మరణించే వరకు యేమీ తడబడలేదు. నాగటి మీద చేయి వేసి వెనుకకు చూడని వాని కథనము యోహానుది. అతని యజమాని ఎవరో అతడెరిగియుండెను. అంతమువరకు ఆయనను అతడు వెంబడించెను. శిష్యుడనగా అర్థము ఇదియే.

– డేన్ ఓవెన్స్

# దేవుని హస్తము
# (The Hand of God)

**- Bobby Dockery**



దేవుని హస్తము, దేవునిచేయి అను పదములు తరుచు లేఖనములలో మనకు కనబడును. మనం పాడేపాటలలో కూడ యిది తరుచు మనకు కనబడును. అనేక ఆశ్చర్యవిధములుగ దేవుని హస్తము మనకు కనబడ్డాది.

**సృష్టి యొక్క హస్తము :** దేవుని హస్తము వలన మనం నివసించు ఈ లోకము సృజింపబడెను. నిర్దేవులు, నాస్తికుల యుగములో మనము నివసించుచున్నాము. బైబిలు చెప్పుసృష్టి క్రమము కాదనుచు అమెరికాలో వార్తాపత్రికలలోను, విద్యార్థుల పుస్తకములలోను వ్యాసములు ముద్రించ బడుచున్నాయి. ఈ లోకం ఎట్లు కలిగింది? దీనికి ఒకే ఒక్క జవాబున్నది: సర్వశక్తిగల దేవుడు మాట్లాడారు, ఆయన హస్తము ఈ విశ్వాన్ని నిర్మించింది. "ఆదియందు నీవు భూమికి పునాది వేసితివి, ఆకాశములు కూడ నీ చేతిపనులే" (కీర్తన 102 : 25).

**సంరక్షించు హస్తము :** మనలను

సృజించిన హస్తమే మనలను పోషించు హస్తము కూడాను. "జీవరాసుల ప్రాణమును మనుష్యులందరి ఆత్మను ఆయన వశమున నున్నవిగదా" (యోబు 12:10). అన్ని విషయములలో దేవుని హస్తమున్నదని మనము తెలిసికొన గలము. సంరక్షించుదేవుని హస్తము, దీవించేహస్తము, కాపాడే హస్తము. "దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొన దగిన సహాయకుడు" (కీర్తన 46:1). "శ్రేష్టమైన ప్రతియీవియు, సంపూర్ణమైన ప్రతివరమును పరసంబంధ మైనదై జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును. ఆయన యందు ఏ చంచలత్వమైనను గమనా గమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు" (యాకోబు 1:17). ఆకాశపు వాకిండ్లు విప్పి ఆయన హస్తము తరచు మానవ జాతిని ఆశీర్వదించుచునే యున్నది (మలాకీ 3:10).

**రక్షణహస్తము :** *ప్రేమించు దేవుని హస్తమునకు మానవుడు తిరుగుబాటు చేసి పాపము చేసాడు. "ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యు లందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" (రోమా 5:12* ఆది. కా. *3:1-6) గాని దేవుడు* తన కృప చొప్పున మానవుని రక్షింప *గోరారు. ఆయన యొద్దకు తిరిగి రమ్మని దేవుడు తన చేతులు చాచియుంచారు. "అవిధేయులై యెదురాడు ప్రజలకు నేను దినమంతయు 'నా చేతులు చాచితిని" యని ఆయన చెప్పుచున్నారు" (రోమా 12:21).* పాపములో బడియున్నవారిని రక్షించుటకు యేసు ఈ లోకమునకు వచ్చి చేసిన పరిచర్య చాచిన దేవుని చేతికి గొప్ప ఉదాహరణయై యున్నది. *"ప్రయాసపడి భారము మోసి కొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను, దీనమనస్సు గలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నా కాడి సుళువుగాను, నా భారము తేలికగాను ఉన్నవి" యని ఆయన చెప్పెను (మత్తయి 11:28-30). మనం దేవుని చేతిలో యుంటే సురక్షితం. లేకుంటే శిక్షార్హులం!*

– బాబీ డోక్రీ



# బేతనియ సోదరీమణులు

# (Sisters of Bethany)

*- Kabita Gootam*



ఇది పదే పదే చెప్పబడుతున్న కథ. మార్త, మరియ వారి సోదరుడు లాజరును యేసు ప్రభువు ప్రేమించారు. "అంతట వారు ప్రయాణమై పోవుచుండగా, ఆయన యొక గ్రామములో ప్రవేశించెను. మార్త అను ఒక స్త్రీ ఆయనను తన యింట చేర్చుకొనెను. ఆమెకు మరియ అను సహోదరి ఉండెను. ఈమె యేసు పాదముల యొద్ద కూర్చుండి ఆయన బోధ వినుచుండెను. మార్త విస్తారమైన పని పెట్టుకొనుట చేత తొందరపడి ఆయన యొద్దకు వచ్చి – ప్రభువా నేను ఒంటరిగా పనిచేయుటకు నా సహోదరి నన్ను విడిచి పెట్టినందున నీకు చింత లేదా? నాకు సహాయము చేయుమని ఆమెతో చెప్పుమనెను. అందుకు ప్రభువు మార్తా, మార్తా నీవు అనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందర పడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే, మరియు ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను, అది ఆమె యొద్ద నుండి తీసివేయబడదని ఆమెతో చెప్పెను (లూకా

10:38-42). యేసు ప్రభువు, ఆయన శిష్యులు తమ తమ ఇండ్లకు ఆహ్వానింప బడినపుడు సీమోను, లేవి అయిన మత్తయి, జక్కయ్య మున్నగు వారిలో మరి కొన్ని ఉదాహరణలు చూస్తాం. యేసు ప్రభువు ఆయన తల్లి మరియ కానాలోని ఒక వివాహానికి ఆహ్వానింపబడ్డారు.

ఒకరిని మన ఇంటికి ఆహ్వానించి నపుడు ఆ అతిధికి ఆతిధ్యమిచ్చు లాగున మన ఇంటిని సిద్ధపరుచుకుంటాము. ఇంటిని శుభ్రపరచి వారికొరకు మంచి భోజనము తయారు చేస్తాము. ఇవన్నీ బాహ్యంగా జరిగే సిద్దపాటు గాని నీ కుటుంబజీవితము ఎలా ఉంది?

a) భార్య భర్తల మధ్య ప్రేమ ఉందా? పౌలు అంటున్నాడు "భార్యలారా, మీ భర్తలకు విధేయులై యుండుడి. ఇది ప్రభువును బట్టి యుక్తమైనది. భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి, వారిని నిష్టూర పెట్టుకుడి (కొలస్స 3:18,19). మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తనను వలె తన భార్యను ప్రేమింపవలెను. భార్యయైతే తన భర్త యందు భయము కలిగి యుండు నట్లు చూచుకొన వలెను(ఎఫెసి 5:33).

b) మన బిడ్డలు మనకు విధేయులా? పిల్లలారా, అన్ని విషయములలో మీ తల్లి దండ్రుల మాట వినుడి. ఇవి ప్రభువును బట్టి మెచ్చుకొన దగినది (కొలస్స 3:20). "పిల్లలారా ప్రభువునందు మీ తల్లి దండ్రులకు విధేయులై యుండుడి, ఇది ధర్మమే. నీకు మేలు కలుగునట్లు నీ తండ్రిని తల్లిని సన్మానింపుము అప్పుడు నీవు భూమి మీద దీర్ఘాయుష్మంతుడ వగుదువు. ఇది వాగ్దానముతో కూడిన ఆజ్ఞలలో మొదటిది"(ఎఫెసి 6:1,2).

c) మన పెద్దలను మనము గౌరవిస్తున్నామా?

d) మన బోధకులను మనము గౌరవిస్తున్నామా?

e) మన ప్రధమ స్థానమును యేసు ప్రభునకు, ఆయన సంఘమునకు ఇస్తున్నామా?


f) మన కుటుంబంలో కుటుంబ ప్రార్థన కలిగి ఉన్నామా?

g) మన బిడ్డలతో కలసి క్రమంగా సంఘ కార్యక్రమములకు హాజరవుతు న్నామా?

h) ఇతర క్రైస్తవులతో మనం సహవాసం కలిగి ఉన్నామా?

i) సిగ్గుపడ దగినది ఏదైనా మనం మన గృహంలో కలిగి ఉన్నామా?

యేసు ప్రభువు నీ హృదయంలోనికి నీ ఇంటిలోనికి రావడానికి ఇష్టపడు తున్నారు. ఆయన ఎట్టిపరిస్థితిలోను బలవంతగా ప్రవేశించరు. గాని సాతానుడు ఆహ్వానం లేకుండానే వచ్చేస్తాడు. వాడు మన జీవితాలపై మన కుటుంబాలపై దాడి చేస్తాడు. మన జీవితాలు కుటుంబాలు ఛిద్రం చేస్తాడు.



రోమాలోని క్రైస్తవులతో పౌలు అంటున్నాడు "పరిశుద్ధుల అవసరము లలో పాలుపొందుచు శ్రద్ధగా ఆతిథ్యము ఇచ్చుచుండుడి (రోమా 12:13)". సణుగుకొనకుండ ఒకనికి ఒకడు ఆతిధ్యము చేయుడి" (I పేతురు 4:9) "ఆతిథ్యము చేయ మరువకుడి". మనము అబ్రహాము, లోతు ఇచ్చిన ఆతిథ్యమును గూర్చి చదువుతాము (ఆది 18:1;19:1). షూనేమియురాలు ఎలిషా ఎపుడు ఆ గ్రామమునకు వచ్చినా ఆతనికి ఆతిధ్యమిచ్చేది. ఆమె గోడమీద ఆతనికి ఒక గది కట్టించి అందు మంచము, బల్ల పీట, దీప స్ధంభము ఆతనికొరకు ఏర్పరచింది(II రాజు 4:7-8).

క్రొత్త నిబంధనలో యేసు ప్రభువు అనేక గృహాలను దర్శించినట్టు చూస్తాం. ఆయన పేతురు ఇంటికి వెళ్లి ఆతని అత్తను స్వస్థపరిచారు. సమాజ మందిర అధికారి అయిన యాయిరు ఇంటికి వెళ్లి ఆతని కుమార్తెను మరణం నుండి లేపారు. ఆయన జక్కయ్య ఇంటికి వెళ్లి నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది, ఎందుకనగా ఇతడును అబ్రహాము కుమారుడే అని తెలిపారు. యొప్పేలో చర్మకారుడైన సీమోను ఇంటిలో పేతురు అతిథిగా ఉన్నప్పుడు తాను వెళ్లి అన్యులకు బోధించాలని ఒక దర్శనం చూసాడు. (అ॥పొ॥ 9:43). పౌలు దమస్కులోని యూదా ఇంటిలో ఉన్నప్పుడు అననీయ ఆతని కొరకు వచ్చాడు (అ॥పొ॥ 9:10-18). సహోదరి లూదియ ఫిలిప్పీ పట్టణంలో అపొస్తులనకు ఆతని బృందానికి ఆతిధ్యమిచ్చి ఈ పరిసరాలలో సువార్త ప్రకటించుటకు సాయపడింది. కొరింథులో నున్నపుడు అకుల, ప్రిస్కిల్ల లతో ఆతను నివసించాడు. (అ॥పొ॥ 18:32). మనము యేసు ప్రభుని మన జీవితంలోకి, హృదయంలోకి మన గృహంలోకి ఆహ్వానించినపుడు మనం ఆశీర్వదింపబడుతాము.

మార్త సోదరి మరియు ప్రభువు

పాదాల వద్ద కూర్చుంది. దేవుని వాక్యం కొరకు ఆమెకు దాహం ఉంది."దుప్పి నీటి వాగుల కొరకు ఆశపడునట్లు దేవా, నీకొరకు నా ప్రాణము ఆశపడు చున్నది...." (కీర్త 42:1). "మార్త విస్తారమైన పని పెట్టుకొనుట చేత తొందర పడుతుంది"(లూకా 10:40). మరియ ప్రభువు నోటి నుండి వచ్చే తీయని మాటలతో తృప్తి పొందుతూ ఉంటే మార్త శారీరక ఆహారం గురించి హైరాన పడుతుంది. యేసు ప్రభువన్నారు ఒకటి అవసరంగా ఉంది అని. రాజైన దావీదు కూడ ఒకటి కోరుతున్నాడు. "యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని దానిని వెదుకు చున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నాజీవిత కాల మంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను" (కీర్తన 27:4).

మరియ "ఉత్తమమైన దానిని" ఎంపిక చేసికొనినందువల్ల యేసు ప్రభువు ఆమెను ప్రశంసించారు. భౌతిక ఆహారం కంటే ఆమె ఆధ్యాత్మిక ఆహారం ఎన్నుకొంది. మనజీవితంలో మనం తీసికొనే నిర్ణయాల వల్ల మన జీవితం, దాని పరిణామాలు, ప్రతిఫలాలు ఆధారపడి ఉంటాయి. అబ్రహాము, లోతులు కలసి నివసించలేక పోయినందువల్ల ఒకరి నుండి ఒకరు విడిపోవాలనుకున్నారు. "లోతు కన్ను లెత్తి యోర్దాను ప్రాంతమంతటిని చూచెను. యెహోవా సొదొమ, గొమొఱ్ఱా అను పట్టణములను నాశనము చేయక మునుపు సోయరుకు వచ్చు వరకు అదంతయు యెహోవా తోటవలెను ఐగుప్తు దేశము వలెను నీళ్లు పారు దేశమై యుండెను. అందుచేత యోర్దాను ప్రాంతమంతటిని ఏర్పరచుకొనెను. లోతు ఆమైదాన మందున్న పట్టణముల ప్రదేశములలో కాపురముండి సొదొమ దగ్గర తన గుడారమును వేసికొనెను. సొదొమ మనుష్యులు దుష్టులును యెహోవా దృష్టికి బహు పాపులునై యుండిరి(ఆది 13:10-13). లోతు దుష్టుల మధ్య నివసించుటకు ఎన్ను కున్నాడు. పర్యవసానం మన మెరుగుదుము. మోషే రాజకుమారుని జీవితం జీవించ అవకాశమున్నప్పటికి దేవుని ప్రజలతో ఉండుటకు ఎన్ను కున్నాడు. మోషే పెద్దవాడైనపుడు విశ్వాసమును బట్టి ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు. అల్పకాలము పాప భోగము అనుభవించుట కంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుటకు ఎన్ను కున్నాడు (హెబ్రీ 11:24). యెహోషువ, అతని ఇంటివారు నిజ దేవుడైన యెహోవాను సేవించుటకు ఎన్నుకొని ఆయనను మాత్రమే వెంబడించారు.


అవసరమైనది అదే.

– కబిత గూటం

# గొప్ప ప్రాయశ్చిత్త దినము

# (Great Day of Atonement)

*- Jashua Gootam*



గొప్ప ప్రాయశ్చిత్త దినమున జరిగే బలులను గూర్చియు వాటి విధి విధానములను గూర్చియు యున్న హెచ్చరికలను ఈ పాఠములో తెలిసి కొందుము. లేవి 16:1-34 లో దీనిని గూర్చిన హెచ్చరికలన్నియు యున్నవి. సంఖ్య 29:5-11 లోను, 31:50లోను కూడా దీనిని గూర్చి చెప్పబడి యున్నది.

### యామ్ కిపూర్ (Yom Kippur)

ప్రాయశ్చిత్త దినమును హెబ్రీ భాషలో యామ్‌కిపూర్ అని యందురు. యామ్ కిపూర్ అనగా కప్పబడుదినము (the day of covering) అని యర్థము. హెబ్రీ భాషలో కఫార్ అనగా కప్పుట అని యర్థము. అదికాండము 6:14 లో అదే మాటవాడబడినది. ఓడకు బయటను వెలుపటను కీలుపూయుమని దేవుడు నోవహుతో చెప్పారు. గనుక ప్రాయశ్చిత్త దినమందు హెబ్రీయుల ఆరాధనలోని అనేక సంగతులు మరియు పాప విమోచన మొ॥గు సంగతులు జరుగును. ఆ రోజు జరుగు క్రియలన్నిటిలోను యేసు క్రీస్తు పని రూపకాలంకారముతో నిండి యున్నది. హెబ్రీయుడైన ప్రతివాడు దానిలో వ్యక్తిగతముగా పాల్గొని, అదంతయు తన కొరకే జరుగుచున్నదని భావించవలెను.

దేవునికి ఆయన నిబంధన ప్రజలకును మధ్య ప్రాయశ్చిత్త దినము రూపాలంకారవిమోచనము, సమాధాన ముగా అగుపడును. ఆ రోజు జరుగు బలులు, ప్రధాన యాజకుని విధులు దేవునికిని, ఆయన నిబంధన ప్రజలకు మధ్యయున్న సహవాసమును కొనసా గించుట కొరకు అవసరమై యున్నవి.

### ప్రాయశ్చిత్త దినమే ఎందుకు?

ప్రాయశ్చిత్తదినమును వర్ణించు అనేక కారణములు కలవు. మొదటిగా దేవుడు

పాపమును పరిగణించునట్లు అది పాపపరిహారమును సమర్పించును. మానవుని అజ్ఞానమువలన అతడు అతిక్రమించిన అనేక చట్టములున్నవి. ఏదిమంచిదో ఏదిచెడ్డదో నిర్ణయించుకొనుటకు మానవునికి చేతకాదు. పాపియైనవాడు తరచు తన పాపములను ఎరిగిన వాడుకాదు. తెలియక, అజ్ఞానము వలన చేసిన పాపములను గూర్చి లేవి 4:2,13,22,27;5:15లో చెప్పబడి యున్నది. గనుక మానవుడు తన పాపముల విషయమై ఎరుక కలిగినవాడు కాకపోయినను, దేవుడు మాత్రము వాటిని ఉపేక్షించరు. అట్టిపాపము సయితము బలియాగ రక్తముతో కప్పబడవలెను.

ఇశ్రాయేలీయుల బలియర్పణ పద్ధతి వలన పాపము యొక్క సమస్య నిజముగా తీరిపోవుట లేదని ఇశ్రాయేలీయులు గ్రహించుకొనవలసి యుండెను. వారి బలియర్పణ పద్ధతి అంతా ఛాయ రూపకమే. దానిలోయున్న విధి విధానములన్నియు భవిష్యత్తులో జరుగుబోవు ఒక గొప్పబలియాగమును సూచించుటకుపయోగపడుచున్నవి. ఆదినమున జరుగుప్రతి సంగతి కల్వరి సిలువపై సంపూర్తియైన యేసు యొక్క బలియాగమును సూచించెను. మరియు ప్రధాన యాజకునిగా యేసు చేయుచున్న పనినికూడ అది సూచించెను.

### సార్వజనిక పరిహారము

ఆ దినమందు సార్వజనిక పాపపరిహారము ప్రాముఖ్యమైనది. అందులో యాజకుల యొక్క అతిక్రమములు పాపములు మాత్రమే గాక ఇశ్రాయేలు జనాంగ మంతటి పాపములు కూడ యిమిడి యుండెను. అహరోను, అతని కుటుంబము సర్వసమాజము ప్రాయశ్చిత్త దినములలో పాత్రవహించవలెను. చివరకు అతి పరిశుద్ధ స్థలము కూడ ప్రజల యొక్క పాపముల వలన అపవిత్ర పరచబడెనేమో యని, అదికూడ పరిశుద్ధ పరచబడ వలెను. ప్రత్యక్షగుడార ఆవరణములో యున్న దహనబలి పీఠము కూడ, అక్కడ అనేక పాపములకు అలంకారరీతిగా కప్పబడెను. గనుక పరిశుద్ధపరచ బడవలెను. దేవుడు సయితము ఆయన అతిపరిశుద్ధుడైనను, పాపులైన జనాంగము మధ్య నివసించు చుండెను. ఇశ్రాయేలీయులతో దేవుని యొక్క సహవాసమును బట్టి వారి పాపములో ఆయనకు పాత్రయున్నదనే భావన ఎన్నడు కలుగకూడదు. అందువలన దేవుని నివాస స్థలము అపవిత్రత నుండి పవిత్రపరచబడవలెను. ఆయన పరిశుద్ధతను అందరు గ్రహించవలెను.

### ఒక పాపమునకు ఒక బలి సరిపోదు

ఒక పాపమునకు ఒక బలి యర్పించు విధానము వలన ప్రజల యొక్క అవుసరతలు తీరవు అని దేవుడు ఇశ్రాయేలీయులకు నిరూపించదలచారు. సరిగదా అది దేవుని అవుసరతలను కూడ

అసలే తీర్చదు. గనుక ప్రతిదినము జరిగించు పాపములకు ప్రతిదినము అర్పించబడు బలులు కేవలము నిష్ప్రయోజనము. పాపపు సమస్యను సంతృప్తి కరముగా తీర్చుటకు అవి సరిపడవు. మరియు ప్రజలు ధర్మశాస్త్రమును గూర్చిన పూర్తి అవగాహన లేనివారై నందున ఆ సమస్య మరింత తీవ్రమైన దాయెను. గనుక ప్రజలందరి పాపములు పరిగణించబడి సంపూర్తిగ కప్పబడే ప్రాయశ్చిత్త దినము వారికి అవుసర మాయెను.

ప్రజలందరి పాపములకు, అతిక్రమములకు సరిపడు రీతిగా అర్పింపబడుటకు ఇశ్రాయేలీయులలో కావలసినన్ని జంతువులు లేవనుట విదితమే.

**దేవుని పరిశుద్ధత దృఢపరచబడవలెను.**

ప్రాయశ్చిత్తదినమున దేవుని పరిశుద్ధత ధృఢపరచబడవలెను. ఆయన అనీతిమంతులతో పని చేయుచున్నందున ఆయన యొక్క నీతి స్థిరపరచబడవలెను. ఆయన ఇశ్రాయేలీయుల మధ్య ఉంటు, వారితో సహవాసము కలిగి యుండెను. అందును బట్టి వారి పాపములలో కూడ ఆయనకు భాగమున్నదనే అభిప్రాయము కలుగవచ్చును. యేసు పాపులమధ్య సంచరించు చుండగా యూదులు ఆయనను గూర్చి అట్లే తలంచిరి(లూకా 15:1-2; మత్తయి 11:19). నిజానికి మానవుని యొక్క ప్రతిపాపము కప్పబడితేనే, అతడు దేవునితో సహవాసము కలిగి యుండగలడు. అందువలన ప్రాయశ్చిత్త దినము అవుసరము.

పాపులైన మానవుల మధ్య దేవుడు తన నివాసము నేర్పరచుకొనియున్నారు. ప్రాయశ్చిత్త దినమందు అహరోను పాప పరిహారార్థ మేకను వధించి దాని రక్తమును "కరుణాపీఠము మీదను, కరుణాపీఠము ఎదుటను దాని ప్రోక్షింపవలెను. అట్లు అతడు ఇశ్రాయేలీయుల సమస్త పాపములను బట్టియు అనగా వారి అపవిత్రతను బట్టియు వారి అతిక్రమములను బట్టియు పరిశుద్ధ స్థలమునకు ప్రాయశ్చిత్తము చేయవలెను. ప్రత్యక్షగుడారము వారి మధ్య ఉండుట వలన వారి అపవిత్రతను బట్టి అపవిత్రమగుచుండును గనుక అతడు దానిని ప్రాయశ్చిత్తము చేయవలెను" (లేవి 16:15-16). మరల అతడు ప్రజల నిమిత్తమైన వధించబడిన మేక రక్తము తీసుకొని ఆకోడె రక్తముతో చేసినట్లు దీని రక్తమతో చేయవలెను. "అతడు కోడె రక్తములో కొంచెమును, మేక రక్తములో కొంచెమును తీసుకొని బలిపీఠపు కొమ్ముల మీద చమిరి యేడుమారులు తన వ్రేలితో ఆ రక్తములో కొంచెము దాని మీద ప్రోక్షించి దాని పవిత్రపరచవలెను" (లేవి 16:18-19). దేవునికేమైన అపవిత్రత ఆపాదించబడ కుండునట్లు ఇట్టి సంస్కారములు విధించబడెను.

ప్రశ్చాత్తాపదినమందు వధించబడే బలులన్నియు క్రీస్తును సూచించున్నవి. మరియు ప్రధాన యాజకుడు అతని విధులు యేసుక్రీస్తు యొక్క నిజమైన ప్రధాన యాజకత్వము నకు సూచనగా యున్నవి.

ఇశ్రాయేలీయులు తమ పాపము నిమిత్తమై మారుమనస్సు పొందవలెనని దేవుడు కోరారు. యామ్‌కిపూర్‌లో దేవుడు తమ పాపములను నిర్మూలించారనే ధైర్యమును వారు పొందగలిగిరి. "నేను కరుణాపీఠము మీద మేఘములో కనబడుదును" అని దేవుడు వారికి చెప్పారు (లేవి 16:2). కరుణా పీఠము నుండియే దేవుడు ఇశ్రాయేలీయులకు క్షమాపణననుగ్రహించెను. ఆయన కృప కనికరము గల దేవుడని తన ప్రజలు తెలిసికోవాలని దేవుడు కోరారు.

ఆ దినమును జరిగించు ప్రతిసంగతి దేవుని కొరకైనదని ప్రజల మనస్సులలో ముద్రితముకావలసిన యుండెను. నిజానికి ప్రజలు ఆయన ధర్మశాస్త్రమునే అతిక్రమించిరి గనుక ఆయన శాంతింప జేయబడవలెను. దేవుడు కరుణాపీఠము మీద మేఘములో కనబడెను. ఆయన ప్రజల ప్రాయశ్చిత్తార్థ బలుల నంగీకరించారు. ప్రజల యొక్క ఒక యేట జరిగిన పాపములను కల్వరిపైకి పంపించుటకు దేవుడు ఆసక్తి కలిగి యుండెను. పాపములను భరించు యేసు యొక్క కృషిని రూపకముగా దేవుడు ఇశ్రాయేలీలకు తెలియ జేయగోరెను.

ఆ దినమందే ఇశ్రాయేలీయుల పాపములు క్షమించబడినను అవి కప్పబడలేదని మనము అర్ధము చేసికోవాలి. వారి పాపములు మరొక సంవత్సరము ముందుకు కొనసాగించ బడెనని లేవికాండము, హెబ్రీపత్రిక కూడ తెలియజేయుచున్నవి. ఇశ్రాయేలీయుల పాపములు ఈ సంవత్సరము నాటి ప్రాయశ్చిత్త దినమున వారికి క్షమించబడి యున్నదని వారి యభిప్రాయము. యేసు క్రీస్తు సిలువపై బలి అయ్యేవరకు యేటాటజరుగు ఈ పద్ధతి కొనసాగించ బడెను.

"ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలులఛాయగలదియే గాని ఈ వస్తువుల నిజస్వరూపము గలది కాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని, వాటిని తెచ్చువారికి ఎన్నడు సంపూర్ణ సిద్ధి కలుగ జేయనేరవు. ఆలాగు చేయగలిగిన యెడల సేవించు వారొక్కసారే శుద్ధపరచబడిన తరువాత వారి మనస్సాక్షికి పాపజ్ఞప్తి ఇకను ఉండదు గనుక వాటిని అర్పించుట మానుదురు గదా. అయితే ఆ బలులు అర్పించుట చేత ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. ఏలయనగా ఎడ్లయొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము" (హెబ్రీ 10:1,4).

**ఆ రక్తముతో కాదు అయినను ఆ రక్తముతోనే:**

"మరియు ధర్మశాస్త్రప్రకారము సమస్త వస్తువులు రక్తముచేత శుద్ధిచేయ బడునియు రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగనేరదనియు సామాన్యముగా చెప్పవచ్చును" (హెబ్రీ 9:22). వారు జంతురక్తము వలన క్షమించబడలేరు! "నమ్మిబాప్తిస్మము పొందినవాడు రక్షించబడునని" యేసు చెప్పెను (మార్కు 16:16). అపొ.కా. 2:38;22:16:1వ పేతురు 3:21లను చదివితే బాప్తిస్మము పొందినవాని పాపములు క్షమించబడునని గ్రహించ గలము. అయితే ఒకడు పొందేబాప్తిస్మపు నీటిలో పాపములు క్షమించబడునని ఎవరు తలంచరు. బాప్తిస్మములో పాపియైనవాడు క్రీస్తురక్తము దరికిచేరు కొనును. రక్షించేది నీరు కాదు గాని యేసు రక్తము. అదే రీతిగా పాపక్షమాపణ కొరకు దేవుని యేర్పాటును హెబ్రీయుడు కూడ అంగీకరించి రక్తబలుల నర్పిం చెను. తనకు బదులుగా అర్పింపబడే జంతుబలి రక్తము ద్వారా కల్వరి విమోచనతో సంబంధము ఏర్పాటు చేసికొనెను. భావిలో జరుగు క్రీస్తు బలియాగముతో ఆత్మీయముగా సంబంధ మేర్పరచుకొనెను. ఆయన రక్తమే వానిని క్షమించెను. గనుక దేవుడు ఆ హెబ్రీయు లను క్షమించినప్పుడు సిలువ దృక్పథ ముతో క్షమించెను. వారి జంతుబలుల ద్వారా వారి పాప క్షమాపణను ఒక ప్రామిసరీ నోటుగా వ్రాసియిచ్చినట్లు యిచ్చెను.

**క్రీస్తు హెబ్రీయుల పాపములను కప్పెను**

"మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధముల నుండి విమోచ నము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడిన వారు నిత్యమైన స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానము పొందునిమిత్తము ఆయన క్రొత్తనిబంధనకు మధ్యవర్తియై యున్నాడు" అని హెబ్రీ 9:15 చెప్పుచున్నది. ఇంకొక మాటలో క్రీస్తుచనిపోయినప్పుడు ఆ పాత నిబంధన ప్రామిసరీ నోట్లన్నింటినీ తీర్చివేసారు. ఆయన వారి పాపములను విమోచించారు.

**యామ్ కిపూర్ యొక్క ముఖ్యాంశములు**

తన పాపములు క్షమించబడెనని హెబ్రీయుడు ఎరిగియుండెను. ఒకడు తన నిమిత్తము ప్రాయశ్చిత్తము కలుగునట్లు బలియర్పించిన యెడల అది అతని పక్షముగా అంగీకరింపబడునని లేవి 1:4 చెప్పుచున్నది. లేవి 4:20,31,35;5:6 అతడు అక్కడే క్షమించబడెనని మొదలిడ లేదు గాని క్రీస్తుమరణము ఆయన ముందుగా చేసిన క్షమాపణను నీతిగా యెంచుచున్నది.

మోషేధర్మశాస్త్రమునకు ముందు నుండే దేవుని యెదుట నీతిమంతులుగా ఎంచబడినవారున్నారు. దేవుడు

అబ్రహామును తన క్రియలవలన గాక అతని విశ్వాసము వలన నీతిమంతుడుగా ఎంచెనని రోమా 4వ అధ్యాయము తెలుపుచున్నది.

### ఏడవనెల పదియవదినము

సంవత్సరములో ప్రాయశ్చిత్త దినము జరిగించు సమయము ప్రాముఖ్యము. అది ఏడవ నెల పదియవదినమున జరుగవలెను (లేవి 16:29). ఈ రెండు సంఖ్యలు హెబ్రీయులకు ముఖ్యము ఏడు, పది. దేవుని పని సంపూర్తియగుట 10 సూచించు చున్నది. జలప్రళయముకు ముందు పదిమంది గోత్రకర్తలుండిరి, సొదొమపట్టణమును రక్షించగల 10మంది ఉంటే సరిపోవును,ఐగుప్తులో 10తెగుళ్లను దేవుడు రప్పించెను. మోషే ధర్మశాస్త్రము లోని 10 ఆజ్ఞలు మొ॥నవి. సంపూర్తి చేయబడిన దేవుని పనిని 7 సూచించును. గనుక ఈ రెండింటిని మనము కలిపి చూచిన యెడల విమోచనను సాధించు దేవుని పని నంతటిని మనము చూడగలము. సబ్బాతులో కూడ ప్రజల యొక్క పరిపూర్ణవిమోచనము వారి యొక్క నిత్యవిశ్రాంతి సూచించుచుండెను.

### యాజకులు, ప్రజలు సిద్ధపడుట


ఆదినమందు యాజకులు, ప్రజలు కూడ ప్రత్యేకముగా సిద్ధపడి యుండ వలెను. ప్రజలందరు దు:ఖభావములతో సమావేశము కావలసి యుండెను (లేవి 16:29-34).

అది మహా విశ్రాంతి దినమని లేవి 23:26-32లో చెప్పబడెను.

ఆ దినమున వారు ఏ పనియు చేయకూడదు. వారు తమ్మును తాము దు:ఖపరచుకొనని ప్రతివాడు ప్రజలలో నుండి కొట్టివేయ బడును (లేవి 23:29-30).


అహరోను ఆ దినము కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయవలెను. మిగత యాజకు లందరు ప్రజలతో కలిసి ప్రత్యక్ష గుడారము వెలుపల ఆవరణములో యుండవలెను. పాపులైన జనాంగముతో కలసి వారును ఆదినమందు సమాధాన ముగా యుందురు. అహరోను ఒక్కడు మాత్రమేవారి కొరకు ప్రాయశ్చిత్తము చేయును. ప్రతి హెబ్రీయుడు ఆ దిన చర్యలన్నింటిలోను మానసికముగాను, ఆత్మీయముగాను, భౌతికముగాను పాలు పంచుకొనవలెను. నిరాకరించువాడు ప్రజలలోనుండి కొట్టివేయబడును!

**- జాషువా గూటం**



# నిద్రించుచున్న క్రైస్తవులు

- *B.S.A. Suvartha*



అందుచేత నిద్రించుచున్న నీవు మేల్కొని మృతులోనుండి లెమ్ము క్రీస్తు నీమీద ప్రకాశించునని ఆయన చెప్పుచున్నాడు" ఎఫెసీ 5:14.

క్రీస్తు నీమీద ప్రకాశించినట్లయిన జనులు నీలో క్రీస్తును కనుగొంటారు.

మోషే సీనాయి పర్వతముపై 40 దినాలు దేవునితో సహవాసము చేసి పది ఆజ్ఞలు తీసికొనివస్తుంటే మోషే ముఖమును ఇశ్రాయేలీయులు చూడలేకపోయారు.

"తగ్గిపోవుచున్న మహిమ యొక్క అంతమును ఇశ్రాయేలీయులు తేరి చూడలేకుందునట్లు మోషే ముఖము మీద ముసుగువేసు కొనెను" II కొరింథీ 3:12.

"మనమందరము ముసుగులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింప చేయుచు మహిమను పొందుచు ప్రభువుగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము". II కొరింథీ 3:18

క్రీస్తుతో సహవాసముచేస్తే ఆయన మనపై ప్రకాశిస్తారు. నిద్రించుచున్న సమయములో మన చుట్టూ ఏమి జరుగుతుందో తెలియదు. మెలుకువగా

ఉంటే ప్రక్కన ఏమి జరుగుతుందో తెలుస్తుంది.

ఆధ్యాత్మికముగా మనము నిద్రిస్తున్నట్లయిన మన ఆధ్యాత్మిక స్థితిని నిర్లక్ష్యం చేస్తుంది. నిద్రించుటవల్ల ఉన్న వాటిని పోగొట్టుకుంటాము. సమస్యలు కొని తెచ్చుకుంటాము. మన భక్తి విశ్వాసము, పరిశుద్ధత నిర్లక్ష్యమగును. నిద్రావస్థలో యున్న వారు ఏమేమి పోగొట్టుకొంటారో తెలిసికొందాము.

**1, బలమును పోగొట్టుకొందురు (సంసోను):**

సంసోను దేవుని వాగ్దానము వల్ల పుట్టినవాడు. నాజీరు చేయబడినవాడు. ఇశ్రాయేలీయులను ఫిలిష్తీయుల చేతుల నుండి విడిపించుటకు పుట్టినవాడు బలవంతుడు. అటువంటి సంసోను తన భక్తిని పరిశుద్ధతను నిర్లక్ష్యము చేసి సుఖ భోగములయందు వాంఛ కలిగి యున్నాడు.

తన బలము యొక్క రహస్యాన్ని దెలీలాకు తెలియచేసి దేవుని మాటను నిర్లక్ష్యము చేసినందువల్ల తన బలాన్ని, కళ్లను, తుదకు ప్రాణము పోగొట్టుకొన్నాడు (న్యాయాధి 13- 16అ).

ఒకప్పుడు ప్రార్థనా బలాన్ని విశ్వాసమును కల్గి వాక్యమును ధ్యానిస్తూ సంఘ కార్యక్రమములలో పాల్గొన్నప్పటికి మన ఐహిక విచారముల వలన సుఖభోగముల వలన సంసోను వలె నిద్రావస్థలోనికి పోవుట వలన ఆధ్యాత్మిక బలమును పోగొట్టు కొనుచున్నాము.

"సీయోను! లెమ్ము, లెమ్ము నీ బలమును ధరించు లెమ్ము" (యెష 52:1).

**2. ఆయుధములు పోగొట్టుకొనుట (సౌలు రాజు):**

"రాజైన సౌలు దావీదు మీద పగపట్టి దావీదును చంపాలని తరుముటకు ప్రారంభించెను. రాత్రి అగుట వల్ల అతడును అతడి సైనికులును నిద్రించిరి. వారు గాఢ నిద్రలో యుండగా దావీదు అక్కడకు వచ్చెను. అభిషై దావీదుతో సౌలును చంపుమని చెప్పెను. కాని దావీదు దేవుడు అభిషేకించిన వానిని చంపనని చెప్పి సౌలు యొక్క ఈటెను నీళ్ళబుడ్డిని తీసికొనిపోయెను" (1 సమూ 26:7-12).

శత్రువు ఉన్న స్థానములో శత్రువును వెదుకుటకు బదులుగా నిద్రపోవుటవల్ల సౌలు తన ఆయుధమైన ఈటెను పోగొట్టుకున్నాడు.

ఆత్మీయముగా నిద్రించుట వల్ల శత్రువైన సాతాను వచ్చి మన ఆయుధములను అనగా రక్షణ అనే శిరస్త్రాణమును విశ్వాసమనే డాలును, సత్యమనేదట్టిని మొదలగు వాటిని ఎత్తుకొనిపోవును.

కనుక "అపవాదిని ఎదిరించుటకు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించు

కొనుడి" (ఎఫె 6:13).

**3. శ్రమలు కలుగును (యోనా):**

దేవుడు యోనాను నీనెవె పట్టణము నకు వెళ్ళమంటే తర్షీషు ఓడ ఎక్కి అడుగు భాగములో నిద్రపోయాడు. పెద్ద తుఫాను కలుగగా యోనాను ఎత్తి సముద్రములో పడవేయగానే తుఫాను నిమ్మళించెను. యోనాను గొప్ప మత్స్యము మ్రింగివేసెను (యోనా 2:5).

దేవుడు అప్పగించిన పనిని నిర్లక్ష్యము చేస్తే శ్రములు కలుగును.

**4. అవమానము, దుఃఖము కలుగును (దావీదు):**

వసంత కాలములో యుద్ధమునకు వెళ్ళవలసిన సమయములో దావీదు పగలు నిద్రపోయాడు. ఒకానొక దినమున ప్రొద్దు గ్రుంకు వేళ దావీదు పడక మీద నుంచి లేచి రాజుగారి మిద్దె మీద నడుచుచుండగా స్నానము చేయు చున్న స్త్రీ కనబడెను. II సమూ 11:2 ఆమెను తన ఇంటికి రప్పించుకొని ఆమెతో పాపము చేసెను. నాతాను ప్రవక్తచే హెచ్చరింపబడ్డాడు. పాపము చేసానని ఒప్పుకొన్నాడుగాని బత్షెబ వలన కల్గిన కుమారుడు జబ్బు చేసి చనిపో యాడు. ఎంతో దుఃఖించాడు. ఎంతో దుఃఖము అవమానము పొందాడు.

**5.నష్టము కలుగును:** "మనుష్యులు నిద్రించుచుండగా అతని శత్రువులు వచ్చి గోధుమల మధ్య గురుగులు విత్తిపోయెను". మత్తయి 13:25 - 43. అలక్ష్యముగా ఉంటే నష్టము కలుగును. సంఘములో విశ్వాసుల మధ్య అవిశ్వాసులను తయారు చేసేది సాతాను పని. కనుక ఒకరినొకరు హెచ్చరించు కొనాలి.

కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుకొనుట మానక ఒకరిని నొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట చూచిన కొలది మరి ఎక్కువగా అలాగు చేయుచు ప్రేమ చూపుటకును ఒకని నొకడు పురికొల్ప వలెనని ఆలోచింతము"(హెబ్రీ 10:25).

**6. క్రీస్తు శ్రమలలో పాలివారు కాలేరు:**

"యేసు శిష్యులు నిద్రించుట చూచి ఒక్క ఘడియయైనను నాతో కూడ మేలుకొని యుండలేరా? మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా యుండి ప్రార్థన చేయుడి" అని చెప్పెను. మత్తయి 26:40,41

మనము కూడా నిద్రమత్తు వలన ప్రార్ధన చేయలేకపోతున్నాము.

**7. పరలోక రాజ్యమును పోగొట్టు కొందురు.**

పెండ్లి కుమారుడు ఆలస్యము చేయుటవల్ల పదిమంది కన్యకలుకునికి నిద్రించారు. అర్ధరాత్రి వేళ ఇదిగో పెండ్లి కుమారుడు వచ్చియున్నాడు అతని ఎదుర్కొనరండి అని కేక వినబడెను.

సిద్ధపాటు కల్గిన 5గురు బుద్ధిగల కన్యకలు అతనితోపాటు పెండ్లి విందునకు లోపలికి పోయిరి. అంతట తలుపులు మూయ బడెను. తరువాత బుద్ధిలేని 5గురు కన్యకలు వచ్చి తలుపు తీయుడని అడుగగా అతడు మిమ్మునెరుగని నిశ్చయముగా చెప్పుచున్నాననెను. సిద్ధపాటు లేకపోవుట వలన బుద్ధిలేని కన్యకలు పరలోక రాజ్యమును పోగొట్టుకొన్నారు.


కనుక మనము కూడా పరలోకమును చేరాలంటే మెలకువ కలిగి సిద్ధపాటు కల్గియుండాలి.

**8. ప్రాణమును పోగొట్టుకొనుట:**

"ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినపుడు పౌలు వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాట్లాడుచుండెను. అప్పుడు 'ఐతుకు' అను యొక యువకుడు కిటికీలో కూర్చుండి గాఢనిద్రపోయి నిద్రాభారము వలన జోగి మూడవ అంతస్తు నుండి క్రిందపడి చనిపోయిన వాడై ఎత్తబడెను. అంతట పౌలు క్రిందకు వెళ్ళి అతని మీద పడి కౌగిలించుకుని అతని బ్రతికించెను" అపొ 20:7-12.

నిద్రించుట వల్ల మనము సమస్తమును పోగొట్టుకొంటాము.

"కావున ఇతరులవలె నిద్రపోక మెలకువగా యుండి మత్తులము కాక యుందుము. నిద్రపోవువారు రాత్రివేళ



నిద్రపోవుదురు. మత్తుగా వుండువారు రాత్రివేళ ఉందురు. మనము పగటి వారమై యున్నాము. గనుక మత్తులమై యుండక విశ్వాస ప్రేమలను కవచములను రక్షణ నిరీక్షణయను శిరస్త్రాణమును దరించుకొందుము. ఎందుకనగా మన ప్రభువైన యేసు ద్వారా రక్షణ పొందుటకే దేవుడు మనలను నియమించెను గాని ఉగ్రత పాలగుటకు నియమించలేదు. మనము మేలుకొని యున్నను నిద్రపోవు చున్నను తనతో కూడా జీవించు నిమిత్తము ఆయన మన కొరకు మృతి పొందెను. కాబట్టి మీరిప్పుడు చేయుచున్నట్లుగానే ఒకని నొకడు ఆదరించి ఒకని కొకడు క్షేమాభివృద్ధి కలుగ జేయుడి.

కనుక మనము ఆత్మీయముగా మేల్కొని యుంటే క్రీస్తు మహిమ మనపై ప్రకాశించును. అప్పుడు జనులు మనలో క్రీస్తును చూడగలరు. మనము ఆత్మీయముగా నిద్రించువారముగా కాక మేల్కొని యుందము.

– బి. ఎస్.ఎ సువార్త

# Our God

Scientists speak of stars, galaxies, even our sun as being so many "light years" away from us; that is, the number of miles light travels in a second (186,000) multiplied by the number of seconds in a year of time-millions and millions of miles. After travelling literally 10 billion light years, the enormity of the universe would be laid out as a tapestry before our eyes, with billions of galaxies made up of hundreds of billions of stars! The infinite size of the universe, its complexities, and even its secrets are too great for the minds of humans to comprehend.

Yet, the Creator, the Eternal Being, the holy and most supreme Spirit, the God who formed all of this by the power of His word has taken the trouble to reveal Himself and His mind to us through the wonders of His Book, life, nature, and the universe itself. Truly, the more we think on the greatness and the incomprehensibleness of God, the more we sink into silent awe in His presence.

Except for some of us. Some speak of "the Old Man in the sky". Others demand, "HEAL, Jesus!". Others make endless jokes about God, and then laugh at the ridicule they have heaped on this holy Entity of limitless power. Today I saw a book with the slap-in-the-face title: "Sit Down, GOD! I'm Angry." Just who do we humans think we are?

-BBC

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

Telugu : Subhavartha Channel Sunday 6.00 p.m
Rakshana Channel Wednesday 6.30 p.m
Rakshana Channel Thursday 2.30 p.m
Speakers : Ricky, Ronnie & Joshua Gootam
Kanthi TV : Everyday 7:30 AM
Kanthi TV : Everyday 3:30 PM

Hindi : Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7.30 pm
Speakers : Francis, Vinay, & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

Malayalam: Jai Hind Channel Saturday 6.00-6.30 a.m
Speaker : P.K. Varghese

Tamil : Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6.45 - 7.00 p.m.
Holy Cross T.V. Sunday 6.30-6.45 a.m (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley

Tamilan T.V. Monday 7.00 - 7.15 a.m
Thursday 9.30 - 10 p.m.
Saturday 7.15 - 7.30 a.m.
Speaker : Rajanayagam

Tamilan T.V. Monday 6.00 - 6.15 a.m.
Saturday 6.15 - 6.30 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PRAGRAMS FROM SRI LANKA RADIO**
Sunday to Wednesday 5.30 - 5.45 p.m.
Speakers : Douglas & P.R. Swamy
Saturday 5.30 - 5.45 p.m., speakers : Arjunan

Please write to these addresses for
Bible correspondence courses, Magzines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**